*Issued on 21-2-61*

Volume. VI

No. 6

26th March, 1960
(Saturday)

6th Chaitra 1882 S.E.

# Andhra Pradesh Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### Part II—Proceedings other than Questions and Answers

CONTENTS


| | | Pages |
|---|---|---|
| Messages from the Council | ... | 456 |
| re: Estimates Committee | | |
| re: Public Accounts Committee | | |
| Calling attention to Matters of Urgent Public Importance | | |
| re: Damage caused by hail-storm in Karimnagar District | . | 457 |
| Business of the House | ... | 457-458 |
| Presentation of the Fifth Report of the Committee on Public Accounts | ... | 458 |
| Government Bills. | .. | 458-482 |
| The Andhra Pradesh Appropriation Bill, 1960 | | |
| The Andhra Pradesh Appropriation Bill (No. 2), 1960 | | |
| Government Resolutions: | ... | 483-520 |
| re: Rapid industrialisation of the State | | |
| Business of the House | ... | 520 |


NOTE: *at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad-A.P.

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

*[Part II–Proceedings other than Questions and Answers]*

## OFFICIAL REPORT

---

*Sixty-fifth day of the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Saturday, the 26th March, 1960*

The House met at Half Past Eight of the Clock

*[ Mr. Speaker in the Chair ]*

QUESTIONS AND ANSWERS

( SEE PART I )

### MESSAGE FROM THE COUNCIL

### *re : Estimates Committee*

మిస్టర్ స్పీకర్ : శాసనమండలి ఛైర్మన్‌గారినుండి messages వచ్చినవి. 20 వ తేదీన శాసనమండలి సమావేశమై యీ క్రిందివారిని ఎస్టిమేట్సుకమిటీకి సభ్యులుగా పంపినారు.

1. శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య,
2. ,, పి. వెంకటరావు,
3. డాక్టర్ ఎ. ఎల్. నారాయణ,
4. శ్రీ యస్. సిద్దారెడ్డి,
5. ,, గుంటూరు బాపనయ్య,
6. ,, సి హెచ్. పరశురాంనాయుడు గార్లు

### *re : Public Accounts Committee*

మిస్టర్ స్పీకర్ : ఆ విధముగనే, పబ్లిక్ అక్కౌంట్సు కమిటీకి ఈ క్రింది వారిని సభ్యులుగా పంపినారు.

1. శ్రీ వి. సత్యనారాయణరావు,
2. ,, కె. వి. ప్రతాపరెడ్డి,

3. ,, యం. భోజ్ రెడ్డి,
4. ,, ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి,
5. ,, జి. వి. అప్పారావు గారలు.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

### *re : Damage Caused by Hail storm in Karimnagar Dist.*

మిస్టర్ స్పీకర్ : కరీంనగరం జిల్లాలో వడగండ్ల వానవలన కలిగిన నష్ట మును గురించి శ్రీ చొక్కారావుగారు 74 వ నిబంధన క్రింద ఒక తీర్మానమును యిచ్చినారు. శ్రీ చొక్కారావుగారు ఆ సంఘటనను గురించి చెప్పవచ్చును.

*శ్రీ పి. చొక్కారావు : అధ్యక్షా, ఈ మాసము కరీంనగరం జిల్లాలో వడ గండ్లుపడినవి. వరిపంట చాలానష్టమైనది. కరీంనగరం, జగ్త్యాల, హుజూరాబాద్ తాలూకాలలోని, 30 గ్రామాలలో వరిపంటయేగాక, మిరపతోటలకుకూడా చాలా నష్టమైనది. దాదాపు మూడువేల ఎకరాలకు సంబంధించి ఈ నష్టం జరిగింది. పచ్చగవున్న పంట అంతా పాడైపోయినది. రెవిన్యూ డిపార్టుమెంటు రెమిషన్ యివ్వకూడదనే ఆలోచనలో వున్నట్లుగా తెలుస్తున్నది. కాని, యిక్కడ పరిస్థితులను ప్రభుత్వం పూర్తిగా అర్థం చేసుకోవలసి వుంది. వడగండ్లు పడి ఎంతో పంట నష్టమైపోయినది. కనుక వారికి రెమిషన్ యివ్వడమేగాక, తక్కావి అప్పులు, ఎరువులు సరఫరా మొదలగు వాటిద్వారా వారిని ఆదుకో వలసి వున్నది. ఈ విషయాన్ని ఆలోచించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

*హోంశాఖామంత్రి (శ్రీ యమ్. నరసింగరావు) : అధ్యక్షా, మార్చి నెల రెండవవారములో కరీంనగరం జిల్లాలో సంభవించిన అధిక వడగండ్లవర్షం గురించిగాని, అందువలన జనానికి కలిగిన నష్టము గురించిగాని యింతవరకు ప్రభుత్వమువారికి ఏ విధమైన రిపోర్టు చేరలేదు. ఈ విషయమై పూర్తి వివ రాలతో రిపోర్టు పంపమనియు, నష్టపడిన జనానికి ఉచితరీతి సహాయం యివ్వ వలయుననియు జిల్లా కలెక్టరుకు ఉత్తర్వులు యివ్వడమైనది. దెబ్బతిన్న వరి పైరుకుగాను శిస్తు రెమిషన్ యివ్వడానికి జిల్లాకలెక్టరుకు తలఫామాల్ రూల్సు ప్రకారంగా అధికారం వున్నది. పూర్తి వివరాలతో జిల్లాకలెక్టరునుండి రిపోర్టు వచ్చిన తరువాత తెలుపబడుతాయి.

## BUSINESS OF THE HOUSE

*శ్రీ యస్. నారాయణప్ప (గుత్తి) : On a point of information, Sir. రూల్ 74 క్రింద అనంతపురం జిల్లాలో పంటలు నష్టమైనవని అడగడం జరిగింది. తరువాత, వడగండ్లవర్షము గురించికూడ అడిగాము.

మిస్టర్ స్పీకర్ : అవి వచ్చినప్పుడు వస్తాయి. తమరు కూర్చోండి.

ఒక గౌరవసభ్యుడు : అధ్యక్షా, ఒక చిన్న మనవి. తమరిని మొన్న నేను కలుసుకున్నాను. అవి యీరోజున వస్తాయని చెప్పారు. తరువాత, సూర్యాపేట హాస్టలులో ఇద్దరు హరిజన విద్యార్థులు చనిపోవడం, 32 మంది జబ్బునపడడం జరిగింది. అది యీరోజున వస్తుందని తమరు సెలవిచ్చారు. మంత్రిగారు దానికి ఏమి చెబుతారు ?

మిస్టర్ స్పీకర్ : మంత్రిగారు యిప్పుడు లేరు. మనము బహుశా జూన్ నెలలో తిరిగి సమావేశమవుతాము. అప్పుడు వస్తుంది.

## PRESENTATION OF THE FIFTH REPORT OF THE COMMITTEE ON PUBLIC ACCOUNTS

**Sri R. Narayana Reddy* (*Bhongir*) *:* Sir, I beg to present the Fifth Report of the Committee on Public Accounts on the Appropriation Accounts 1954-55 and Audit Report 1956 of the Government of Andhra and Hyderabad.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు సమయం 10-10 అయింది. 12-00 గంటలలోపల అప్రోప్రియేషన్ బిల్సు రెంటిని క్లోజ్ చేస్తాను అని సభ్యులకు మనవి చేస్తున్నాను. 12-00 గంటలనుండి 1-30 గంటలవరకు పరిశ్రమలకు సంబంధించి ముఖ్యమైన తీర్మానములున్నవి. ఈలోపల అన్ని పార్టీలవారికి తగినంత అవకాశమిచ్చి పూర్తి చేస్తాను.

,*ఆర్థికమంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి): అధ్యక్షా, ఒక చిన్న సబ్‌మిషన్. పరిశ్రమలకు సంబంధించి, రాబోయే తీర్మానం చాలా ముఖ్యమైనది. ఈ అప్రోప్రియేషన్ బిల్సు ఫార్మల్‌గా వచ్చేవే. అందువలన వీటికి ఎక్కువ సమయము యివ్వవలసిన అవసరములేదు. కనుక 11-30 గంటలకే వీటిని క్లోజ్‌చేస్తే సరిపోతుంది.

మిస్టర్ స్పీకర్ : సరే. అలాగే చేద్దాం.

## GOVERNMENT BILL

### *The Andhra Pradesh Appropriation* (*Nos. 1 & 2*) *Bills, 1960*

**Sri K. Brahmananda Reddy :* Sir, I beg to move that the Andhra Pradesh Appropriation Bill, 1960 be read a first time.

*Mr. Speaker :* Motion moved.

## *The Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1960*

**Sri K. Brahmananda Reddy :* Sir, I beg to move that the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1960 be read a first time.

*Mr. Speaker :* Motion moved.

*శ్రీ బి. యల్లారెడ్డి (బుగ్గారం) : అధ్యక్షా, నెలరోజులుగా బడ్జెటుమీద చర్చ చేశాము. ఈరోజున పూర్తి అయిపోతుంది. అప్రోప్రియేషను బిల్లు మంజూరు చేయబోతున్నాము. అయితే చాల విషయాలు సభాదృష్టికి వచ్చాయి. అనేక విషయాలలో సభ్యులు మాటలాడడము, మంత్రిగారు సమాధానము చెప్పడము జరిగింది. అయితే సమాధానాలలో ముందరికి ఇప్పటికి ఒక మార్పు స్పష్టంగా కనబడుతుంది వాగ్దానాలు ఎక్కువ చేస్తామని చాలా చాలా వాగ్దానాలుచేశారు; అలాగే వాగ్దాదానాలు చేయడము, conciliatory attitude, ఆ రకమైన దృక్పథం చూపడం జరిగింది. అది చాల మంచి విషయమే, హర్షించదగిన విషయమే ఈ మార్పుకు నేను స్వాగతం యిస్తున్నాను. అయితే అధ్యక్షా, ఆ పార్టీలోనిదైనా క్రొత్త మంత్రివర్గం వచ్చింది. దానిలో పాతవారు ఉన్నారు. ఎక్కువమంది క్రొత్తవారు ఉన్నారు అయితే, వీరు ఏమి చేయబోతున్నారో, మంచిమార్పులు తీసుకురావడానికి ఏమి ప్రయత్నాలు చేస్తున్నారోనని ఆశతో ప్రజలు చూడడము సహజమే. వారు చేస్తున్న వాగ్దానాలవల్ల అలాంటి ఆశలు ఎక్కువ అవడం సహజము. అది బాగానేవుంది, కాని కొన్నికొన్ని విషయాలు దృష్టికి వచ్చినప్పుడు కొంతభయం వేస్తుంది. ఈమధ్యనే సీలింగ్సుకి సంబంధించిన బిల్లులో కొన్ని సవరణలనుగూర్చి కాంగ్రెసు పార్టీవారు ఆలోచిస్తున్నట్లుగా పత్రికలలో వచ్చింది. దాంట్లో మార్పులు చూస్తే అసలుబిల్లుయొక్క మూల సూత్రాలకే వ్యతిరేకంగా వాటిని వ్యర్థం చేసేవిధముగా పోతుంది. సీలింగు పెంచడంకూడా చాల జరిగింది. సీలింగుకు ఎక్కువ limit పెట్టడం, భూమిరూపంలో పెట్టడం జరిగింది. ఒక కుటుంబానికి limit పెట్టి వ్యక్తికి వర్తింప చేయడానికి అనుకూలమైన పద్ధతులలో పెట్టడం జరుగుతున్నది. తరువాత, exemptions పదకొండు రకములుగా ఇవ్వడానికి సూచనలున్నాయి.

శ్రీమతి సి. అమ్మన్నరాజా (అత్తిలి) : సీలింగ్సుబిల్లు సెలెక్టు కమిటీ దగ్గర ఉన్నది. దాని రికమండేషన్సు మనదగ్గరకు రాలేదు.

మిస్టర్ స్పీకర్ : పార్టీవారు ఏదో చేస్తున్నారు.

శ్రీ బి. యల్లారెడ్డి : అది పాలసీకి సంబంధించిన విషయం, అధ్యక్షా. వారు ఇవ్వబోయే exemptions చూస్తే బిల్లుయొక్క ఆశయం నెరవేరుతుందా అనే

అనుమానం కలుగుతున్నది. పదకొండు రకాలయిన exemptions ఉన్నాయి. దాంట్లో తోటలున్నాయి, చెరకు ఉంది, పచ్చికబయళ్ళు ఉన్నాయి, compact area వుంది, efficient management కలిగిన వ్యవసాయం ఉంది. భూమి తీయడానికి వీలులేకుండా అట్టే పెట్టుకోడానికి అవకాశం ఉండేవిధముగా ఎన్నిరకాల exemptions యివ్వాలో అన్నిరకాల exemptions ఇవ్వడం దీంట్లో జరుగుతున్నది. ఐతే ఇలాంటివిఉంటే ఈబిల్లు ఎందుకొరకో మాకు అర్థం కావడంలేదు. జనాన్ని మోసంచేయుటకొరకా, దేశాన్ని బాగుచేయడానికా, ఉద్దేశం ఏమిటో తెలియదు. ఒక సెంటు తీసేదిలేదు, ఒక సెంటు పెట్టేది లేదు అనేరకంగా ఉంటే జనాన్ని మోసంచేయడానికి తప్ప యీ బిల్లు ఎందుకు పనికిరాదు. ఈ రకమైన మార్పులు తీసుకురావడం నిజమైనట్లయితే యీ బిల్లు అనవసరం అయిపోతుంది. ఇది ప్రజలను మోసం చేయటానికి తీసుకువస్తున్నారని అనుకోడానికి అవకాశం ఉంటుంది. అందుచేత వారు జాగ్రత్తగా ఆలోచించాలి. ఇప్పటికైనా మించిపోలేదు. సెలెక్టు కమిటీనుండి వచ్చేలోగా వారు ఏ మార్పులను తీసుకొని రావడానికి ప్రయత్నం చేస్తున్నారో ఆ ప్రయత్నం మానుకొని సరియైన రీతిగా తీసుకురావడానికి పూనుకోవాలని మంత్రివర్గాన్ని మీద్వారా కోరుతున్నాను. ఇంకొకటి దృష్టిలోకి వచ్చింది. కాంగ్రెసు పార్టీవారు చర్చిస్తున్నది కౌలుదారీ బిల్లు ఒకటి వస్తున్నది. ఆంధ్రలో ఉన్నవి ఇక్కడ ఉన్నవి కలిపి ఒకేవిధముగా చేస్తామనే మిషమీద తెలంగాణాలో ఇప్పుడున్న హక్కును ఊడబెరికే పద్ధతి తెచ్చి పెడుతున్నారు. తెలంగాణాలో ఇప్పుడున్న హైదరాబాదు టెనెన్సీ చట్టంలో right of resumptions అప్పుడు ఇచ్చారు. ఎప్పటివరకు ఇచ్చారు, 57 సెప్టెంబరు నెలాఖరువరకు resume చేసుకోదలచుకున్న, అప్పటివరకు నోటీసులు ఇవ్వవచ్చు, రిజర్వు చేసుకోవచ్చు, ఆ రైటు ఉంది. ఆ కాలము తీరిపోయింది. అప్పటి basis 1954 basis గా తీసుకోవాలి. ఆ విధముగా కాల పరిమితి తీరిపోయింది. 57 సెప్టెంబరు నెలాఖరుతో మళ్ళీ ఇప్పుడు 1960 basis మీద resume చేసుకోడానికి హక్కు కలుగజేస్తూ దాంట్లో తీసుకువస్తున్నారని దానివల్ల కనబడుతున్నది. ఇదే నిజమైతే, చిత్తురూపంలో circulate అయి చర్చజరుగుతున్న ఆ రూపంలో అదేవిధముగావస్తే ఇదివరకు హక్కులు కలిగిన లక్షలాది రక్షిత కౌలుదారులకు తీవ్రమైన నష్టం జరిగి అన్యాయం జరుగుతుంది. వారు అన్యాయంగా బలవంతంగా తొలగించబడడం దానివల్ల జరగబోతుంది. ఎందువల్లనంటే ఈ మధ్యకాలంలో పంపకాలు జరిగిపోయాయి. మూడు కుటుంబక్షేత్రాలవరకు resume చేసుకోవచ్చుననిఉన్నది. సమిష్టికుటుంబంగా ఉన్నప్పుడు మూడు కుటుంబాలవరకు ఉంది. నలుగురి మధ్య పంపకాలు జరిగిపోయాయి. కుటుంబాలు సమిష్టిగా ఉన్నా, కాగితాలమీద విభజన జరిగిపోయింది. ఇప్పుడు right 60 లో యిస్తే ఏమి జరుగుతుంది. అలాగే కౌలుదారులను అందరిని

తొలగించి భూమి తీసుకోడానికి అవకాశం దీనివల్ల కలుగుతున్నది. ఇది చాలా ప్రమాదకరమైన విషయము. దీనినిబట్టి ఆలోచిస్తే ప్రభుత్వమువారు అభివృద్ధి పథములో వెళ్ళుతున్నారా, వెనక్కు వెళ్ళుతున్నారా అనేది చాలా అనుమానంగా ఉంది. ఇది అభివృద్ధికరమైన పద్ధతి కానేకాదు, కేవలం తెలంగాణాలో చాల తీవ్రమైన పరిణామాలు ఇదివరకు వచ్చినవి జరుగుతాయని హెచ్చరిస్తూ ఆ ప్రయత్నం మానుకోవాలని మనవిచేస్తున్నాను. ఈ విషయాలను గురించి ఆలోచించాలని మనవి చేస్తున్నామ పూర్వము జాగీర్లు పాయిగాల గురించి చాలసార్లు వచ్చింది. ఒక ఘోరమైన విషయం, జాగీరు సెటిల్మెంటు ఇంతవరకు జరగలేదు. 1948 సంవత్సరంలో జాగీరు రద్దుచట్టం వచ్చి, స్వాధీనం చేసుకున్నా సెటిల్మెంటు జరుగలేదు. చేయించుతాం అంటున్నారు, జరుగలేదు. చాలభాగం జరుగకుండా అట్లా నిలచిపోయింది. శిస్తు విపరీతంగా ఉంది. శిస్తు ఎకరాకు మెట్టకు 7-8 రూపాయలవరకు ఉంది. మాగాణి 30-40 రూపాయలవరకు శిస్తు ఉంది. అయితే ఆంధ్రలో, జమీందారీలు రద్దుచేసినప్పుడు అక్కడ కలుగజేసిన సౌకర్యములు ఇక్కడ కూడ కలుగజేయాలి. ఆంధ్రులు ప్రభుత్వము స్వాధీనము చేసుకోగానే చుట్టుప్రక్కల ఉన్న రేట్లను వర్తింపజేసి ఆ ప్రకారం వసూలు చేయాలని సౌకర్యము కలుగజేశారు. ఇక్కడ మట్టుకు ఆ సౌకర్యం కలుగజేయలేదు. మొత్తుకోగా మొరపెట్టుకోగా ఒకటి చేశారు జహీరాబాదు పాయిగా ప్రాంతంలో నాలుగవ భాగం suspend చేశారు. రెమిషను కాదు, తగ్గింపుకాదు సస్పెన్షను. తరువాత వసూలు చేస్తారో వదలిపెడతారో తెలియదు. ఆ రకంగా అంతమట్టుకు చేశారు. అంతకుమించి చేయలేదు. కొల్లాపురంలో $\frac{1}{4}$ భాగం అటువంటిది ఇచ్చారు. అక్కడ ఆరువేల రూపాయలు దాకా శిస్తు ఉంటుంది.

ఈ విషయలో చాల అన్యాయము జరుగుతోంది. దీన్నిగురించి ఇప్పటివరకు ఆలోచించకుండా ప్రభుత్వము ఎందుకు తాత్సారం చేస్తున్నదో అర్థము కావడములేదు. జాగీరు రైతులయొక్క సంఘాలుపెట్టి చాలా సేవ చేశామని, పని చేశామని రెవెన్యూ మంత్రిగారు చెపుతున్నారు. ఇప్పుడుకూడ చెప్పారనుకోండి బాగానేవుంది. ఆ సంఘము పెట్టినమాట నిజమే. జాగీరు గ్రామాలలో జరుగుతున్న అన్యాయము గురించి ప్రభుత్వానికి **represent** చేసుకోవడం మాట విజమే. మన రెవెన్యూ మంత్రిగారు హైదరాబాదు ప్రభుత్వములోకూడ రెవెన్యూ మంత్రిగా వున్నారు. ఈ **settlement** ఏనాటికి అవుతుందో తెలియదు. ఈ జాగీరు గ్రామాలలోకూడ రైత్వారీ రేట్లను వర్తింప చేయడానికి తీవ్రముగా ఆలోచించాలని మనవిచేస్తున్నామ. ఈ సందర్భములో వెన్నుపై రోకటిపోటుమాదిరిగా సర్చార్జీలు వచ్చాయి. పూర్వపు రైత్వారీ గ్రామాలలో 6, 7 ఎకరాల మెట్టభూమి వుంటే వారికి సర్చార్జి మినహాయింపు దొరుకుతోంది.

కాని జాగీరు గ్రామాలలోని వారికి 2, 3 ఎకరాలు వున్నా మినహాయింపు దొరకకుండా సర్చార్జీ తగులుతోందన్నమాట. రూపాయకు 2 అణాలు హెచ్చుగా భరించుకోవలసి వస్తున్నదన్నమాట. ఇది మూలిగే నక్కపై తాటి పెట్టినట్లుగా వుంది. కొల్లాపురంలాంటి జాగీరు భాగాల్లో వేల ఎకరాలభూమి వారి పేరున వేయించుకొన్నారు. ఆ భూములను తరువాత రైతుల కమ్ముకున్నారు. జమీందారు యొక్క పట్టారూపములలో ఇంతవుందికనుక రూపాయకు 4 అణాలు చొ. న సర్చార్జి విధిస్తున్నామని బీదరైతుల దగ్గర వసూలుచేయడం జరిగింది. సరిగా అమలు జరిగినట్లయితే మినహాయింపులు వచ్చేవారున్నారు. వారందరికి 4 అణాల చొ. న సర్చార్జి తగులుతోంది. ఇటువంటి అన్యాయాలను తగ్గించడానికి ఆర్థిక మంత్రిగారు పూనుకొంటారా యని అడుగుతున్నాను

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి : సర్చార్జిలు అంటే ఏమిటి ?

శ్రీ బి. ఎల్లారెడ్డి : ఇప్పటికే వారు ఎక్కువ శిస్తు చెల్లిస్తున్నారు. అందు చేత వారికి **remission** ఇవ్వాలని కోరుతున్నాను. జహీరాబాదు తాలూకాలో 185 గ్రామాలు ఉంటాయి దానిలో 120 పూర్వపు పాయిగా జాగీరు గ్రామాలు ఉన్నవి ఆ గ్రామాలలో విపరీతమైన అన్యాయం జరుగుతోంది ప్రజలు ఆందోళన చేస్తున్నారు. దాని కానుకొనివున్న నర్సాపురం తాలూకాలో కూడ ఇలాంటిదే ఉంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : నర్సాపురం తాలూకాకు ఇదివరకే **orders** ఇచ్చాము. మెదక్ జిల్లాలోని నర్సాపురం తాలూకాలో ఇదివరకు వున్న **exorbitant rates** లేకుండాను, సర్చార్జిలు లేకుండాను చేసి, మామూలు రేట్లకు ఆర్డర్లుకూడ **issue** చేశాము.

శ్రీ బి. ఎల్లారెడ్డి : అది బాగానే వుంది. అక్కడ ఆస్మాన్ తరి అని ఒకటి వుంది. వర్షాలకు వరి చల్లుకుంటారు. చెరువునుంచి నీరు తీసుకొన్నది వుండదు. అతి వర్షాలు కురిసినప్పుడు కొన్ని భూములలో నీరు నిలిచి వుంటుంది. మెట్ట సాగుచేసుకోడానికి వీలుండదు. అటువంటప్పుడు వరి చల్లేస్తారు. నాలుగయిదు రోజులయితే ఆ నీరు ఎండిపోతుంది. మళ్ళీ వర్షము కురిస్తే గాని వాటికి నీరందదు. అందుచేత ఆ నీరు ఆగడానికి కొన్ని ఒడ్లు వేసుకొంటారు. ఆ నీటి సాయముతో వ్యవసాయము చేసుకొంటారు. అటువంటివాటికి కూడ ఇదివరకటి నుంచి మాగాణి శిస్తు తగిలిస్తున్నారు. ఆంధ్ర ప్రాంతములో స్వంత చెరువులున్నవారు వున్నారు. కట్టలు పోసుకొని ఒక చెరువును తయారుచేసుకొంటారు. దానిక్రింద సాగు చేసుకొంటే దానికి మాగాణి శిస్తు అనేది ఏమీ లేదు. కరీమ్‌నగర్ జిల్లాలోని హుజూరాబాద్ తాలూకాలో కీసాపురి అను గ్రామములో 100 ఎకరాల

భూస్వామి వున్నాడు. అయనకు వున్న ఆ 100 ఎకరాలలోను 50 ఎకరాల భూమిని స్వంత చెరువుక్రింద సాగుచేస్తాడు. వాటికి మెట్ట శిస్తు వుంది అక్కడే పేద రైతులు వర్షపు నీరు నిల్వచేసుకొని, ఆ నీటితో సాగుచేస్తున్నారు. వర్షాలు లేనప్పుడు మోట తోలుతున్నారు. అటువంటి భూములకు నీరు పారుతోందని చెప్పి కలెక్టరు వ్రాయగానే మాగాణి శిస్తు తగిలించి వసూలుచేశారు. 100 ఎకరాలు వున్నవానికి మెట్ట శిస్తు తగులుతోంది. వర్షపు నీటిచేత సాగుచేసుకొనే వారికి మాగాణి శిస్తు తగులుతోంది. ఈ విషయాలు స్వల్పమైనప్పటికి పేదలకు బాధాకరముగా వుంటాయి. ఇటువంటి విషయాలను ఆలోచించి ఇక మీదట నైన అలా వేయకుండా వుండడానికి పూనుకోవాలని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ ఎన్. పి. చెంగల్వరాయనాయుడు (వేపంజేరి) : అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన పద్దును బలపరుస్తూ కొన్నిసూచనలు చేయదలిచాను. చిత్తూరు జిల్లాలో 3 సంవత్సరాలుగా వర్షాలు లేకపోవడముచేత రైతులు నానా అవస్థ పడుతున్నారు. ప్రభుత్వానికి అనేకసార్లు చెప్పాము. ఏదోకొన్ని మాఫీచేయడం జరుగుతోంది. కొన్నిగ్రామాలలో శిస్తు మాఫీచేయడం ఏదైన ఒకగ్రామములో ఆ గ్రామకరణము లెక్కలు సరిగా వ్రాయకపోతే ఆ ఒక్క గ్రామానికి శిస్తు మాఫీ ఇవ్వకుండా పోవడంలాంటి అవకతవకలు జరుగుతున్నాయి. ఇవన్నీ ప్రభుత్వదృష్టికి తెచ్చాము. ఇంతవరకు ప్రభుత్వము ఏమిచేయలేదు. ఏదైన అన్యాయము గ్రామములలో రైతులకు కరణంద్వారా జరిగివుంటే సరిచేయాలని కోరుతున్నాను. త్రాగేనీటికికూడ ఇబ్బంది పడుతున్నారు. అక్కడవుండే బావులు లోతుచేయడానికి అవకాశం కల్పించి త్రాగడానికి నీటిసౌకర్యమైనా ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను. ఇక ఏప్రిల్ 1 వ తేదీనుంచి పటాస్కర్ అవార్డు ప్రకారము మనరాష్ట్రములోవున్న తిరుత్తిని తాలూకాలోని అనేకగ్రామాలు మద్రాసు రాష్ట్రానికి బదిలీ అవుతున్నవి. అట్లాగే మద్రాసు రాష్ట్రమునుంచి తిరువళ్ళూరు, పొన్నేరి తాలూకాలలోని కొన్ని గ్రామాలు మనకు వస్తున్నవి. అయితే పంపకమువిషయములో పటాస్కర్ అవార్డు సక్రమముగా జరిగిందా లేదా అని ఇప్పుడుమాట్లాడి లాభంలేదు. ప్రభుత్వమువారు ఏ ప్రాతిపదికపై ఒప్పుకున్నారో మనందరకు తెలుసు. అక్కడవుండే ప్రజలలో నూటికి 51 వంతులు ఏ వైపునవుంటే ఆ గ్రామాలు ఆవైపుకు పోవాలని నిర్ణయము న్యాయముకానిది. ప్రపంచములో ఏ ప్రభుత్వముకూడ ఇటువంటి నిర్ణయాలు తీసుకొనివుండదని నానమ్మకము. ఎక్కడైనా బలముపైన రాజ్యాలు మారివుండవచ్చు గాని ఇలా ఎక్కడా జరగలేదు. నూటికి 65 వంతులో లేక 75 వంతులో ఆప్రాంతానికి చెందిన జనాభా అయివుంటే మార్చవచ్చును. కాని 51, 49 ప్రాతిపదిక తీసుకొని మార్చడం ఎక్కడా జరగలేదు.

బౌండరి కమిటీ వచ్చినప్పుడు చెప్పినారు వారు. ఎక్కడైతే 67%, 70% తెలుగువారు ఉంటే అక్కడ యీ గ్రామాలు మార్చవచ్చునన్నారు. అట్లా మనకు బళ్ళారి న్యాయంగా రావలసి ఉండింది. బళ్ళారి రాకుండా పోయింది. మైసూరు రాష్ట్రంలో నూటికి 67 వంతులు 70 వంతులు తెలుగువారు ఉండే కోలారు జిల్లా మనకు రావాలని బౌండరీ కమిటీవారు వ్రాసినా అది మనకు ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వం మనపైన శిక్షకన్ను వేసినది. న్యాయంగా మనకు రావలసిన సేలం జిల్లా హోసూరు జిల్లాలో భాగాలు మనకు రాలేదు. అయినా యీదినం తిరుత్తని తాలూకాలో అనేక వేలమంది తెలుగు ప్రజలను మనం మదరాసువారికి అప్పగిస్తున్నాం. తప్పుడు లెక్కలవల్లనైతేనేం, తప్పుడు పటములు చూపించడంవల్లనైతేనేం అనేకమైన తెలుగు ప్రజలు ఆవైపు పోతున్నారు. వారికి రక్షణ యేమిటి ? అక్కడ తెలుగువారి చదువు ఎట్లా ? వారికి రక్షణ ఏర్పాట్లు ఏమైనా ఉన్నాయా ? అదివరకు తెలుగు చదువుకున్న వారు కాబట్టి తెలుగువారికి ఉద్యోగాలు లేకుండా చేస్తారా ? ఇటువంటి రక్షణ ఏర్పాట్లు చేయవలసి ఉంది. వారి చదువులన్నీ మాతృభాషలో జరగాలి. వారు మాతృభాష నేర్చుకున్నారు కాబట్టి ఉద్యోగాలు లేవనడం న్యాయంకాదు. ఇప్పుడక్కడ తెలుగువారికి అన్యాయాలు జరుగుతున్నాయి. వారి మాతృభాష తెలుగు కాబట్టి వారికి ఇవ్వడం లేదని చెప్పడం జరుగుతున్నది. మనం మదరాసు రాష్ట్రంలో ఉండినప్పుడు ఇటువంటివి అప్పుడప్పుడు వినవస్తూండేవి. కాని ఇప్పుడు రాష్ట్రం వేరైన తరువాత అక్కడ ఉండే తెలుగు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు సత్యవీడు తాలూకా క్రొత్తగా ఏర్పాటు చేస్తున్నారు. తిరువళ్ళూరు, పొన్నేరి తాలూకాలలో మనకు వచ్చే గ్రామాలన్నీ కూడా చేర్చి సత్యవీడు తాలూకా ఏర్పాటు చేస్తున్నారు. విశాలాంధ్రకు మొట్టమొదటినుంచీ పాటుపడినవారు ఆదినం అక్కడకు దయచేస్తున్నారు. అక్కడ గ్రామాలన్నీ కూడా మనకు రాలేదు. తిరువళ్ళూరు పొన్నేరి తాలూకా లలో న్యాయంగా రావలసిన గ్రామాలు వచ్చి ఉంటే మొదటి తేదీని మనం అక్కడ జరిపించబోయే పర్వదినం ఎంతో ఆనందంగా ఉండేది. తెలుగువారిని చీల్చి ఏ కొద్దిమందినో ఇస్తున్నారు. కొద్దిమంది సంతోషిస్తున్నారు. కాని రాకుండా ఉండేవారు అనేక వేలమంది అక్కడనే నిలచిపోయారు. అక్కడ నిలచిపోయిన వారికి కూడా అక్కడ రక్షణ ఏర్పాటు చేయాలి ఉత్తర ఆర్కాటు జిల్లాలో అనేక గ్రామాలు మనకు రావలసి ఉంటే అక్కడనుంచి మనకు ఏమీ ఇవ్వలేదు. కాని చిత్తూరు జిల్లాలోనుండి ఒక చెరువు కొంతభూమి మాత్రం వారికి మార్చినారు. హోసూరు తాలూకాలో అనేక గ్రామాలు, కృష్ణగిరి తాలూకాలో అనేక గ్రామాలు మనకు రావలసి ఉంటే మూడు గ్రామాలుమాత్రం ఏదో ఇచ్చినాం అనిపించినారు. ఇది ఎంతమాత్రం

న్యాయంగాలేదు. నిన్నటిదినం పత్రికలో చూసినాము. మైసూరు రాష్ట్రి ముఖ్యమంత్రి ఇక్కడ మన ముఖ్యమంత్రితో బౌండరీ విషయము "ఇంకా మాకు అదోని, అలూరు తాలూకాలు రావాలి. అనంతపురం జిల్లాలో మడకశిర తాలూకారావాలి" అని అందోళన చేస్తున్నారు, press చేస్తున్నారు. మనకు న్యాయంగా రావలసినవి, బౌండరీ కమిటీ ఏర్పాటుచేసిన జిల్లాలు రాకుండా పోతున్నాయి. అందువల్ల మన ప్రభుత్వమువారు ఇకనైనా శ్రద్ధతీసుకుని మైసూరు రాష్ట్రింలో మనకు రావలసిన కోలారుజిల్లా, చితల్దుర్గ, తుమ్కూరు మొదలైన ప్రాంతాలలో గ్రామాలు, మదరాసు రాష్ట్రిములో మోసూరు తాలూకాలో నిలచిపోయిన లక్షలమంది తెలుగువారిని మళ్ళా మనలో చేర్చు కునేందుకు ప్రయత్నించాలి. ఇటు మదరాసు రాష్ట్రానికి ఈ వైపున చెంగల్పట్టు జిల్లా నార్తు ఆర్కాటు జిల్లాలో మనకు జరిగిన అన్యాయం చక్కదిద్దుకోవాలి. ఈ నాటికైనా ఈ ప్రభుత్వంలో యువకుడు ముఖ్యమంత్రి అయినాడు. మిగతా మంత్రులు నేడు చాలశ్రద్ధ తీసుకుంటున్నారు, రాష్ట్రిఅభివృద్ధికి పాడుపడు తున్నారు. అటువంటివారు తెలుగువారి విషయములో శ్రద్ధతీసుకుని అక్కడ నిలచిపోయినవారికి తక్షణ ఏర్పాటుచేస్తూ మనకు రావలసిన భూభాగాలు ప్రతి గ్రామం వచ్చేందుకు ప్రయత్నిస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

**శ్రీ ఎం. పోతురాజు (నరసీపట్నం - రిజర్వుడు)**: అధ్యక్షా, మా విశాఖ పట్టణంజిల్లా అన్ని జిల్లాలకంటే చాల వెనుకబడి ఉన్నసంగతి తమకు తెలుసును. మా నరసీపట్టణము తాలూకాలో కొన్ని ప్రాజెక్టులకు, బ్రిడ్జిలకు శంకుస్థాపన చేసి ఉన్నారు. ప్రారంభము చేయలేదు. అది వెంటనే ఈ సంవత్సరం ప్రారంభము చేసి, అది తయారు చేస్తేనేగాని ప్రజలకు చాల కష్టతరంగా ఉంటుంది. కాబట్టి అది తప్పకుండా తయారు చేయించవలసినదిగా ప్రభుత్వాన్ని ప్రార్థి స్తున్నాను. తరువాత శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ప్రవేశపెట్టిన డిమాండును తప్పకుండా మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. నరసీపట్టణం తాలూకాలో చెరువులక్రింద భూములను హరిజనులకు, రాజకీయబాధితులకు ఇచ్చి మిగతా ఉన్న చెరువుక్రింద భూములకు రామాపల్లిప్రాజెక్టు ననుసరించి నీరు పారుతుంది కాబట్టి చెఱువులు అవసరం లేదు. గవర్నమెంటుకి డబ్బు రావడం గురించి వేలం వేయించవలసినదిగా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. అదే కాకుండా అక్కడ ఉద్యోగస్థులు లాలూచీపడి లోపాయికారీగా ధనవంతులకు పట్టాలను ఇవ్వాలని ప్రయత్నం చేస్తున్నారు. ఆ విధంగా ఎంతమాత్రం చేయకుండా రాజకీయబాధితులకు, హరిజనులకు ఇచ్చిన తరువాత మిగతావి గవర్నమెంటుకి డబ్బు రావాలి కాబట్టి, అవి అబాలిష్ చేశారు కాబట్టి సుమారు 50, 60 వేల రూపాయలు వస్తుంది కాబట్టి, తప్పకుండా వేలం వేయించవలసినదిగా మనవి చేస్తూ విరమించుకుంటున్నాను.

*శ్రీ యన్. సి. శేషాద్రి (రాయదుర్గం) : దాదాపు నెలరోజులుగా ఎన్నో ముఖ్యమైన విషయాలపైన చర్చ జరుగుతూ వచ్చింది. అయితే యీ చర్చల సందర్భంలో చర్చకురాని విషయాలు మాత్రము తమద్వారా ప్రభుత్వానికి నివేదించుకో దలచాను. మొదటిది, తుంగభద్ర ఎగువకాలువ విషయములో నేను బడ్జెటు జనరల్ డిస్కషన్‌లోకూడ మాటలాడాను. తుంగభద్ర ఎగువ కాలువకు యీ సంవత్సరం బడ్జెటులో దాదాపు 120 కోట్ల రూపాయలుదాకా అలాట్ చేయడం జరిగింది. ఇందులో 70 లక్షల రూపాయలు తుంగభద్రబోర్డు ఏరియాలో ఖర్చు చేయడానికి 60 లక్షల రూపాయలు మిడ్ పెన్నార్ ప్రాజెక్టులో ఖర్చుపెట్టడానికి నియమించ బడినది. అయితే ఉరవకొండ రాయ దుర్గం ప్రాంతాలకు సంబంధించిన కెనాల్ ఎక్సకవేషన్ వర్క్ గురించి ప్రశ్నోత్తరాల సందర్భములో పబ్లిక్ వర్క్సుశాఖ మంత్రిగారు ఒక విషయం చెప్పినారు. తుంగభద్ర బోర్డులో 72వ మైలుదాకా పని పూర్తయేవరకు యీ ప్రాంతాలలో ఎక్సకవేషన్ వర్క్ తీసుకోడానికి వీలులేదని చెబుతూవచ్చారు. అయితే నేను ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను. మూడు నాలుగు సంవత్సరాల నుంచి అక్కడ క్షామప్రాంతంగా ఉంది. Famine work గా తీసుకొంటే చాలా బాగుంటుంది. కాబట్టి కనీసం canals alignment పూర్తయిఉంటుంది కాబట్టి పనిచేయడానికి ఏవిధంగాను అడ్డంకులు ఉండవు. అందుకై యీ సంవత్సరం తుంగభద్ర హైలెవెల్ కెనాల్‌కు ఏ డబ్బు కేటాయించినారో దానిలో కొంతభాగాన్ని క్షామప్రాంతమైన రాయదుర్గం, ఉరవకొండ ప్రాంతాలకు ఖర్చు చేయవలసినదిగా ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను.

రెండవ విషయము. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలములో తుంగభద్ర ఎగువ కాలవయొక్క పని పూర్తిఅవుతుందని మేము అందరము ఆశించాము. ఇటీవల ముఖ్యమంత్రిగారు వగైరాలు National Development Council Meeting కు హాజరై వచ్చిన తరువాత నీటి పారుదలక్రింద ఎంత డబ్బునైతే కేటాయించమని అడుగుతున్నామో, దాన్ని ఇవ్వటానికి కేంద్ర ప్రభుత్వము నిరాకరించినట్లుగా తెలిసింది. మన అంచనాలకంటే కూడ చాలా తక్కువగనే వారు ఇచ్చినట్లుగా పత్రికలలో వచ్చినది. కాబట్టి ఇది అంతా చూస్తే ద్వితీయ పంచవర్ష ప్రణాళికలలో సగముపైగా నైనా తుంగభద్ర ఎగువకాలవ పని పూర్తిఅవుతుందా అనే అనుమానము మాకు కలుగుతున్నది. అందువల్ల ప్రభుత్వము ఏ విధముగనైనా ఈ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఇతర ప్రాజెక్టులకోసము కేటాయించిన డబ్బు ఏదోఉంటే దానిని తుంగభద్ర ఎగువకాలవకోసము మరలించి, ఆ సొమ్ముతో తృతీయ పంచవర్ష ప్రణాళిక ప్రథమవర్షంలో నైనా దానిని పూర్తిచేయిస్తారనే భావాన్ని మేము తెలియ

చేస్తున్నాము. తరువాత భైరవాని తిప్ప ప్రాజెక్టు విషయము ఉన్నది. అది మా నియోజకవర్గంలో నిర్మించబడుతున్నది. ఆ ప్రాజెక్టు 1960వ సంవత్సరం జూన్ నెల ఆఖరుకు పూర్తిఅవుతుం దన్నట్లు భోగట్టాలద్వారా తెలుస్తున్నది. అయితే గడచిన 10, 12 సంవత్సరముల నుంచికూడ అక్కడ floods వచ్చినప్పుడు బాగ్రస్తవహించడము జరిగింది. ఇప్పటికిమూడుసార్లు floods వచ్చినవి. ఆ నీరు అంతా దాదాపు 3, 4 fillings కు సరిపోయేది. అది అంతా వృథాగా పోయింది. అలాంటి సందర్భములో ఒక్క filling కు సరిపోయే నీరునైనా ఒక రిజర్వాయరు లోనికి రాబట్టి, మిగిలిన నీరును వృథాచేయడము జరుగుతున్నది. కాబట్టి ఈ భైరవానితిప్ప ప్రాజెక్టుయొక్క Reservoir ను Carryover Reservoir గా మార్చినట్లయితే అక్కడ దాదాపు ఒక్కొక్క canal క్రింద వెయ్యి పదిహేనువందల ఎకరములు ఆ నీటితో సాగుచేయటానికి అవకాశము ఉంటుంది. ఈ సూచన ప్రభుత్వము అంగీకరిస్తుందని అనుకుంటున్నాను. ఇదివరలో అక్కడ ఉన్న Superintending Engineer, Executive Engineer వగైరాలకు ఆ విషయాన్ని గురించి చెప్పాము. అందువల్ల ఇప్పుడు ఉన్న Reservoir ను Carry-over Reservoir గా చేయవలసిందిగా కోరుతున్నాను. ఆవిధముగ చేస్తే మిగిలిన నీరును అంతయు వృధాగా పారనివ్వకుండా వేరే Reservoir లోనికి చేకూర్చుకుంటే, సుమారు మూడు నాలుగు వేల ఎకరములకు నీరు అందించే అవకాశము ఉంటుందని సూచిస్తున్నాను.

అంతేకాకుండా ఈ ప్రాజెక్టుక్రింద Land Revenue వసూలుచేస్తున్నారు. 1957 వ సంవత్సరములో ఒక జి. ఓ. ప్యాసు చేశారు. దాని ప్రకారము ఏ ఏ ప్రాజక్టుక్రిందనైతే ప్రభుత్వము లక్షరూపాయలకు మించి ఖర్చుచేస్తున్నదో ఆ ప్రాజెక్టుక్రింద అంతా Land Revenue క్రింద Water Rate ను కూడ వసూలు చేసేటప్పుడు ఒక graded పద్ధతిలో వసూలు చేయాలని ఉన్నది. అయితే భైరవానితిప్ప ప్రాజెక్టుక్రింద భూములకు ఈ water rate వసూలు చేయటానికి ఈనాటివరకుకూడ ఆ జి. ఓ. ను అమలుపరచలేదు. అది ఎందువల్ల వసూలు చేయడములేదో ఎవరికీకూడ తెలియదు. దానికి బాధ్యులు ఎవరో మాకు అర్థము కావడములేదు. గత సంవత్సరము భైరవానితిప్ప ప్రాజెక్టులక్రింద నీరు ఇచ్చారు. Upper Pennar Project క్రింద ఈ సంవత్సరము నీరు ఇచ్చారు. G. O. ఉన్నప్పటికినీ, water-rate ను పూర్తిగా వసూలుచేశారు. ఆ G. O. ప్రకారము ¼, ½, ¾ ఈ grades అయిదు సంవత్సరములలో వసూలుచేయాలని ఒక నిర్ణీతమైన పద్ధతిని ఏర్పాటు చేసినప్పుడు ఆవిధముగ ఎందువల్ల వసూలు చేయకూడదో అర్థము కాలేదు. కాబట్టి ఈ Water-rate వసూలు విషయములో ప్రభుత్వము శ్రద్ధ తీసుకుని, అధికార్లకు వెంటనే అలాంటివిధముగ వసూలు చేయవద్దని ఆదేశిస్తారని ఆశిస్తున్నాను.

తరువాత Pay Committee Report విషయమున్నది. మొదటిరిపోర్టు వచ్చింది చూచాము. తరువాత రెండవ Pay Committee Report వచ్చింది. అదికూడ చూచాము. Second Pay Pay Committee Report ద్వారా అనేకమంది ఉద్యోగస్థులు లాభము పొందారు. అయితే Local Library Authorities, తరువాత Marketing Committee Employees ను గురించి ఆరిపోర్టులో ఏలాంటి ప్రసక్తి రాలేదు. ఇటీవలనే Education పద్దు వర్గీరాల చర్చల సందర్భములో విద్యాశాఖా మంత్రిగారు చెప్పారు. Local Library Authorities క్రింద ఉన్న Employees ను ప్రభుత్వము సిబ్బందిగా తీసుకోటానికి వీలులేదని. వారికి ప్రత్యేకంగా ఒక Cadre ను ఏర్పాటుచేస్తామని చెప్పారు. ఈసంగతి ఈ సంవత్సరము చెప్పిందేకాదు. ఈ సంగతిని గురించి గత రెండుమూడు సంవత్సరములుగా చెబుతూవస్తున్నారు. Pay Committee Report రాకపూర్వమే చెప్పారు. అయితే వారికి ఈనాటివరకు కూడ ఒక Cadre అంటూ ఏర్పాటు చేయలేదు. ప్రభుత్వము ఇంతవరకుకూడ నిర్ణీతమైన విధానానికి రాలేదు. అధ్యక్షా, ఆ సిబ్బంది ఇప్పటికి 10 సంవత్సరముల నుంచి పనిచేస్తున్నారు. వారికి ఈనాటివరకుకూడ ఒక increment అనేదిలేదు. ఒక grade అనేదిలేదు. ఈ పది సంవత్సరములనుంచి కూడ ఒకేజీతము యిస్తున్నారు. జీతముకూడ పెంచలేదు. ధరలుచూస్తే మండిపోతున్నవి. ఇతర ఉద్యోగస్థులకు జీతాలు ఇతర emoluments పెంచారు. అలాంటిది వీరికి ఏదీ కూడ ఇవ్వలేదు. వీరిసంగతే ఆలోచించలేదు. వారి పరిస్థితి చాలా అధ్వాన్నముగ ఉన్నది. కాబట్టి ఈ సంవత్సరము కాకపోతే, వచ్చే సంవత్సరములోగానైనా, వీరికి, ఇంకను వీరితోబాటు Marketing Committee Employees కు కూడ ఒక నిర్ణీతమైన cadre ను ఏర్పాటుచేసి, వారికి pay scale fix చేసి, ప్రతి సంవత్సరముకూడ increments draw చేసేటట్లు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. ఇంతేకాకుండా వారికి service conditions ఏర్పాటు చేయలేదు. అవికూడ చేయవలసిన అవసరము ఉన్నది. ఇవి అన్నీ చేస్తూ వారి service regularise చేయమని కోరుతున్నాను. ప్రభుత్వము తప్పక శ్రద్ధ వహిస్తుందని ఆశిస్తున్నాను.

ఆఖరు విషయముగా అనంతరామన్ కమిటీ రిపోర్టు విషయములో ఒక్క సంగతి చెప్పి ముగిస్తాను. ఈ రిపోర్టు మన సభవారి ఎదుటకువచ్చి దాదాపు ఒక సంవత్సరము కావచ్చింది. ఆ కమిటీవారు కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. ఈ Land Revenue System ను అంతా re-organise చేయాలని సిఫార్సుచేశారు. ఇదివరకు ఉన్న system ప్రకారం అనేక విధములైన పన్నులు వేయడం, ఆ పన్నులపైన Surcharge వసూలు చేయడం, Commercial Crops

పైన ఫలసాయం రాకముందే అధిక పన్ను వేయడం ఈ విధంగా అనేక రకముల పన్నులువేస్తున్నారు. ఇది అంతా confusion గా ఉన్నది. ఒకేఒక Common Taxఉండడము మంచిదని అన్నారు. ఇప్పుడు Land Revenue ను percentage రూపములో అనగా 10%, 15%, 20% ఈ విధముగ percentage పెంచ్చించి వేసినట్లైతే రైతులకు అనేకవిధములైన పన్నులు వేయడమువల్ల వాళ్ళు గ్రామాధికార్లవల్ల చాల ఇబ్బందులు పడుతున్నారు. ఈ system నే completeగా మార్చి reorganise చేయమని సిఫార్సు చేశారు. ఈ సిస్టమును మార్చితే ప్రభుత్వానికి కలిగే చిక్కులు అన్నీ పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుంది. అనంతరామన్ కమిటీ సిఫార్సులు ఇంతవరకు అమలులో పెట్టలేదు. ఈ సందర్భములో నేను ఇంకొక ముఖ్యమైన విషయమును గురించి మనవిచేయ దలచుకున్నాను. Commercial Crops అయిన Groundnut, Cotton వగైరాల పైన మాత్రము మూడు సంవత్సరముల వరకు tax వసూలు చేయము అని చెప్పారు. ఆ విధంగ కాకుండా ఇప్పుడు Land Revenue కాకుండా ఇంకా అదనంగా ఇతర taxes చేసి వసూలు చేస్తున్నారు. వాటిని అన్నింటినీ సంపూర్ణముగ తొలగించి ఒకేవిధమైన tax ను వసూలు చేయటానికి ప్రభుత్వ విధానమును మార్చగలదని ఆశిస్తూ, ఈ అవకాశమును ఇచ్చినందులకు అధ్యక్షుల వారికి నా ధన్యవాదములను సమర్పిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ ఎన్. జగన్నాథం (నరసన్నపేట) : అధ్యక్షా, ఈ Appropriation Bill ను గురించి నేను కొన్ని ముఖ్యమైన విషయాలను ప్రభుత్వము దృష్టికి తీసుకుని రాదలచాను. ముఖ్యంగా వంశధార ప్రాజెక్టును గురించి సుమారు నూరు సంవత్సరములనుంచి అందోళన, ప్రభుత్వాన్ని వత్తిడి చేస్తున్నప్పటికీ కూడ ఇంతవరకు దానిని గురించి ప్రభుత్వం ఎలాంటి శ్రద్ధ తీసుకున్నట్లుగా కన్పించలేదు. ఎన్నిసార్లు ప్రభుత్వాన్ని ఈ విషయాన్ని గురించి హెచ్చరించినను, మేము ఒరిస్సాప్రభుత్వముతో సంప్రదింపులు జరుపుతున్నాము, వారి వద్దనుంచి ఎక్కువగ ఆక్షేపణ ఉంటున్నది గనుక, ఈ పని మేము త్వరలో నిర్వహించలేకపోతున్నామని చెప్పడము జరుగుతున్నది. ఈ సంప్రదింపుల వల్లను, తుది నిర్ణయము లేకపోవడమువల్లను చాల ఆలస్యము జరుగుతున్నది. ఒరిస్సాప్రభుత్వం అంగీకరించినా, అంగీకరించకపోయినా మనచేతిలో ఉన్నంత వరకైనా ఆపని ముగించటానికి ప్రయత్నించలేదు. గత ఏప్రియల్ నెలలో గత ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు మా శ్రీకాకుళంజిల్లాలో పర్యటన చేసినప్పుడు మేము ఈ విషయాన్ని గురించి అడిగాము. మదనాపురంవద్ద గాని, సింగిడివద్ద గాని కనీసము ఒక Regulator Bridge ని నిర్మించినట్లయితే, ఒరిస్సా ప్రభుత్వముతో సంప్రదింపులు అవసరము లేకుండా పోతుందని చెప్పాము

దీనిద్వారా కొంతవరకైనా నీటి సరఫరా జరుగుతుందని చెప్పాము. దానిని గురించి తప్పకుండా పరిశీలిస్తాను అని చెప్పారు. ఆ పనికూడ తలపెట్టలేదు. కనీసం **investigation** అయినా పూర్తిచేయటానికైనా తలపెట్టినట్లు లేదు. ఒరిస్సా ప్రభుత్వముతో సంబంధములేని పని, చేతిలో ఉన్న పని అయినా చేయటానికి డబ్బు లేదని సాకు చెప్పడము, ఏదో ఒక విధమైన ఆటంకము కనబరుస్తూ కాల యాపన చేస్తున్నారు. వంశధార ప్రాజెక్టును నిర్మించదలచినా, లేకపోయినా, కనీసము ఆ జిల్లాలో మైనర్ ఇరిగేషన్ పనులు అయినా తలపెట్టినట్లయితే, చాలావరకు నీటి సరఫరా కొరత తగ్గిపోయేది. మొదట్లో వంశధార ప్రాజెక్టును నిర్మించటానికి, దానిక్రింద కొన్ని కోట్లు వ్యయపరచటానికి ప్రభుత్వము నిశ్చయించింది. అది ఎందువల్ల కొనసాగించలేదు అని అడుగుతున్నాను. కనీసము **Minor Irrigation Schemes** ను అయినా **take up** చేసినట్లయితే, అవి రెండు, మూడు, అయిదు, పది లక్షలతో సామాన్యంగా అన్నీ యీ రోజుకు పూర్తి అయి ఉండేవి. అవి అయినా **take up** చేయలేదు. ఈ పనులన్నీ సుమారు యాభై లక్షలతో పూర్తి అయిపోయేవి. మా నరసన్నపేట తాలూకాకు సంబంధించిన నగరికట్ట, జలమూరు **Extension Channel Schemes** అని రెండు ఉన్నవి. ఈ స్కీములకోసము దరిదాపు 10, 12 సంవత్సరములుగా ఆందోళన చేస్తున్నాము. ఆందోళనచేయగా, చేయగా, చిట్టచివరికి నగరికట్ట **Channel Extension Scheme** ను **take up** చేశారు. **Estimates** 18 లక్షలకు తయారుచేశారు. చివరికి అది **feasible** కాదన్నారు. అది అంతటితో ఆగిపోయింది. కాని అది ఏదో విధముగ పూర్తిచేసియున్నట్లయితే ఆ తాలూకాలో వేలకొలది గ్రామాలకు నీటిసరఫరా బాగుగ జరిగేది. పంటలకు చాలా ఉపయోగకరముగ ఉండేది. ఆ ప్రాంతపు రైతులు ఎంతో ఆశపడియున్నారు అటు వంశధార రాలేదు. ఇటు ఈ నగరికట్టు ఛానల్ స్కీము రాలేదు. ఏదీకూడ రాకపోవడమువల్ల రైతులు నిరుత్సాహవంతులైపోయినారు. కనీసము వంశధార ప్రాజెక్టును అయినా నిర్మించమని కోరుతున్నాము. అది ఎప్పటికి తయారవుతుందో తెలియదు. ఈ లోగా **Minor Irrigation** పనులు **take up** చేస్తే రైతులకు చాలా ఉపయోగకరముగఉంటుంది. **Inams Abolition Act** వచ్చిన తరువాత **Taken-over Villages** లో **Inam Wet Assessment Act** ను అమలుపరచి, **wet assessment** వసూలుచేస్తున్నారు. ఇతరచోట్లలో వసూలు చేసే **Ryotwari Rate** ప్రకారము శిస్తును విధిస్తున్నారు. అయితే **Act** ప్రకారము చూస్తే తరి గ్రామములకు **apply** చేసే విధముగ వసూలుచేయవలెనని **Act** లో ఉన్నప్పుడు, ఆ విధముగ కాకుండా ఎక్కడనో పది, పన్నెండు మైళ్ళ దూరములోఉన్న గ్రామాలలో వసూలుచేసే రేటు ప్రకారము విధించి, **Inam Ryots** వద్దనుంచి వసూలుచేస్తున్నారు. తరి గ్రామాలలో ఎకరము ఒకటింటికి

రెండు మూడు రూపాయలకంటే శిస్తు ఎక్కువ లేదు. అట్లా కాకుండా ఎకరము ఒకటికి 8, 10 రూపాయల రేటున వసూలు చేస్తున్నారు. ఇది చాలా అన్యాయముగ ఉన్నది. ఈ విధముగ వసూలు చేసే గ్రామాలు మా నరసన్న పేట తాలూకాకు చెందినవి సుమారు 15, 20 గ్రామాలు ఉన్నవి. ఈ హెచ్చు విధింపు తగ్గించమని కలెక్టరు నోటీసుకు తీసుకుని వెళ్ళాము. తహశ్శీల్దారు, **Revenue Divisional Officer** వేసిన పన్ను విధింపును గురించి తగ్గించమని అప్పీలు చేయాలంటే కలెక్టరుకే చేయాలి. ఆ విధముగ అప్పీలు చేశాము. అది జరిగి ఒక సంవత్సరము కావచ్చినను కలెక్టరు ఏలాంటి చర్య తీసుకోలేదు. ప్రభుత్వాధికార్లు వేసిన పన్నునే యిప్పటికి కూడా వసూలు చేస్తున్నారు. ఈ అధిక పన్నును తగ్గించ పోవడమువల్ల రైతులలో చాలా ఆందోళనగా ఉన్నది. ఈ ఆందోళనను గురించి ప్రభుత్వము వారి నోటీసుకు కూడ తెచ్చాము. ఈ విషయాన్ని గురించి రైతులకు చాలా అన్యాయము జరుగుతున్నది గనుక ప్రభుత్వము అయినా పన్నును తగ్గించటానికి చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను. తరువాత మా నరసన్నపేట తాలూకాకు సంబంధించే పోలుకలిగం ఫర్కా అని ఉన్నది. అది సముద్రప్రాంతము. సుమారు మూడు, నాలుగు వేల ఎకరముల వరకు సాగు అవుతున్నది కాని ప్రతి సంవత్సరముకూడ అధిక వర్షాలవల్ల నైతేనేమి సముద్రములోని ఉప్పునీరు ప్రవహించడమువల్ల నైతేనేమి, ఏదో ఒక కారణం వల్ల పంట చెడిపోవడము జరుగుతున్నది. ఒక్కొక్క సంవత్సరము వర్షములు బొత్తుగా కురవవు. అప్పుడు పంట పండే ఆశకూడ ఉండదు. ఈ విధముగ పంటలు నష్టపడకుండా అక్కడ లోకల్‌గా ఉన్న తహశ్శీల్దారు, **Revenue Divisional Officer** గార్లు ఒక స్కీమును తయారుచేశారు. ఆ స్కీమును అమలు జరిపితే సుమారు ఒక లక్ష రూపాయిలు ఖర్చు అవుతుంది. ఆ లక్ష ఖర్చుతో, ప్రతి సంవత్సరము పదిలక్షల రూపాయల విలువగల పంట పండించే అవకాశము ఉన్నది. ఆ స్కీము రైతులకు చాలా ఉపయోగకరమైనది గనుక, దానిని త్వరలో అమలుపరచవలసిందిగా కోరుతున్నాను. మా ప్రాంతములో రైతులకు ఏదో ఒక రకమైన ఇబ్బందులు ఉంటూనే ఉన్నవి. వీటినిగురించి ప్రతిసారి శాసన సభ సమావేశములోకూడ మంత్రిగారి దృష్టికి తెస్తూనే ఉన్నాను. మంత్రిగారు గమనించినట్లు లేదు. ఈ సంవత్సరమైన ఆ స్కీమును అమలుపరుస్తారేమోనని ఆశిస్తున్నాను. ఇంతవరకు ప్రభుత్వము ఎట్టి స్కీముకూడ అమలుపరచక పోవడమువల్ల ప్రజలలో చాలా అసంతృప్తి పెరిగిపోయిందని చెప్పవలసి వస్తున్నందుకు చాలా విచారపడుచున్నాను. పూర్వము జమీందార్ల హయములో చెల్లించే 10, 12 రూపాయల శిస్తురేటు ప్రకారము ఈనాడు ప్రభుత్వము జమీందారీలను స్వాధీనము చేసుకున్న తరువాతకూడ, ఏలాంటి అదనపు సౌకర్యాలు లేకపోగా కూడ, ఆ రేటును మూడు నాలుగు రెట్లు పెంచి శిస్తు వసూలు

చేస్తున్నారు. ఎంతశిస్తు చెల్లించవలసినను పంటలు పండుతూ, తగినధరలు ఉంటే, చెల్లించటానికి రైతుకు ఏలాంటి అభ్యంతరము ఉండదు. చెల్లించటానికి కష్ట పడడు. కాని రైతులుచేసే ఆందోళన ఏమిటంటే, నీటిసరఫరా సౌకర్యాలు వేయకుండా ప్రభుత్వం అధికపన్నులువేసి వసూలు చేస్తున్నారని అంటున్నారు. ఇది చేయకపోవడము ఏదో ప్రభుత్వంయొక్క పరిపాలనలోను, Policy లోను లోపము ఉండిఉంటుందని అనుమానము పడుతున్నారు. ప్రభుత్వము నీటి సదుపాయము చేయలేదు. రైతులకు పంటలు పండడములేదు. అప్పులు పెరిగి పోతున్నవి. అవి తీర్చటానికి మార్గము కన్పించలేదు. అలాంటప్పుడు రైతులు అల్లరిచేస్తారంటే చేయరా? అని అడుగుతున్నాను. రైతులకు ప్రభుత్వము అప్పులు ఇస్తున్నది. కాని సామాన్య రైతులకు చేరడములేదు. Influence ఉన్న పెద్దపెద్ద రైతులే తెచ్చుకోగలుగుతున్నారు. ఈ అప్పులు ఇచ్చేది పేద రైతులకా? లేక భాగ్యవంతులైన భూస్వాములకా? ఇది ఎవరికోసం ఇస్తున్నారని అడుగుతున్నాను. ఈ విధముగ జరుగుతూంటే, ప్రభుత్వం మిన్నకుండడం చూస్తే, ప్రజలు ఏమనుకోవాలి? రైతులకు ఏలాంటి సదుపాయాలు ప్రభుత్వం చేయడము లేదని తేలుతున్నది. ఋణబాధవల్ల రైతులు ఎంతఇబ్బంది పడుతున్నారో ప్రభుత్వముగుర్తించినట్లులేదు. 1938 వ సంవత్సరములో పూర్వము మనం ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో ఉన్నప్పుడు Agriculture Debt Relief Act ను Pass చేశారు. అది జరిగి ఇప్పటికి 20 సంవత్సరములకు పైగా అయింది. ఆ యాక్టును అమలుపరచలేదు. రైతులకు ఋణబాధ తప్పుతుందని ఆశించాము. ప్రభుత్వాన్ని హెచ్చరిస్తే, Moratorium Bill ను తెస్తామని చెబుతూ ఉంటారు, కాని అది ఏమీ కనబడదు. కనీసము Moratorium Bill అయినా వస్తే రైతులకు ఋణబాధ తప్పతుందేమోనని ఆశించుకుని కూర్చున్నారు. ఇక ముందైనా ప్రభుత్వము శ్రద్ధ తీసుకుంటుందని అనుకుంటాను. ప్రభుత్వము వారు Land Reforms తెస్తున్నామని బిల్లును తయారు చేస్తున్నట్లుగా తెలుస్తున్నది. ఆదాయముకు సీలింగును ఏర్పాటు చేస్తారని తెలుస్తున్నది. సీలింగుకు పైబడే భూమిని ప్రభుత్వానికి surrender చేసేటట్లుగా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. యాభై ఎకరములు ఉన్న భూస్వామి ఏ పదివేలో ఋణములుచేసి ఉంటే, అతను భూమిని ప్రభుత్వానికి surrender చేసేటప్పుడు ఆ అప్పు తీర్చడమనేది ఎట్లా చేయబోతారని అడుగుతున్నాను. భూమిని surrender చేసేముందు రైతుకు ఏలాంటి అప్పు లేకుండా చేయడము అవసరము. కొద్దో గొప్పో ఉన్నప్పటికినీ తీర్చుకోగల పరిస్థితిలో ఉండాలని నా అభిప్రాయము. ఆ రైతు పిల్లలకు చదువు చెప్పించుకునే పరిస్థితి ఉండాలని అంటున్నాము, కాబట్టి Land Reforms Bill ద్వారా ఆదాయమునకు సీలింగు ఏర్పాటు చేసే సందర్భములో రుణవిముక్తులను చేయుటానికికూడ ఒక బిల్లును

తప్పకుండా తేవాలని మనవి చేస్తున్నాను. 1958-1959 సంవత్సరములలో శ్రీకాకుళం జిల్లాలోని మా నరసన్నపేట తాలూకాలో వర్షములులేక పంటలు నష్టపడి పోయినందువల్ల రైతులకు రెమిషన్ ఇచ్చారు. కాని రెమిషన్ ఇచ్చినంత మాత్రముచేత రైతులకు relief కనబడలేదు, ఆ తాలూకా famine area గా declare చేసి అక్కడ వెంటనే ఇకముందు famine రాకుండా అభివృద్ధి కార్యక్రమాలు, నీటి సదుపాయాలు చేయవలసిందిగా కోరుతున్నాను. ఆ విధముగ చేస్తేతప్ప రైతులకు బాధలు తప్పవు. తరువాత Small Savings అనేది ఒక స్కీమును తెచ్చి ప్రభుత్వము అమలు జరుపుతున్నారు. ఈ స్కీము ద్వారా సామాన్య పేదరైతులనే ప్రభుత్వాధికార్లు ఎక్కువగ బాధస్తున్నారు. పేదవాళ్ళని Certificates ఇవ్వమని, Date of birth extract కోసమని, ఇలాంటి అవసరముల కోసము పేదరైతులు అధికార్ల వద్దకు పోతే, వాళ్ళచేత 25 రూపాయలకు తక్కువ లేకుండా N. S Certificates ను బలవంతముచేసి కొనిపిస్తున్నారు. ఆ విధముగ కొంటేగాని, వాళ్ళకు Poverty Certificates వగైరాలు ఇవ్వడములేదు. ప్రభుత్వాధికార్లు N. S. Certificates ను అమ్మినట్లు లెక్కలు చూపించటానికి పేదవాళ్ళను బాధిస్తున్నారు. అలాంటి విధానమును అవలంబించకుండా ప్రభుత్వము క్రింది అధికార్లకు Instructions ఇవ్వమని కోరుతున్నాను. ఆ విధముగా చేస్తే పేదవాళ్ళకు కొంతవరకు Relief కలుగజేసినట్లు అవుతుంది, ధనవంతులవద్దనుంచి భూస్వాముల వద్దనుంచి ఎక్కువ సొమ్మును సేకరించాలిగాని పేదవాళ్ళను అన్యాయము చేయుట మంచిదికాదు అని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

**శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :** అధ్యక్షా, అప్రోప్రియేషన్ బిల్లును, సహజముగా బలపరుస్తున్నాను. ఈ నెలంతా చాల ఓపికగా చర్చను కొనసాగించిన అధ్యక్షులకు థాంక్సు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : దానికి తరువాత వద్దాం.

**శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :** అది నా తరఫునలెండి. తరువాత, స్టాఫ్‌కు, ప్రెస్‌కు థాంక్సు.

ఇంక ముఖ్యమైన విషయాలకు వస్తాను. వెనుకబడిన దేశాలలో భారత దేశం ఒకటి. ఇతర దేశాలు పెద్దపెద్ద మొత్తాలు మనకు యిచ్చినట్లు చెబుతుంటారు గాని, నిజానికి పర్ కాపిటా 0.60 డాలర్లకంటే ఎక్కువ యిచ్చినవారెవరూ లేరు. అందువలన దానినిగురించి పెద్దగా చెప్పుకోవలసిన అవసరం లేదు.

ఈ సమయంలో మన కేంద్ర ప్రభుత్వమును ఒక విషయం అడగవలసి వుంది. ఇంతవరకు సెంట్రల్ ఎక్సయిజ్‌లో మనకు ఒక భాగంవుంది. ఆభాగాన్ని ఆరు పద్దులక్రింద 25 శాతం ప్రకారం ఇస్తున్నారు. నేను మనవిచేసేదేమంటే అన్ని మొత్తాలను కలిపి కేంద్రం రాష్ట్రాలకు 60 శాతం అయినా సెంట్రల్ ఎక్సయిజ్ నుండి ఆదాయం ఇవ్వకపోతే రాష్ట్రాలు ప్లానును సక్రమంగా అమలు చేయడం కష్టతరమవుతుంది. ఇది చాలా ముఖ్యమైన విషయం

ఆతరువాత మూడవ పంచవర్ష ప్రణాళిక విషయంలో చెప్పారు. **Administrative** గా చాలామార్పులు చేయవలసియున్నది. పెద్దపెద్ద మొత్తాలను మనం ఖర్చు పెడుతున్నామని చెప్పుతున్నారు. కాని **administrative** గా మనం ఏమేమి మార్పులు చేసుకోవాలో, ఇక **Third Five Year Plan** జరుగబోతుంది గనుక, అదంతా ఇప్పటినుంచే చేసుకోవాలి. **Administrative Committee** వేస్తామన్నారు. అదివేసి ఈ సంవత్సరంలోగానే చాలా జయప్రదంగా ఉండేటటువంటి కొత్త పద్ధతులు ఆలోచించవలసిన అవసరం ఉన్నది. అది **Plan programme** లో ఉన్నదంటె, **preparation** అనేది **plan** లో తోసేదిగాదు. దానికిముందే కావాలని మనవి చేస్తున్నాను. తరువాత **Departments** లో చాలా **re-organise** చేయవలసిన అవసరం ఉన్నది. అదంతా చెప్పాలంటె **time** లేదు. కాని ఇప్పుడు ఉన్నటువంటి **Departments** అన్నీకూడా ఒకదాంట్లో ఒకటి కలగాపులగంగా ఉంటున్నాయి. అట్లా కాకుండా వాటిని విభజన చేయవలసిన అవసరం ఉన్నది. తరువాత ఇంకొక విషయంమాత్రం చెప్పి ముగిస్తున్నాను. **Third Five Year Plan** కు మనం వచ్చేటప్పటికల్లా, ప్రజలలో ఒక నూతన ఉత్సాహాన్ని, చైతన్యాన్ని కలిగించవలసిన అవసరమున్నది కాబట్టి, ఈ సంవత్సరంలోగా, ఒక **imagination** తోటి మనం **Third Five Year Plan** లో ఏమేమి అమలు జరుపుతున్నామో వాటిని **clear** గా ప్రచారం చేయవలెను. ఇదివరకు ఈప్రచారం బస్తీలలో అమలు జరుగుతున్నది. అంతేకాకుండా గ్రామసీమలలోకూడా ప్రచారం చేయవలసిన అవసరం ఉన్నది. ఎందువల్లనంటె ప్రజల **participation** మూడవ పంచవర్ష ప్రణాళిక లో లేకపోయినట్లయితే, అది అమలు జరగదేమోనని నాకు భయంగా ఉన్నది. ఇదివరకు కూడా, క్రిందటిసంవత్సరంలో ప్రజా **participation** వల్ల మన **plan** లోకి 6 కోట్లు రూపాయలు వచ్చింది. అది చాలా అభినందించదగిన విషయం. దాంట్లో ఎవరికీ అభిప్రాయ భేదాలు లేవు. ఏ పార్టీవారికీ లేవు. మన ఆంధ్ర అభ్యుదయానికి అందరు కలిసి పనిచేయాలి. మనం పెద్ద **plan** వేసుకొందాము. ఆ **plan** కు కావలసిన పద్ధతులలో ప్రజల దగ్గరకు వెళ్ళి, మనం ఇదివరకు ఎట్లైతే జాతీయోద్యమంలో స్వరాజ్యం కొరకు వాదించామో, అట్లాగే **socialism** గురించి, **plan** గురించి ప్రతి గ్రామానిక

వెళ్లి ప్రచారం చేసేటట్లు తగిన ఏర్పాట్లు చేయాలని, అందులో అసెంబ్లీ మెంబర్లు తక్కిన ప్రజలు కూడ పాల్గొనేటట్లు అవకాశం కల్పించాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు నమస్కారములు చెపుతూ ముగిస్తున్నాను.

శ్రీ ఎస్. కె. వి. క్రిష్ణావతారం (తాడేపల్లిగూడెం - జనరల్). అధ్యక్షా, **Administration of Criminal & Civil Justice** కు సంబంధించినంత వరకు ఒక **slogan** ప్రవేశ పెడదామని అనుకొన్నాను. అది ప్రతి తాలూకాకు ఒక **Munsiff Magistrate's Court** ఉండాలనేది. దానికి ఒక పథకం కూడా తయారు చేశాను. ప్రతి తాలూకాకు ఒక **Munsiff Magistrate Court** ను **establish** చేసి **administration of justice** లో కూడా అధికార వికేంద్రీకరణ సిద్ధాంతాన్ని అమలు జరపాలని కోరుతున్నాను. దానికి ఎక్కువ **commitment** కూడా అవసరంలేదు. మునుపటి అంత ఖర్చు కూడా కాదు అని నిరూపించేందుకు ఒక **scheme** ను **Law Minister** గారికి ఇస్తున్నాను. దానిని వారు **examine** చేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : గౌరవసభ్యులు ఒక **resolution** ఇస్తే బాగుంటుంది. దాంట్లో 5, 6 సంతకాలు చేయించి పంపిస్తే అది తప్పకుండా **ballot** లో వస్తుంది. అప్పుడది చర్చించుకోవచ్చు.

శ్రీ ఎస్. కె. వి. క్రిష్ణావతారం : అట్లే చేస్తాను.

శ్రీ బి. యెల్లారెడ్డి : ఇప్పుడు తెలంగాణాలో ఆ పద్ధతి అమలులోఉన్నది. తాలూకా కొక కోర్టు ఉన్నది. దాన్నే ఆంధ్రకు కూడా వర్తింప చేయవచ్చు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు యల్లారెడ్డి, చెంగల్రాయ నాయుడు, జగన్నాథం, పోతరాజు, శేషాద్రి, గోపాలకృష్ణయ్య, క్రిష్ణావతారంగారు చాలావిషయాలు చెప్పారు. సహజంగా మన బడ్జెటు చర్చలలో అయితేనేమి, **individual demands** లో అయితేనేమి, లేకపోతే **"Legislature, Ministers"** గురించిన దానిలో అయితేనేమి, చాలా **discuss** చేసి **Supplementary Demands** లో కూడా చాలా విషయాలు చెప్పారు. ముఖ్యంగా యల్లారెడ్డిగారు సీలింగ్సు బిల్లు విషయం గురించి **papers** లో పడుతున్నటువంటి వార్తలను ఆధారంచేసుకొని చెప్పారు. కాని నేను ఇక్కడ వాటన్నింటికి సమాధానం చెప్పడం అంత మంచిదికాదేమో, ఎందుకంటె సీలింగ్సును మనం అన్నిరాష్ట్రాలకంటె ముందే ఈ శాసనసభలో ప్రవేశపెట్టాము. తరువాత **Select Committee** ని వేసుకొన్నాము. **Select Committee** సభ్యులయొక్క కోరికపైన రాష్ట్రం మొత్తంపైన **tour** చేసి ఆయాచోట్ల వచ్చినటువంటి ప్రతినిధుల యొక్క సాక్ష్యాలుకూడా సేకరించారు

మరి, ఈ సందర్భములో అనేకమందికి అనేకమైనటువంటి అభిప్రాయాలుకూడా ఉండడం సహజమే. కాని ఏదో ఎవరినో మోసంచేద్దాంఅనిగాని లేక ఈ సీలింగ్సు బిల్లు పెట్టి నిర్ధారం చేస్తామనే అభిప్రాయముతో ఎవరు ఉండకూడదని మనవి చేస్తున్నాను. ఇది చాలా సమస్యలతో కూడినటువంటిది. ఈ land reforms bill సామాన్యమైనటువంటిది కాదు. అందులో అనేక విషయాలు ఉన్నాయి. ఒక సీలింగేకాదు. అనేక విషయాలు ఉన్నాయి. ఒకరాష్ట్రముయొక్క పరిస్థితుల దృష్ట్యా మనం ఆలోచించుకోవాలి. Select Committee యొక్క సిఫార్సులు రావాలి. ఈ శాసనసభలో అదంతా దీర్ఘంగా చర్చించాలి. దాని తరువాత నిర్ణయానికి రావలసియుంటుంది. ఏమైనప్పటికి మనం ఒకటి జ్ఞాపకం పెట్టుకోవాలి. ఏదో ఇది ప్రభుత్వము ఆస్తికాదు. పంచిపెట్టేది ప్రజల ఆస్తినే. మనం కొంత limit పెట్టి కడమది సేకరిస్తాము అనేది ప్రాదమికంగా మనస్సులో పెట్టుకోవాలి. అందుకని, మనకు ఉన్నటువంటి పరిస్థితులలో ఇదివరకు తెలంగాణాలో ఉన్నటువంటి చట్టము ఇదివరకు మనశాసనసభలో ప్రవేశపెట్టినటువంటి చట్టము; ఇవన్నీ దృష్టిలోపెట్టుకొని సేకరించినటువంటి సాక్ష్యాన్ని మరి ఇక్కడ చెప్పేటటువంటి అభిప్రాయములు, మన పరిస్థితులు అన్నీకూడ దృష్టిలో పెట్టుకొని చేసుకోవలసిందేతప్ప ఇప్పుడు ఏ ఊహాలు ఉన్నా, ఏ అభిప్రాయాలు ఉన్నా, అవి వ్యక్తిగతంగా ఉండవచ్చు. అవి ఒకపార్టీనిర్ణయమని చెప్పడానికి ఆస్కారంలేదు ఈరోజువరకు కూడాను. కాంగ్రెస్ పార్టీవారు ఇదమిద్ధమని నిర్ణయం చేయలేదు. అనేకమైన అభిప్రాయాలు ఉంటే ఉంటాయి. Select Committee లో గాని, పార్టీలోగాని అనేకమంది, అనేకవిషయాలు, అనేక అభిప్రాయాలు వెలిబుచ్చవచ్చు. ముఖ్యంగా ఈ సీలింగ్సు బిల్లు విషయంలో land relations విషయంలో ఈ ప్రభుత్వము కూడా పట్టుదలతో ఉన్నదని అందరికి తెలుసు. కనుక మన అందరికి ఉపయోగమైన ఆచరణ యోగ్యమైన బిల్లును తీసుకురావడానికి మనం ఆలోచన చెయ్యాలి. సరే Tenancy Bill విషయం చెప్పారు. Right of resumption కు మళ్ళీ ఏదో ఎక్కువ అవకాశం ఇస్తున్నారు అనేటటువంటి మాటకూడ చెప్పారు. అదికూడ దాంట్లో ఒకభాగమైనటువంటిదే. ఈ Tenancy lagislation వస్తూ ఉన్నదని తమకుతెలుసు. ఈవిషయం దాంట్లోచర్చిస్తే బాగుంటుంది. నేను off-hand గా చెప్పడం అంత భావ్యంకాదు. Right of resumption also is a very important aspect of Tenancy legislation. కనుక ఇటువంటి ప్రాథమికమైన విషయాలపైన నేను ఏదో ఈ Apropriation Bill సందర్భంలో నేను ఇదమిద్ధమని చెప్పడం అంత మంచిదికాదని మనవి చేస్తున్నాను. సరే, surcharge విషయంలో జహీరాబాద్, నర్సాపురం ప్రాంతాల గురించి చెప్పారు. నర్సాపురం నియోజకవర్గంనుంచి వచ్చినటువంటి గంటం వీరయ్య

గారుకూడా చెప్పారు. మేము ఒక order వేశామని, దాంట్లో కొన్ని చిక్కులు ఉన్నాయని చెప్పారు. నేను మళ్ళీ ఆ విషయాన్నిగురించి రివిన్యూమంత్రిగారితో చెప్పుతాను. నేనుకూడా ఆవిషయంలో ఏమి చేయాలో పరిశీలనచేస్తాను. తరువాత చెంగల్‌రాయ నాయుడుగారు పటాస్కర్ Award విషయం చెప్పారు. అది అయిపోయినటువంటి కార్యక్రమం. అది రేపు మొదటితారీకున వస్తున్నది. మనకు అన్యాయం జరిగిఉంటే ఉండవచ్చు. నిజంగా మన ఆంధ్ర రాష్ట్రం నలు మూలల చూచుకొంటె, కోలారు పోయింది, హోసూరు పోయింది. బర్హాంపురం పోయింది, ఇంకా ఏదేదో పోయింది. ఈ విధంగా పోయినటువంటిదే ఎక్కువగా ఉన్నదిగాని వచ్చింది తక్కువగా ఉన్నది. సాధారణంగా ఒక దురభిప్రాయంకూడా ఉన్నది. కేంద్రంలో అయితే నేమి, కొంతమంది పెద్దలలో అయితేనేమి, ఏదో ఆంధ్రరాష్ట్రం ఇప్పటికే పెద్దరాష్ట్రము, వీరందరికి ఏదో Imperialist attitude ఉన్నదనేటటువంటి దురభిప్రాయం ఉన్నది. మనం కోరుతున్నటువంటిది న్యాయమే అయినప్పటికినీ, అటువంటి అభిప్రాయం ఉన్నది. మనం ఇప్పుడు చేయగలిగిందేమీ లేదు. ఏమైనప్పటికీ, పటాస్కర్ Award కు సంబంధించిన కార్యక్రమమును, అధ్యక్షా, తమరు, పెద్దలైనటువంటి రంగారెడ్డిగారు, A. C. సుబ్బారెడ్డిగారు రేపు ఏప్రిల్ మొదటి తారీకున జరుపబోతున్నారు. చాలా సంతోషమైనటువంటి విషయము. చిత్తూరుజిల్లాకు రెమిషన్సు గురించి చెప్పారు. అనంతపురం, కడప, జిల్లాల గురించికూడ చెప్పారు. కలెక్టర్సునుంచి రిపోర్ట్సు రాగానే, ఫలాని కార్యక్రమాలు relief works ఆరంభించాలని, శిస్తువసూళ్ళు వాయిదా వేయాలని, రెమిషన్ యివ్వాలని, అటువంటి సిఫార్సులు రాగానే ఆలస్యం చేయకుండ automatic గా వప్పుకొంటున్నాము. అక్కడి పరిస్థితులు చాల దుర్భరంగా ఉన్నవని రాయలసీమనుంచి వచ్చిన సభ్యులు చెబుతున్నారు. ప్రభుత్వం తగు శ్రద్ధ వహిస్తోంది. మన రెవిన్యూశాఖను చూస్తున్న డిప్యూటీ చీఫ్ మినిస్టరుగారు ఆ ప్రాంతాలలో అయిదారురోజులు పర్యటన చేసి పరిస్థితులు స్వయముగా తెలుసుకుంటే బాగుంటుందనే అభిప్రాయం ఉన్నది. నేను వారికి ఆ సంగతి మనవిచేయాలని అనుకొంటున్నాను.

శ్రీ పోతరాజుగారు విశాఖపట్టణం సంగతి చెప్పారు. శేషాద్రిగారు ఖైరవానితిప్పి సంగతి ఏదో చెప్పారు. మొట్టమొదట రేట్సు దఫాలవారీగా వసూలు చేస్తామన్నది ఇప్పుడు దానికి వ్యతిరేకంగా G. O. వచ్చిందని అన్నారు. ఇదివరకు కూడ ఇదేమాదిరి complaint వచ్చింది. అది విచారణలో ఉన్నది.

శ్రీ జగన్నాథంగారు చెబుతూ పెద్ద ప్రాజెక్టులతోబాటు మైనర్ ఇర్రిగేషన్‌కుకూడ ప్రాధాన్యత యివ్వాలని చెప్పారు. ప్రభుత్వంయొక్క ఆశయంకూడ

అదే. అయితే cloth ను ఒట్టి coat తయారుచేసుకోవాలి. Major Irrigation, Minor Irrigation, Medium Irrigation, ఈ అన్నిరకాల స్కీములవిషయం చూస్తున్నాము. ఈ ప్లాన్ కార్యక్రమాలలో Coordination Meetings లో ముఖ్యంగా ఆలోచిస్తున్నాము. ఏ సెక్టర్‌లో అయినా short falls ఉండి ఖర్చు అవదని anticipate చేసినప్పుడు, సర్‌ప్లస్ కనపడుతున్నప్పుడు ముఖ్యంగా విద్యుచ్ఛక్తికి, మైనర్ ఇర్రిగేషన్‌కు ప్రాధాన్యత యిచ్చి వాటికి ఎక్కువ కేటాయింపులు చేస్తున్నాము. ఏ సెక్టర్‌లో అయినా 10 లక్షలు, 20 లక్షలు ఖర్చు కాదు అంటే అది వెంటనే Rural Electrification కు, Minor Irrigation Works కు యిస్తున్నారు. దానివలన ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది, ప్రజలకూ తృప్తి కలుగుతుంది.

Small Savings విషయంలో వారు దురభిప్రాయపడుతున్నారని అనుకొంటున్నాను. Small Savings అంటే Internal Savings in the Country. దీనిని బాగా అభివృద్ధి చేయాలి. సామాన్య ప్రజలలో పట్టణముల లోనే గాకుండ గ్రామగ్రామాలలో, thrift Savings విషయం ప్రచారంచేసి సదభిప్రాయం కలుగజేయాలి. కష్టమైనాసరే కొంత సేవ చేయాలని, కొంత invest చేయాలని, తద్వారా దేశాభివృద్ధికి, వారి అభివృద్ధికి తోడ్పడాలని ప్రచారం చేయుట చాల అవసరమని అనుకొంటున్నాను. ఈ small savings వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతోంది కాబట్టి coercion అని అనను, గాని moral pressure ఉండవచ్చును, తప్పులేదు. ఈ కార్యక్రమంగత మూడు నాలుగు సంవత్సరాలలో ఎక్కువ చేయలేక పోయినా ఒక standard లో చేస్తున్నాము. మూడు నాలుగు కోట్లు లోపుగా net-savings చేస్తున్నాము. ఇంకా ఎక్కువ చేసుకోవలసిన అవసరం ఉన్నది. గౌరవసభ్యులందరూ యింకా ఎక్కువ ప్రోత్సాహంగా ప్రచారంచేసి యీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నాను. మూడవ ప్రణాళికలో కార్యక్రమాలు ఎక్కువ మన savings మీద ఆధారపడి ఉంటాయి. ఎవరైతే సేవ్‌చేస్తున్నారో, ఎవరైతే invest చేస్తున్నారో వారంతా, రాష్ట్రవ్యాప్తంగా జరిగే డెవలప్‌మెంట్ కార్యక్రమాలలో భాగస్వాములు అనే అభిప్రాయం ప్రజలలో కలుగజేయాలి.

శ్రీ గోపాలకృష్ణయ్యగారు చెబుతూ మూడవ ప్రణాళిక ఆరంభం కాబో తున్నదని, ఇంకొక సంవత్సరంలో ఆ కార్యక్రమాలలో ప్రవేశించబోతున్నా మని, రెండవ ప్రణాళికలో ఖర్చుపెట్టిన దానికంటె రెట్టింపో, 1½ రెట్లో ఖర్చు పెట్టుకోవాలని, దానికి దేశం మొత్తంపై చాల ప్రచారం అవసరమని, పట్టణా లలోనేకాదు, గ్రామాలలో కూడ ఈ కార్యక్రమాలకు ప్రచారం చాల అవసర మని చెప్పారు. వారితో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. ఈ ప్రచారంలో

ఉద్యోగస్థులు కూడ పాల్గొంటూనే ఉన్నారు. **Pamphlets** వేయడం, రేడియో ద్వారా ప్రసారం చేయడం, ఉపన్యాసాలు యివ్వడం, ఉద్యోగస్థులు చేస్తున్నారు. కాని ప్రచారం సందర్భంలో గౌరవసభ్యుల బాధ్యత ఎక్కువ ఉన్నది. ఉద్యోగులు గ్రామాలకు పోయి ప్రచారం చేసేదానికంటె, ప్రజావిశ్వాసాన్ని పొందిన గౌరవసభ్యులు ప్రచారం చేయుటలో ఎక్కువ విలువ ఉంటుంది. వారి మాటలు ప్రజలు ఎక్కువ గౌరవిస్తారు. అందువల్ల మూడవ ప్రణాళిక వచ్చేలోపున మంచి వాతావరణం రాష్ట్రం మొత్తంమైన **create** చేయగలిగితే మన కార్యక్రమాలు సుళువుగా సాగుతాయి, ప్రజలు ఎక్కువ అభిరుచితో పాల్గొంటారని మనవి చేస్తున్నాను. మనమందరం ప్రత్యేక కార్యక్రమం పెట్టుకొని నెలకు ఇన్ని రోజులు అని కేటాయించుకొని వారివారి నియోజకవర్గములో ప్రచారం చేస్తే బాగుంటుంది. **Local sector** లో జిల్లాపరిషత్తులు, పంచాయితీ సమింయు కార్యక్రమాలు తప్పక జయప్రదం కావచ్చును. ఈ కార్యక్రమం మనమితాల తలపెట్టవలసిన అవసరం ఉన్నది.

శ్రీ కృష్ణావతారంగారు చెబుతూ ప్రతితాలూకాకు **Munsif Magistrate Court** పెట్టాలన్నారు. కాని కోర్టు దగ్గరగాఉంటే తగాదాలు ఎక్కువఅవుతాయి ఒకప్రాంతంలో కోర్టుపెట్టితే, ఆప్రాంతంలో కోర్టు పెట్టకముందు వచ్చే తగాదాల కంటె రెట్టింపు అయినవి. మా ఊరిలో పొరపాటున సబ్-కోర్టు పెట్టించాను. అక్కడనుంచి కేంద్రానికిపోయే అప్పీల్సు, పెటిషన్స్, సూట్స్, సబ్‌కోర్టువచ్చిన సంవత్సరానికే రెట్టింపు అయినవి. ఆప్రమాదం ఉన్నది. పంచాయితీల కొరకు తెచ్చే ఇంటిగ్రేటెడ్ బిల్లులో సాధ్యమైనంతవరకు డీసెంట్రలైజ్‌చేసి పంచాయతీ కోర్టును నిర్మాణంచేసి ఎక్కువపవర్సు (**more powers**) యిస్తే గ్రామస్థాయిలో **administration of justice, quick** గా, **speedy** గా **more realistic** గా ఉంటుందని అభిప్రాయంఉన్నది. కౌన్సిల్‌లో ఈ **Magistrate Courts** గురించి ఒకప్రశ్న వేశారు. ఇవి తెలంగాణా ప్రాంతంలో ఉన్నవని, ఆంధ్రప్రాంతానికి **extend** చేస్తారా అని అడిగారు. **Extend** చేసే విషయం ఆలోచించుకొన వచ్చునుగాని, వీటివలన ఖర్చుఎక్కువ అయ్యే పరిస్థితికూడ ఉన్నది. ఇప్పటి మన రాష్ట్రపరిస్థితులలో ఈకోర్టుమీద ఎక్కువఖర్చు భరించవలసిన పరిస్థితి ఏర్పడ కూడదు. ఈ సందర్భంలో నేను ఏమీ నిశ్చయంగా చెప్పలేను. తమరు సలహా యిచ్చినట్లు వారు ఒకస్కీము తయారు చేశారని అన్నారు. అది ఆలోచించి ఖర్చు ఎంతో, లాభంఎంతో, ప్రజలకు సౌకర్యం ఎంతో, చూచి మనం నిర్ణయాలు చేసుకొనవచ్చును.

**శ్రీ బి. ఎల్లారెడ్డి :** వర్షాధారముతో సాగుచేసే భూములకు తరీతిస్తు విధిస్తున్నారు. విధించకుండా చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: నేను దానికి సూటిగా సమాధానం ఇతమిద్ధమని చెప్పలేను. రెవిన్యూమంత్రిగారు చెప్పాలి.

ఇన్నిరోజులుగా చర్చలు చక్కగా జరుపుకొన్నాము. తమకు ముఖ్యంగా ధన్యవాదాలు చెప్పాలి. బడ్జెటుమీద జనరల్ డిస్కషన్, ఇండివిడ్యుయల్ డిమాండ్సుమీద చర్చలు తమరు ఎంతో ఓపికగా ప్రశాంత పరిస్థితులలో కార్యక్రమం జరిపారు. ప్రతిపక్ష సభ్యులుకూడ చాల సహకారం చేశారు. ప్రతిపక్ష నాయకులు, ఇతరులుకూడ, చర్చలు మంచిస్థాయిలో ఏమాత్రం **heat** లేకుండ జరిపినందుకు వారికందరికీ, తమకు ప్రత్యేకంగాను, నమస్కారములు తెలియ పరచుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

*Mr. Speaker:* The question is:

That the Andhra Pradesh Appropriation Bill 1960 be read a first time.

The motion was adopted.

*Sri K. BrahmanandaReddy:* Sir I beg to move that the Andhra Pradesh Appropriation Bill 1960 be read a second time.

*Mr. Speaker:* Motion moved.

(Pause)

*Mr Speaker:* The question is:

That the Andhra Pradesh Appropriation Bill be read a second time.

The motion was adopted.

*Clause 2*

*Mr. Speaker:* Now I put the clauses of the Bill to vote.

The question is:

That Clause 2 do stand part of the Bill.

The motion was adopted.

Clause 2 was added to the Bill.

*Clause 1*

*Mr. Speaker:* The question is:

That Clause I do stand part of the Bill.

The motion was adopted.

Clause 1 was added to the Bill.

*Schedule*

*Mr. Speaker :* The question is :

That the schedule do stand part of the Bill.

The motion was adopted.

The Schedule was added to the Bill.

*Preamble*

*Mr. Speaker :* The question is :

That the preamble do stand part of the Bill.

The motion was adopted.

The preamble was added to the Bill:

*Sri K. Brahmananda Reddy :* Sir, I move that the Andhra Pradesh Appropriation Bill 1960 be read a third time and passed.

*Mr. Speaker :* Motion moved.

(pause)

*Mr. Speaker :* The question is:

That the Andhra Pradesh Appropriation Bill 1960 be read a third time and passed.

The motion was adopted.

*Sri K. Brahmananda Reddy :* I move Sir, that the Andhra Pradesh Appropriation Bill (No. 2) be read a first time.

*Mr. Speaker :* Motion moved.

(pause)

*Mr. Speaker :* The question is :

That the Andhra Pradesh Appropriation (No. 2) Bill 1960 be read a first time.

The motion was adopted.

*Sri K. Brahmananda Reddy :* I move Sir, that the Andhra Pradesh Appropriation Bill (No. 2) be read a second time.

*Mr. Speaker :* Motion moved.

(pause)

*Mr. Speaker :* The question is :

That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1960 be read a second time.

The motion was adopted.

*Mr. Speaker :* Now I put the clauses to the vote of the House.

*Clause 2*

*Mr. Speaker :* The question is :

That Clause 3 do stand part of the Bill.

The motion was adopted.
Clause 2 was added to the Bill.

*Clause 1*

*Mr. Speaker :* The question is :

That Clause I do stand part of the Bill.

The motion was adopted.
Clause 1 was added to the Bill.

*Schedule*

*Mr. Speaker :* The question is :

That the Schedule do stand part of the Bill.

The motion was adopted.
The Schedule was added to the Bill.

*Preamble*

*Mr. Speaker :* The question is :

That the preamble do stand part of the Bill.

The motion was adopted.
The preamble was added to the Bill.

*Sri K. Brahmananda Reddy :* I move Sir, that the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1960 be read a third time and passed.

*Mr. Speaker :* Motion moved.

(Pause)

*Mr. Speaker :* The question is :

That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1960 be read a third time and passed.

The motion was adopted.

## GOVERNMENT RESOLUTION

### *re : Rapid Industrialisation of the State*

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు ఒక ముఖ్యమైన తీర్మానమును గౌరవనీయు లగు పరిశ్రమలమంత్రిగారు ప్రవేశపెడతారు. దానిపై మొదట మినిస్టర్ గారు మాట్లాడుతారు. తరువాత ప్రతిపక్షనాయకులు, మిగతా పార్టీల నాయకులు మాట్లాడతారు. ఇంకా కొందరు మాట్లాడవచ్చును.

శ్రీ ఎస్. కె. వి. కృష్ణావతారం : మంత్రులు ప్రతిపాదించే తీర్మానముపై ఎక్కువగా చర్చజరపకుండా, అందరము ఏకగ్రీవంగా పాస్ చేసి పంపిస్తే, ఇంకా ఎక్కువ డిగ్నిఫయిడ్ గా ఉంటుందేమోనని అభిప్రాయ పడుచున్నాను.

మిస్టర్ స్పీకర్ : తీర్మానముపై కొందరు సభ్యులు మాట్లాడితే బాగుం టుంది. వారి ఉపన్యాసములన్నీ కేంద్రప్రభుత్వానికి పంపించబడతాయి. మనం చేసే ఉపన్యాసాలు డిగ్నిఫయిడ్ గా ఉండాలి. ఈ ప్రభుత్వాన్ని గాని, కేంద్ర ప్రభుత్వాన్ని గాని ఊరికే తిట్టి లాభంలేదు. "మాకు ఈ పరిశ్రమలు కావాలి; మా ప్రాంతంలో ఫలానా పరిస్థితులు పరిశ్రమలకు అనుకూలంగా ఉన్నవి; మాకు ఫలానా పరిశ్రమలు లేకపోతే ఫలానా కష్టాలు, ఇబ్బందులు కలుగు తాయి" అనేవిధంగా మన కోరికలు తెలియజేయవచ్చును. కాబట్టి డిగ్నిటీతో, హుందాతనముతో మనము ఈ తీర్మానముపై డిస్కషన్స్ జరుపుకొందాము. ఇప్పుడు మినిష్టర్ గారు రిజల్యూషన్ మూవ్ చేస్తారు.

**Minister for Industries and Municipal Administration (Sri A.C. Subba Reddy)* : Sir, I beg to move :

I. "That this House, after taking into account :

1. the basic importance of iron and steel for the rapid industrialisation of the State;

2. the present shortage of iron and steel in the State;

3. the plans of the Government of India for increasing the capacity for manufacture of iron and steel in the Third Five Year Plan;

4. the availability in the state of all necessary raw materials for manufacture of iron and steel, like iron ore, coal and limestone,

hereby recommends that the Government of India be requested to set up in the Third Five Year Plan period atleast one unit in this State for the manufacture of iron and steel."

II. Sir I beg to move: "That this House, after taking into account :

1. the present industrial backwardness of the State;
2. the importance of setting up in the State some large industrial units which apart from giving a fillip to industrialisation will also promote the growth of small scale industries of an ancillary nature;
3. the plans of the Government of India to set up several large industrial units in the Third Five Year Plan period;

   hereby recommends that the Government of India be moved to set up as many large industrial units as possible in this State during the Third Five Year Plan period, and in particular, the following units :

   (a) A Low Temprature Carbonisation Plant;

   (b) A Newsprint Plant or paper;

   (c) Marine Desiel Engines Plant;

   (d) A Machine Tools Factory;

   (e) A Heavy Electricals Plant."

*Mr. Speaker :* Motions moved.

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి: అధ్యక్షా, ఐరన్ అండ్ స్టీల్ ప్లాంట్ మనకు మొట్ట మొదటనే రావలసినది అని నా అభిప్రాయము. ఇంతవరకు నాలుగు ప్లాంట్స్ ఓపెన్ చేసినారు. మూడవ ప్లాంట్ ఓపెన్ చేసినపుడుకూడ—మన రాష్ట్రంలో దానిని ఏర్పాటు చేయవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని ప్రార్థించడం జరిగింది. "రాజమండ్రి భద్రాచలం ఏరియాలో చాలా ఐరన్ఓర్ డిపాజిట్స్ ఉన్నవి; అక్కడ కోల్ కూడ దొరుకుతున్నది; అక్కడ ఐరన్ అండ్ స్టీల్ ప్లాంట్ పెట్ట వలసింది" అని 1956 నుండి సెంట్రల్ గవర్నమెంటును ప్రార్థిస్తున్నాం. ఆవిధంగా మనం ప్రార్థించిన తర్వాతకూడ, ఆ మూడవప్లాంట్ వెస్ట్ బెంగాల్ లోని దుర్గాపూర్ లో పెట్టినారు. తర్వాత బీహార్ స్టేట్ లో ఇస్తున్నారు. "మీకు అన్ని రిసోర్సెస్ ఉన్నవి; లొకేషన్ చేయటానికి వీలున్నది" అని చెబుతారే గాని, "మీకు ఒక ప్లాంట్ ఇస్తున్నామని" చెప్పినది ఇంతవరకు లేదు. ఆఖరుకు "మొదట ఇన్వెస్టిగేషన్ చేయండి. ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి ప్లాను తయారు చేయండి; ఫారెన్ఎక్స్చేంజ్ వచ్చిన తర్వాత, డబ్బు ఉన్నతర్వాత, ఐరన్ అండ్ స్టీల్ ప్లాంట్ పెట్టవచును." అని మనం కేంద్రప్రభుత్వానికి వ్రాసినప్పటికీ వారు

"డబ్బు ఉన్నప్పుడే విచారిస్తాము. ఇప్పుడు విచారించము" అని మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఉత్తరం వ్రాయటం జరిగింది. మన రాష్ట్రంలో ఐరన్ ఓర్, కోల్ చాలా దగ్గరదగ్గరగా ఉన్నవి. ఇంత దగ్గరదగ్గరగా ఏ ప్రావెన్స్‌లోను ఐరన్ ఓర్ కోల్ లేదనుకొంటాను, అటువంటప్పుడు మన రాష్ట్రములో ఐరన్ అండ్ స్టీల్ ప్లాంట్ పెట్టటానికి సెంట్రల్ గవర్నమెంట్ ఎందుకు అంగీకరించలేదో నాకు చాలా ఆశ్చర్యంగా ఉన్నది. రాజమండ్రి భద్రాచలం ఏరియాలో ఐరన్ ఓర్ ఉన్నది. కోల్ మైన్స్ కూడ అక్కడ ఉన్నవి కేంద్రప్రభుత్వము భారతదేశంలో ఐరన్ అండ్ స్టీల్ ప్లాంట్ పెట్టదలచుకొన్నప్పుడు, మొట్టమొదటనే ఆంధ్ర దేశంలో యీ భద్రాచలం రాజమండ్రి ఏరియాలో పెట్టవలసి ఉండెను. ఇక్కడకు దగ్గరగా బస్తర్ జిల్లా ఉన్నది ఇంతకుముందు హైదరాబాద్ రాజ్యంలో ఉన్నది. బస్తర్ జిల్లాలో high grade iron deposits చాల ఉన్నాయని తెలుస్తున్నది. ఆ విషయం కూడ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు సెంట్రల్ గవర్నమెంటుకు వ్రాసుకున్నది. 4 plants అయిపోయినాయి. 5వ plant ఏదో పెడతారని paper లో చూస్తున్నాం. అందువల్ల ముందుగా investigation అంతా పూర్తిచేయించితే ఈ దఫా అయినా మనకు రావడానికి వీలుఉంటుంది. స్కీము తయారుచేయకుండాఉంటే ఇంకేదో province లో స్కీము తయారై ఉన్నదని ఈ 5వ plant కూడ అక్కడికే తీసుకుపోవడానికి వీలుఅవుతుంది. కనుక తప్పకుండా investigation చేయవలె. Third five year plan లోనైన యిక్కడ ఒక plant పెట్టవలె! దానినిగురించి ఇప్పటి నుంచే, second five year plan లోనే కావలసిన భోగట్టా అంతా సేకరించి investigation చేయవలెనని మన గవర్నమెంటు 1956 నుంచి యింతవరకు పదేపదే Central Government ను హెచ్చరిస్తూనే ఉన్నది. అడుగకుండా ఉండలేదు. శాసనసభలో resolution తెచ్చి అన్నిపార్టీలు "యిది మాకు కావాలి" అని ఏకకంఠంతో Central Government ను అడిగినప్పుడు తప్పకుండా మనకు ఒక ఫాక్టరీ వస్తుందనే ఆశతో ఈ resolution ను యిక్కడ పెట్టడం జరిగింది. మన ముఖ్యమంత్రిగారుకూడా దీనినిగురించి మొన్ననీమధ్యనే ఢిల్లీలో మాట్లాడారు. Industries గురించి నలుగురుమంత్రులే మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళ. మిగతా Chief Ministers ఎవరు మాట్లాడలేదు. మనం South Zone లో ఉన్నాం. South Zone లో ఉన్న నలుగురు మంత్రులే industries గురించి మాట్లాడింది. కనుక South Zone కు allot అయిన తరువాత "మీరు ఇంకా north న ఉన్నారు" అని చెప్పి ఇంకా South కు తీసుకుపోవాలని ప్రయత్నం చేస్తారేమో! అందువల్ల ముఖ్యమంత్రి గారు ఎప్పుడైనసరే ఢిల్లీకి వెళ్ళినప్పుడు steel plant మనకు రావడానికి

ఎట్లా విలుఅవుతుందో, ఎవరెవరితో మాట్లాడవలెనో వాళ్ళందరితో మాట్లాడి, గట్టిగా వాదించి తీసుకురావలెనని శాసనసభా సభ్యుల తరఫున, ప్రజల తరఫున Chief Minister గారిని మీ ద్వారా request చేస్తున్నాను.

రెండవ రిజొల్యూషన్ : తక్కినవి రావద్దని కాదు. మనకు యివి తప్పకుండా రావలెననే ఉద్దేశ్యంతో 5 industries గురించి చెబుతున్నాను Lwo. temperature Carbonization plant. మనకు సింగరేణి కాలరీస్ ఉన్నాయి, fire wood తక్కువ అయినప్పుడు దీనిని ఉపయోగించితే చాల సులభంగా ఉంటుందని Central Laboratories of Scientific Research వారు చెప్పారు. 1954 వ సంవత్సరంలో Coal Site అనే పేరుతో Scientific Research Laboratories లో చూచి ఇది చాల బాగున్నది. 2 కోట్ల ఖర్చుతో దీనికి plant ఒకటి నిర్మించాలి. రోజుకు అది 1,600 టన్నుల Coal Site ను తయారుచేస్తుందని వాళ్లు 1955 వ సంవత్సరములో ఒక report ఇచ్చినారు ఆ report ను మన గవర్నమెంటు Central Government కు పంపించినారు. Dr. J. C. Gosh, Member of the Planning Commission, President గా ఒక కమిటీని వేశారు. ఆ కమిటీ వారు కూడ యిది చాల మంచిది, తప్పకుండా చేయవలెనని 1958 వ సంవత్సరములో report పంపించినారు. Central Government దానిని గురించి యింతవరకు ఏమి తీర్మానం చేయలేదు.

"The Government of India are fully seized of all aspects of the scheme. They would like to take suitable steps when the circumstances would permit and at that time the State Government will also be informed."

Suitable time లో, Provincial Government కు inform చేస్తాము. ప్రయత్నం చేయవలసిందని అప్పుడు ఒక ఉత్తరువు వచ్చినది. Central Government కూడ కొంత share తీసుకుంటుంది. Coal mine ను develop చేస్తున్నాం. దానితోపాటు దీనిని కూడ చేయవలసిందని 1960 జనవరిలో ఒక ఉత్తరువు వచ్చినది. సరేనని proposals తీసుకొని పేయబోతుంటే "further action in the matter may be suspended" అని latest గా ఒక ఉత్తరువు వచ్చింది. Coal mine ను enlarge చేసేటప్పుడు తప్పకుండా దీనిని కూడా తీసుకుంటాము. ఈ ఫ్యాక్టరీని పెడతాము అని జనవరిలో చెప్పినందున మనం ఏదో దానిని గురించి ప్రయత్నం చేసుకుంటూ ఉంటామేమోనని ఆలోచించి ప్రస్తుతం దానిని నిలపండి అని ఉత్తరువు యిచ్చారు. ఈ రెండు industries మీకు యిచ్చాము. ఈ Public Sector లో నుంచిగాని, Central Government

Fund లో నుంచిగాని మీ రాష్ట్రంలో రెండు industries పెడుతున్నాం అని చెబితే సంతోషంగా ఉంటుంది, ఉత్సాహంగా ఉంటుంది. 1956 వ సంవత్సరం నుంచి ప్రతి industry గురించి Central Government కు వ్రాయడం, వారు ఆలోచిస్తున్నాం, మీ ఆలోచన చాల బాగుంది, funds వచ్చినప్పుడు చూద్దాం అని చెప్పడం, funds వచ్చినప్పుడు యింకేదో province కు బీహారుకో, బెంగాల్ కో, బాంబేకో, మైసూరుకో, మద్రాసుకో యివ్వడం జరుగుతున్నది. Funds వచ్చినప్పుడు మనం తెలుసుకుని మనంపోయి అక్కడ వుంటాలు పడా లని వారి ఉద్దేశ్యమేమో. ఏదైన ఒక స్కీము వచ్చినప్పుడు గవర్నమెంటు representatives అందరినీ పిలిచి ఏరాష్ట్రంలో పెడితే బాగా పనిచేస్తుందో ఆలోచించకుండా iron factory మాదిరి iron ore లేనిచోట్ల ఎక్కడో పెట్టడం జరుగుతున్నది, ఎక్కడో 100 మైళ్ళ దూరంనుంచి iron ore తీసుకు వచ్చి అక్కడ పనిచేస్తున్నారేగాని మన ఆంధ్ర ప్రదేశ్ లో కావలసినంత raw materil ఉన్నా మన ముఖం ఎవరూ చూడటంలేదు. అందువలన Central Government ను ఖచ్చితంగా మాకు యిచ్చితీరవలెనని అడగవలెనని ముఖ్య మంత్రిగారికి అసెంబ్లీ తరపున, ప్రజల తరపున వకాల్తా యిస్తున్నామని చెప్ప డానికి నేను సిద్ధంగా ఉన్నాను. వారు ఏమి చేసినప్పటికీ వారి వెనుకనే ఉన్నా మనికూడ ప్రజలు, అసెంబ్లీ, opposition వారు కూడ చెపుతారనుకుంటాను. కాంగ్రెసు పార్టీ తరఫునుంచి నేను చెప్పగలను. Industries గురించి ఏ step తీసుకోడానికైనా సరే సిద్ధంగా ఉన్నామని మీ ద్వారా ముఖ్య మంత్రిగారికి చెబుతున్నాను. Newsprint or paper. News print plantకు సంబంధించి బేగాస్ నుంచి తయారు చేయవలెనని అనుకున్నాం. అదికూడ Central Government వారు ఒప్పుకున్నారు. 10 tons జర్మనీకి పంపించి నాము. 10 tons జపానుకు పంపించినాము. అది ఏమి అవుతుంది. దానితో చేయవచ్చునా, news print బాగా వస్తుందా అనే విషయం గురించి యింత వరకు report ఏమీ రాలేదు. Report రాకపోయినా paper తయారు అవుతున్నదని మాత్రం తెలుసు. మైసూరులో ఒక కంపెనీ start చేసినది. వచ్చే సంవత్సరానికి production వస్తుందేమో, ఆ కంపెనీ హైదరాబాదుకు వచ్చి మేము factory పెడతాము. బేగాస్ తో Private sector లో start చేసుకుంటాము. సహాయం చేయండి అని అడిగినప్పుడు మనమే Central Government ను ప్రాధేయపడి గవర్నమెంటు తరఫునే పెట్టుకుందామని మన గవర్నమెంటువారు ఉద్దేశ్యపడినట్లు ఉన్నది. ఏదైన ఒక industry ని గురించి decision తీసుకోకుండా ఆలోచిస్తూ ఉండబట్టే industries రావడం లేదేమోనని నాకు అనుమానంగా ఉన్నది. వెంటనే ఒక decision తీసుకోవాలి. ఆ decision తీసుకోకుండా ఉండబట్టే మనకు industries రాకుండా వెనక్కు

పోతున్నారేమో! ఇక్కడ ఈ బేగాస్ గురించి రెండుమూడు సంవత్సరాలకు ముందు Private Company యిక్కడికి వచ్చి try చేసి వీలుగాక మైసూరుపోయి ఈ సంవత్సరంలోనో, వచ్చే సంవత్సరం మార్చి ఫస్టు లోపలనో production start చేస్తున్నారు. Newsprint plant ను గురించి మేము try చేస్తున్నాం. నాకు తెలిసినంతవరకు చేయవచ్చునని జర్మన్ expert చెప్పినట్లుకూడ తెలుస్తున్నది. ఆఖరికి యిది పెట్టవచ్చేటప్పటికి అక్కరలేదు అంటారేమోనని నాకు భయంగా ఉన్నది. 1956 వ సంవత్సరంనుంచి ప industry ని start చేస్తున్నారని తెలిసినా ఆ industry ని గురించి మనవాళ్ళు ప్రయత్నం చేస్తూనే ఉన్నారు.

1956 వ సంవత్సరం నుంచీ ఈ పరిశ్రమల ఏర్పాటుకుగాను ప్రయత్నిస్తూనే ఉన్నాము. కాని ఫలితము సుముఖంగా లేదు. శాంక్షన్ చేయవలసిన తరుణంలో డబ్బు లేదనిగాని, ఇంకేదో ప్రోవెన్సుకు ఇచ్చాము, వచ్చే దఫా చూస్తాము అనిగాని సమాధానాలు వస్తున్నాయి. స్టీల్ ప్లాంటు గురించి మన వాళ్ళు మొదటినుంచీ ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. మూడవ ప్లాంట్ ఇవ్వమన్నారు. కాని అది రాలేదు. అదేవిధంగా నాల్గవది, ఐదవది కూడా ఎంత ప్రయత్నం చేసినప్పటికి మనకు రాలేదు. అట్టిదేదైనా వస్తుందో, రాదో అనే సందేహం ఉన్నది. ఆఖరుకు మన ఆంధ్రప్రదేశ్‌లో ఏదైనా పరిశ్రమ ఏర్పడుతుందో, లేదో అని అనుమానించే స్థితిలో పడ్డాము. ప్రయివేట్ వ్యక్తుల కొలోబరేషన్ తీసుకొని పరిశ్రమలు స్థాపించవలెనన్నప్పటికీ కేంద్రప్రభుత్వం ఒప్పుకోనవలసి ఉన్నది. మన ముఖ్యమంత్రిగారు పరిశ్రమలను మన ప్రదేశ్‌లో ఏర్పాటుచేసే విషయంలో గట్టిగా ప్రయత్నం చేసి కేంద్రప్రభుత్వంవారిని ఒప్పించగలరని నేను ఆశిస్తున్నాను.

మెరైన్ డీసెల్ ఇంజన్ ఫ్యాక్టరీ విషయంలో కూడా 1956 వ సంవత్సరము నుంచీ ప్రభుత్వంవారు ప్రయత్నము చేస్తూనే ఉన్నారు. 1956 లో Union Minister for Production హైదరాబాదుకు వచ్చినప్పుడు ఇష్టాగోష్టిలో పై ఫ్యాక్టరీ విశాఖపట్నంలో ఏర్పాటు చేయబోతున్నట్లు గవర్నర్ గారితో చెప్పినారట. తరువాత ఆ గవర్నర్‌గారు మంత్రులకు చెప్పగానే మంత్రులు కేంద్రప్రభుత్వంతో ఉత్తరప్రత్యుత్తరాలు జరపడము మొదలు పెట్టారు. అయితే దానికి కేంద్రప్రభుత్వంవారు "ఈ ఫ్యాక్టరీని ఎక్కడ పెట్టవలెననే విషయము విచారిస్తున్నాము. ఇంకా నిర్ధారణ కాలేదు" అన్నారు. ఎంతో ప్రయత్నం చేసిన తరువాత వచ్చిన సమాధానమిది. కేంద్రప్రభుత్వ మంత్రిగారు గవర్నర్‌గారితో చెప్పినదానికి కాగితంమీద మనకువచ్చిన జవాబుకు కొంత వ్యత్యాసము కనపడుతోంది. ఈ ఫ్యాక్టరీ ఏ రాష్ట్రంలో పెట్టాలో

అందుకు ఎంత డబ్బు కావాలో ఆలోచిస్తున్నామని మనకు జవాబు వచ్చినందు వల్ల కొంత నిరుత్సాహం కలిగినమాట వాస్తవం. కేంద్రప్రభుత్వంవారు ఏయే పరిశ్రమలను ఎక్కడెక్కడ ఏర్పాటు చేస్తున్నారో ఇదిమిద్దంగా తెలుసుకోవడం కష్టంగా వుంది. ఢిల్లీలో వుండే మంత్రులకు సెక్రటరీలకు మాత్రమే తెలియ వచ్చు. అప్పటికి మనప్రభుత్వం తరఫున ఒక లయజాన్ ఆఫీసరును ఏర్పాటుచేసి అన్ని విషయాలు తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. మనరాష్ట్రంలో కూడా కొన్ని ముఖ్య పరిశ్రమలను ఏర్పాటు చేయటానికి కేంద్రప్రభుత్వము వారిని మన ముఖ్యమంత్రిగారు ఒప్పిస్తారని నా విశ్వాసము. డీసెల్ ఇంజన్ ఫ్యాక్టరీ విషయంలో కేంద్రప్రభుత్వ మంత్రిగారు విశాఖపట్నంలో ఏర్పాటు చేసే ఉద్దేశ్యం వున్నదని చెప్పినప్పటికీ కూడ ఇంతవరకు మనకది రాలేదు. డీసెల్ ఇంజన్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి విశాఖపట్టం ఎంతో తగివుంది. అక్కడ నౌకా నిర్మాణకేంద్రం వున్నది. నౌకలకు కావలసిన డీసెల్ ఇంజనులను తయారుచేయుటకు ఒక ఫ్యాక్టరీని విశాఖపట్నంలో స్థాపించవలెననేడి మన కోరిక న్యాయమైనదే. ఈ కోరికను కేంద్రప్రభుత్వంవారు తప్పక మన్నిస్తారనే ఆశిద్దాం. మన ముఖ్యమంత్రిగారు యీ ఫ్యాక్టరీ విషయంలో కేంద్రప్రభుత్వం వారితో గట్టిగా వాదించి అంగీకరింపచేస్తారని నేను నమ్ముతున్నాను.

మెషీన్‌టూల్స్ ఫ్యాక్టరి, హెవీ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంటు ఫ్యాక్టరి మొదలైన పరిశ్రమల నిర్మాణమునకు గాను 1956 వ సంవత్సరంనుంచీ మన వారు ప్రయత్నం చేస్తూనే వున్నారు. తడవతడవకు కేంద్రప్రభుత్వము వారికి వ్రాస్తూనే వున్నారు. కాని ఇంతవరకు తగిన సమాధానం రాలేదు. ఈ ఫ్యాక్టరీని ఎక్కడపెట్టేదీ ఇంకా తేల్చి చెప్పలేదు. ఎన్నో పర్యాయాలు మనం వ్రాశాం. కాని ఇదమిద్దంగా మన ఆంధ్రప్రదేశ్‌లో వాటిని ఏర్పాటు చేయనున్నట్లు జవాబు రాలేదు. మనం ఎన్నోపర్యాయాలు పరిశ్రమల గురించి వ్రాసిన తరు వాత బహుశా వారు విసిగిపోయినపుడు అనుకుంటాను. "దీనిని గురించి ఆలో చిస్తున్నాం, ఆర్థిక వివరాలు తెలుసుకోవలసివుంది, ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు, కొన్ని వివరాలు పరిశీలించి ఆర్థికంగా వీలుపడుతుంది అని ఎంచినపుడు జవాబు వ్రాస్తాం" అని వ్రాస్తూ వుంటారు. ఇటువంటి జవాబులవల్ల మనకు హెచ్చులాభం చేకూరదు. కేంద్రప్రభుత్వంవారు మన ఆంధ్రప్రదేశ్ పట్ల కనికరం చూపి మన రాష్ట్రప్రజలు పారిశ్రామికంగా అభివృద్ధిచెంది హెచ్చు వరుంబడి ఆర్జించగలస్థితిలో వుండుటకు దోహదమిస్తారని ఆశిస్తున్నాను.

హెవీ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయుటకు గాను 1956 నుంచీ ప్రయత్నం జరుగుతూనే వున్నది. అటు విశాఖపట్టణంలో గాని ఇటు రామగుండంలోగాని ఆపరిశ్రమలు నెలకొల్పమని మనం వ్రాస్తూనే

వున్నాం. ఇట్టి పరిశ్రమకు కావలసిన విద్యుచ్ఛక్తి సాధక సంపత్తి విశాఖపట్టణం రామగుండం ప్రాంతాలలో వున్నాయి. అయినప్పటికీ ఆపరిశ్రమ మనకు రాలేదు. కడకది భోపాల్‌కు ఇవ్వడంజరిగింది, భోపాల్‌కు ఇచ్చినందుకు నేను విచారించను. కానీ మన రాష్ట్రానికి రాలేదే అని విచారంమాత్రం నాకు వుంది. విశాలమైన భారతదేశంలో ప్రతిరాష్ట్రం విద్యుచ్ఛక్తిని మిక్కుటంగా ఉత్పత్తి చేయుస్తున్నది. ఈ సమయంలో, హెవీ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్ ప్రతిరాష్ట్రం లోనూ అవసరమే. ఎన్ని ఫ్యాక్టరీలు పెట్టినప్పటికీ మనదేశంలోని అవసరాలకు సరిపడునట్లుగా ఉత్పత్తిని వెంటనే సాధించలేవు. 20-25 సంవత్సరములవరకు మనం ఇతర దేశములనుంచి విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి సరఫరాకు కావలసిన పరికరములను దిగుమతి చేసుకోవలసి వుంటుంది. అందుచేత ప్రతిరాష్ట్రంలో హెవీ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ తయారు చేయుటకుగాను ఫ్యాక్టరీలను ఏర్పాటుచేయడం అత్యావశ్యకమని మనవి చేస్తున్నాను. మనరాష్ట్రం వ్యవసాయిక రాష్ట్రంగా మాత్రమే ఉన్నందువల్ల ప్రజల జీవనస్థాయి పెరుగదు. "మీరు వ్యవసాయికులగానే వుండండి, తక్కిన రాష్ట్రాలవారు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతారు" అని ఎవరూ అనరనుకుంటాను. మన రాష్ట్రప్రజలకు వరుంబడి అధికమైనప్పుడే మనం ఇతరులతోపాటు ముందడుగు వేయగలం. మనరాష్ట్రం వ్యవసాయక రాష్ట్రంగా మాత్రమే వున్నందువల్ల మన కార్మికులకు రోజుకు రూపాయి కూలిమాత్రమే యివ్వగలుగుతాం. పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన రాష్ట్రాలలో కార్మికులకు రోజుకు 5 రూపాయలవరకు వేతనం లభిస్తుంది. మనప్రజల ఆదాయంకూడా ఇతర రాష్ట్రాలవారి స్థాయికి పెరిగినప్పుడే మన రాష్ట్రంకూడా ఇతర రాష్ట్రాలతోపాటు అభివృద్ధి చెందడానికి అవకాశముంటుంది. ఆంధ్రప్రదేశం భారతదేశానికి ధాన్యాగారం వంటిదే. అయితే కేవలం ఆహారధాన్యాలను మాత్రమే పండిస్తూ వుండమనడం మంచిది కాదు. మనం "ఆహారధాన్యాలను పంపము" అన్నట్లయితే దేశంఅంతా వణికిపోయే పరిస్థితి వస్తుంది. మన ఆంధ్రప్రదేశ్‌నుకూడ కేంద్ర ప్రభుత్వంవారు కనికరించి మన ప్రజలుకూడ ఆర్థికంగా అభివృద్ధి చెందేటట్లు వారి వరుంబడి జాస్తీ అయేటట్లు పరిశ్రమలను తప్పకుండా ఏర్పాటు చేయించవలెనని కేంద్ర ప్రభుత్వంవారిని కోరుతున్నాను. వారుకూడ కొన్ని పరిశ్రమలను ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను.

ఇంక భూమిగురించి. **Land** మీదకూడా **pressure** తగ్గించాలంటే తప్పకుండాపరిశ్రమలను పెట్టి కొంతమందిప్రజలను పరిశ్రమలమీదికినెట్టితే **land** మీద కూడా **pressure** తగ్గుతుంది. అందువల్ల **land** మీద **pressure** తగ్గాలన్నా **provincial income** జాస్తీ కావాలన్నాపరిశ్రమలుకావాలి. తప్పకుండా హిందూ

దేశాన్ని అంతా ఆహారపదార్థాలతో సాకుతామని చెప్పగలను. ఇంకో పది సంవత్సరాలలోపల నాగార్జున సాగరు, పోచంపాడు ప్రాజెక్టులు సరిగ్గా వచ్చే సరికి హిందూదేశం అంతటికీ నేను ఆహారం ఇస్తానని చెప్పగలను. ఏ రాష్ట్రంలో లేకున్నా హిందూదేశం అంతా ఆహారం ఇస్తామని చెప్పగలను. అట్లా ఆహారం ఇచ్చేవాడిని పారిశ్రామికంగాకూడా రవంత పెద్దవాడిని కానీయాలి. ఏ రాష్ట్రమైతే ఆహారంకోసం ఇంత తంటాలుపడుతుందో ఆ రాష్ట్రంవాళ్ళకు పరిశ్రమలు కూడా కొన్ని ఇవ్వనిదే బాగులేదు. **Agricultural economy** కొదవవాటి కంటె కొద్దిగా ఉంటుందని అందరకును తెలిసినదే. అందువల్ల తప్పకుండా మనం పారిశ్రామికంగా అభివృద్ధి కావాలి. మన చదువుకున్న పిల్లకాయలు చాల మంది ఉన్నారు. వారి నిరుద్యోగ సమస్య తీర్చాలంటే పరిశ్రమలు అభివృద్ధి కావాలి. చదువుకున్న పిల్లకాయలు ఉద్యోగంలేక తిరుగుతూ ప్రతిపక్షంవారితో కలిసిపోతున్నారు. అందువల్ల మా పార్టీ సిద్ధాంతంలో కూడ పరిశ్రమలను అభివృద్ధిచేసి ఎవరికైతే ఉద్యోగం లేకుండా ఉన్నదో వారందరికి ఉద్యోగం కలుగజేయాలి.

మిస్టర్ స్పీకర్ : పెద్ద పరిశ్రమలు కావాలి.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : పార్టీదృష్ట్యా నిరుద్యోగసమస్యను పరిష్కరించాలంటే పరిశ్రమలు ఉండాలి. పరిశ్రమలలో చదువుకున్నవారిని నియమించి వారి నిరుద్యోగ సమస్యను తీర్చాలి. కేంద్ర ప్రభుత్వమువారు మన రాష్ట్రమును **industrialize** చేయకుండా మా మీద మంచిచూపు చూడకుండా ఉన్నారని మాకు ఒక సందేహము ఉన్నది. ఆ సందేహం ఏవో కొన్ని పరిశ్రమలను ఇస్తేనే గాని పోదు. ఆ సందేహమును పోగొట్టాలంటే తప్పకుండా కొన్ని పరిశ్రమలను ఇచ్చితీరాలి. ముఖ్యమంత్రిగారు మన ఆంధ్రప్రదేశ్‌కు **at least major industries** తప్పకుండా తీసుకురావడానికి వారు ఏమాదిరి ప్లాను వేసినా కొదవవాళ్ళం తయారుగా ఉన్నామని తమ ద్వారా వారికి హామీ ఇస్తూ ప్రతిపక్ష నాయకులు, తదితర గౌరవ సభ్యులు మాటలాడిన తరువాత చెప్పగలిగితే అయిదు నిముషాలు మాటలాడుతాను.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, ఈ మూడవ పంచవర్ష ప్రణాళిక కాలములోనైనా ఆంధ్రప్రదేశ్‌కు, ఆ రీతిగా భారతదేశానికి ఎంతో నష్టదాయకంగా ఆంధ్రదేశానికి ఇవ్వవలసిన పరిశ్రమలను ఇవ్వక, ఆంధ్రదేశములో తేలికగా భారతదేశ సంపదను పెంపొందించడానికి అనేక వసతులు ఉన్నప్పుడు వాటికి కూడా ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రజలయొక్క దృష్ట్యా కాకుండా భారతప్రజల దృష్ట్యా చూచినాకూడా ఇవ్వవలసిన రీతిగా ప్రాముఖ్యత ఇవ్వకపోవడం జరి

గింది. అందుచేత యీ మూడవ పంచవర్ష ప్రణాళికలోనైనా గత పది సంవత్సరాలుగా జరిగిన పొరపాటును దిద్దుకుని ఇవ్వాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో మంత్రిగారు తీసుకువచ్చిన రెండు తీర్మానాలను బలపరుస్తూ వాటిని గురించి కొన్ని విషయాలుమాత్రం...ఏ రీతిగా ఆంధ్రప్రదేశ్ ప్రజలదృష్టిలోనే కాదు, భారతదేశ ప్రజలమొత్తం లాభదృష్టిలో గత పదిఏండ్లుగా భారత ప్రభుత్వం అవలంబిస్తున్న విధానం మన ఆంధ్ర ప్రభుత్వానికి, భారత దేశానికి కూడా ఏ రకంగా నష్టదాయకంగా ఉన్నదో కొన్నికొన్ని విషయాలు మాత్రం సభవారిముందు పెట్టవలసి ఉంది. ఉదాహరణకు **Iron and Steel factory** సంగతే కాదు, మరొక ఆరుఫ్యాక్టరీలు పరిశ్రమల మంత్రిగారు సూచించినవాటి గురించి కాకుండా, నిజముగా భారతదేశానికి యీరోజు అఖిలభారత స్థాయిన ప్లానింగు కమీషను కానీయండి, ప్రభుత్వం కానీయండి గత పది సంవత్సరాలలో అవలంబిస్తున్న విధానంవల్ల ఆంధ్రప్రదేశ్ కే కాకుండా ఇండియా అంతటికీ ఏ రకంగా నష్టం కలుగుతున్నదో ఉదాహరణ చెబుతాను. ఫెర్టిలైజరు ఫ్యాక్టరీ తీసుకోండి. మంత్రిగారు చెప్పిన ఫ్యాక్టరీలకు అవతలవస్తాను. రెండవ పంచవర్ష ప్రణాళికలో ఎక్కువ పంటలు పండించాలి. కడుపునిండా తిండి పెట్టకపోతే ఆహార కొరతవల్ల విదేశాలనుంచి సంవత్సరానికి 30 లక్షలు, 40 లక్షలు టన్నుల బియ్యాన్ని, గోధుమలు దిగుమతి చేసుకోవాలి, దానికి 150 కోట్లు, 200 కోట్లు రూపాయలదాకా డబ్బును మనం ఇతరదేశాలకు పంపించుకోవలసి వస్తుంది. ఆ మేరకు మనదేశానికి కావలసిన యంత్రపరికరాలు తెచ్చుకోడానికి వీలులేకుండా ఉన్నదని చెబుతూనే ఆ లోటును, ఆ ఆహారం లోటును భర్తీ చేసుకోవాలంటేఇరిగేషను ప్రాజెక్టులతోపాటు ఎరువులు కావలసినన్ని రైతాంగానికి సప్లైచేయాలనే పునాదిక్రింద ఆరంభించి రెండవప్రణాళికలో దానికోసం కొన్ని కోట్లు కేటాయిస్తామని, ఎరువులఫ్యాక్టరీ తెస్తే పంటలు పండించుకొని మన దేశంలో కొంత తింటూ పైనుండి ఎగుమతి చేసుకోడం తగ్గి తద్వారా మిగిలిన మారకపు ద్రవ్యమును పరిశ్రమల అభివృద్ధికి వినియోగించుకోవచ్చుననే ప్రణాళిక వేసుకున్నారు. అది ఆచరణ వచ్చేటప్పటికి దానికి ప్రత్యక్షవిరుద్ధముగా చేశారు. నైవెలిలోని ఫెర్టిలైజరు ఫ్యాక్టరీ పెట్ట నిర్ణయించు కున్నందుకు దానిగురించి డబ్బు ఖర్చుపెట్టినందుకు నాకు ఏలాంటివిచారం లేదు. కాని జరిగింది ఏమిటి ? ఎక్కడో పరిశోధనచేసి నీటిఒత్తిడి అంతా తప్పించి లోపల ఉన్నటువంటి లిగ్నైటు అనేటటువంటి - అంటే బొగ్గులో ఒక నాసిరకమైన బొగ్గును - దానినితీసి పరిశోధనచేసి ఫెర్టిలైజరు ఫ్యాక్టరీకి పనికివస్తుందో లేదో చూచుకోవాలి. నాసిరకమైన బొగ్గుతో విద్యుచ్ఛక్తిని తయారుచేయాలి. వీటిని అంతా చేసినతరువాత ఫెర్టిలైజరు ఫ్యాక్టరీ పనిచేయటానికి సాధ్యం అవుతుంది. ఇప్పుడు 1960 వ సంవత్సరం మార్చినెలలో ఉన్నాం. నాలుగేండ్లుగా 62 కోట్ల

రూపాయలు అనుకున్న ప్రణాళికకు 85 కోట్ల రూపాయలు కూడా అయినది. అయినప్పటికికూడ ఫెర్టిలైజరు ఫ్యాక్టరీ ఎప్పుడు ఆరంభిస్తాము, ఎప్పుడు పూర్తి అవుతుంది, ఎప్పుడు production వస్తుంది అంటే 63-64 కి గాని రాదని చెబుతున్నారు. రెండవ పంచవర్ష ప్రణాళికలో ఫెర్టిలైజరు ఫ్యాక్టరీలను పూర్తి చేసి కావలసిన పంటలు పండించుకోవాలని పెట్టి 1963 కో 1964 కో గాని తయారు కాని ఫ్యాక్టరీకోసము అక్కడ డబ్బు ఖర్చుపెట్టడం ఏరీతిగా భారతదేశం యొక్క సిరిసంపదలను పెంపొందించడానికి ఉపయోగపడుతుంది? నైవేలీ కావాలంటే పెట్టవచ్చు. న్యాయంగా మూడవ పంచవర్షప్రణాళికలో వస్తుంది. ఫెర్టిలైజరు ఫ్యాక్టరీకి కేటాయించిన డబ్బు తమిళనాడులోనే ఖర్చుపెట్టారా? లేదు. ఎందుకంటే సాధ్యము కాదు. 63 కో 64 కో సాధ్యమయేపని గురించి 56 నుంచి 61 వరకు ఫెర్టిలైజరు ఫ్యాక్టరీకోసం తమిళనాడులో ఖర్చుపెట్ట లేదు. ఆ డబ్బును ఒకరకంగా మురగ పెట్టారని చెప్పవలసి వస్తుంది. ఆ డబ్బును ఆంధ్రదేశంలో పెట్టిఉంటే వెనువెంటనే తయారవుతున్న బొగ్గు ఉంది. దానికి కావలసిన జిప్సం త్వరగా తెచ్చుకోడానికి అవకాశం ఉంది. నాసిరకమైన బొగ్గును electricity క్రింద మార్చి దానితరువాత చేసుకునేటానికన్న తయారవుతున్న బొగ్గును విద్యుచ్ఛక్తిక్రింద చేసుకుని కొత్తగూడెంలో వెనువెంటనే 56 లో ఆరంభిస్తే ఈ పాటికి ఏ డబ్బు అయితే తమిళనాడులో ఖర్చుపెట్టాలని కేటాయించి ఖర్చుపెట్టలేకుండా మురగబెడుతున్నారో ఆ డబ్బును సక్రమంగా ఖర్చుపెట్టివుంటే ఈవరకు ఆంధ్రదేశంలో ఎరువులఫ్యాక్టరీ వచ్చేది. దాంట్లో ఆంధ్రదేశపు రైతాంగానికే గాక ఇతర ప్రాంతాలలో ఎరువులకొరత ఉన్న రైతాంగానికి సరఫరా చేసి పంటలు పండించడానికి వీలుంటుంది. తరువాత, మూడవ పంచవర్ష ప్రణాళిక వచ్చినప్పుడు నైవేలిలో నాసిరకం బొగ్గు తయారైన తరువాత, దానిని విద్యుచ్ఛక్తిక్రింద మార్చుకొన్నతరువాత వెనువెంటనే ఫెర్టిలైజర్సు ఫ్యాక్టరీ పెట్టడానికి ఏరకంగాను అభ్యంతరం ఉండేది కాదు. తమిళనాడుకు నష్టం వచ్చిఉండేది కాదు, ఆంధ్రదేశానికి నష్టం వచ్చి ఉండేదికాదు. కాబట్టి మొత్తం భారతదేశంకూడా లాభపడేది. కాని, ఏకారణం చేతనో ఎవరియొక్క సలహాల ప్రకారమో అటు తమిళనాడుకు లేదు, మనకు లేదు; కాగితంమీద పెట్టడం, ఏది త్వరగా పూర్తిఅవుతుందో దానిని పూర్తి చేసుకోకుండా ఉండేపద్ధతి అవలంబించడంవల్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, భారత దేశ ప్రజలకు ఎంతనష్టం కలుగుతుందో చూడవలసి ఉంటుంది.

ఇక చక్కెర ఫ్యాక్టరీల సంగతి. చక్కెర ఫ్యాక్టరీలవల్ల గవర్నమెంటుకు చాల లాభాలు వస్తున్న సంగతి అందరికి తెలిసినదే. చక్కెరను ప్రజలకు కావలసినంత సరఫరా చేయడమే కాకుండా excise పన్నులవల్లగాని, ఇతర

పన్నులవల్లగాని ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయము వస్తున్నది. చక్కెర ఫ్యాక్టరీ యజమానులకు వస్తున్న లాభాలమాట వేరే సంగతి. నేను దాని జోలికి వెళ్ళడములేదు. తమిళనాడులోగాని, మన ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతములోగాని, ఉత్తర హిందూస్థానముకన్న, ఇతర ప్రాంతాలకన్న చక్కెర content ఎక్కువ వుంటుందని, అంతే కాకుండా ఎకరానికి ఎక్కువ టన్నుల చెరుకు పండుతుందని స్పష్టముగా అందరు అంగీకరిస్తున్న విషయమే. మన ఆంధ్ర రాష్ట్రానికి రెండవ పంచవర్ష ప్రణాళిక కాలములో తొమ్మిది చక్కెర ఫ్యాక్టరీలను ఇస్తామని కేంద్ర ప్రభుత్వమువారు చెప్పారు. Co-operative system ద్వారా పెట్టుకోండి. కొంత మీ ప్రభుత్వము ఇవ్వండి, కొంత మేము ఇస్తాము. అని కేంద్ర ప్రభుత్వమువారు అన్నారు. రైతాంగము కొంత కష్టపడి చక్కెర ఫ్యాక్టరీలను పెట్టడానికి ప్రయత్నంచేస్తే "1961 లోపల మీకు చక్కెర ఫ్యాక్టరీలను ఇవ్వలేము. ఫ్యాక్టరీలకు కావలసిన మారకములేదు. విదేశాల నుంచి కావలసిన యంత్రాలకు విదేశ మారకములేదు" అని అన్నారు. ఆ సమస్య ఒక్క ఆంధ్ర రాష్ట్రానికే ఎందుకు రావలసి వచ్చింది. రెండవ పంచవర్ష ప్రణాళికా కాలములో బొంబాయి రాష్ట్రానికి అనేక ఫ్యాక్టరీలు ఇచ్చారు. ఇతర రాష్ట్రాలకు ఇచ్చారు. ఎక్కువ చక్కెర content వున్న ఆంధ్ర దేశానికి తొమ్మిది చక్కెర ఫ్యాక్టరీలు కావాలని లైసెన్సుకొరకు పెట్టుకొంటే, మూడు ఫ్యాక్టరీలకు మాత్రమే machinery ని సరఫరా చేయగలమని, మిగిలినవాటికి ఏమీలేదని కేంద్రమువారు చెప్పారు. ఈరకముగా మన ఆంధ్రదేశానికి నష్టం కలిగింది. అదే రీతిగా News print సంగతి చూడండి. ఏదో experiment చేస్తున్నారని, విదేశమారకం లేదని దీనికికూడ కారణాలు చెప్తున్నారు. నాల్గు ఏళ్ళనుంచి experiment చేయవలసి ఉంటుందా? కేవలం పరిశోధనవల్లనే ఆలస్యంకాదు. ఇక్కడ మారకము లేదని అడ్డము పెట్టడము జరిగింది. ఆంధ్ర దేశంలో పరిశ్రమలు పెట్టమని అడిగేటప్పటికే విదేశమారకము సమస్య వస్తుంది. బిర్లాగాని, టాటాగాని ఏ పరిశ్రమ పెట్టదలచుకొన్నా వారికి కావలసిన మారకం దొరుకుతుంది. వారికి మారకము ఉందని ఇస్తూ ఆంధ్రదేశము విషయం వచ్చేటప్పటికి మారకము లేదని మొండిచెయ్యి ఎందుకు చూపించవలసి వస్తున్నదో అర్థము కావడము లేదు. ఈ రోజున priority ఇస్తున్న విషయాలు చూడండి. మన బిడ్డలు చదువుకొని దేశముయొక్క ఔన్నత్యాన్ని పెంపొందించుటకు కాగితము కావాలి. విదేశాలనుంచి కాగితము తెప్పించుకొనడము వల్ల మన పత్రికలను సక్రమముగా నడిపించుకొనలేకపోతున్నాము. ఎక్కువ ఖర్చు అవుతోంది అని ఒకప్రక్కన చెపుతూ దీనికి కావలసిన మారకం supply చేయకుండా artificial silk (rayon) factories కు మారకం ఇస్తున్నారు. వాటికి ఇవ్వడానికి ఎక్కడనుంచి మారకం వచ్చిందో? ఎక్కువ ఉపయోగకర

మైన కాగితము మొదలగు పరిశ్రమలకు priority ఇవ్వకుండా rayon factories కు ఎందుకు priority ఇవ్వవలసి వచ్చిందో అర్థము కావడం లేదు. ఈ విధానంవల్ల మన రాష్ట్రానికి అన్యాయం కలిగింది. ప్రాగాటూల్సును తీసుకొందాము ప్రాగాటూల్స్ రాకముందు బోధన్‌లో న్యూస్‌ఫ్యాక్టరీ పెట్టే దానికి మనము అడిగాము. అది ఏదో పరిశోధనలో ఉందని, మారకం లేదు-రెండూ చెపుతూవచ్చారు. రాజమండ్రిలో ఉన్న పేపరుమిల్లును ఈ 5 ఏండ్ల లోపలనే అభివృద్ధి చేసేదానికి 2 కోట్ల 70 లక్షల రూపాయలో, ఒక కోటి 70 లక్షల రూపాయలో సరిగా జ్ఞాపకం లేదు. ఒక కోటి 70 లక్షల రూపాయలు అనుకొంటాను. మనము అడిగింది 50 కోట్లు రూపాయలు కాదు. 100 కోట్లు రూపాయలు కాదు. దానిని కొంచెం అభివృద్ధి చేసేదానికి ఒక కోటి 70 లక్షల రూపాయలు ఇవ్వమంటే మారకం దొరకదు అని అన్నారు. 80 కోట్ల రూపాయలు కావలసివస్తే తమిళనాడుకు దొరికింది. వందలు, వేల కోట్ల రూపాయలు కావాలంటే టాటా, బిర్లాలకు దొరుకుతుంది. ఆంధ్రదేశములో ఉన్న యీ ఫ్యాక్టరీని అభివృద్ధి చేయుటకు ఒక కోటి 70 లక్షల రూపాయలు కావాలంటే - అందులో కోటి రూపాయలు విదేశ మారకము కాదనుకోండి-లేదు బొమ్మన్నారు. పేరుకు మాత్రం రెండవ పంచవర్ష ప్రణాళికలో ఆరంభిస్తామనడము, అసలు 2 వ ప్రణాళిక పూర్తి కావచ్చేటప్పటికో, లేక 3 వ ప్రణాళికలోనో ఆరంభించడము జరుగుతుంది. Electric plant గురించి, marine diesel engines గురించి మంత్రిగారు చెప్పారు. వీటికంతా వ్రాసినపుడు "చూస్తాము, చూస్తాము" అని చెప్పి ఇప్పుడు "పెట్టదలచుకోలేదు మీగతి అవతల చూసుకొందాములే అని చెప్పడము జరిగింద"ని మంత్రిగారు చెప్పారు. ప్రాగాటూల్స్ విషయములో రాష్ట్రప్రభుత్వ పెత్తనము వుండ కూడదని, కేంద్ర ప్రభుత్వము యొక్క పెత్తనము క్రింద వున్నట్లయితే చాల బ్రహ్మాండముగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. పోనీలే, మనది బీదదేశము బీద రాష్ట్రము. బీద ప్రభుత్వము. మన ఉద్యోగస్థులకు తక్కువ జీతాలు ఇచ్చుకొని బాధపడుతున్నాము. ఇంకా ఎక్కడ అప్పు తెస్తాము. తీసుకోండి అభివృద్ధిచేస్తే కొంతపని అయినా దొరుకుతుందని చెప్పి వారికి ఇస్తే రెండవ ప్రణాళికా కాలములో ప్రాగాటూల్స్ గురించి వారు ఏదయినా అదనముగా డబ్బు ఖర్చు చేశారా అంటే అదేమీలేదు. మహాఖర్చు పెడితే ఈ సంవత్సరం ఖర్చు పెడతారు. లేకపోతే 3 వ ప్రణాళికకు నెట్టడము జరుగుతుంది. ఆంధ్రదేశానికి సంబంధించిన పరిశ్రమలను త్రోసిపారేసే దృష్టితో కేంద్రము పని చేస్తోందనేది కొన్ని ఉదాహరణలు అధ్యక్షుల వారి ముందు పెడతాను. ఏ ఒక్క రాష్ట్రము ఆర్థికముగా గాని, విద్యా విషయముగా గాని వెనుకపడి యుండలేదు. కాబట్టి అన్నిటిని సమానముగా అభివృద్ధి చేసేదానికి కృషి చేయాలి.

పారిశ్రామికముగా వెనుకబడియున్న ప్రాంతాల విషయములో మరింత శ్రద్ధ తీసుకొని ప్రత్యేకముగా డబ్బు ఖర్చు పెడతామని, కేంద్ర ప్రభుత్వము, ప్లానింగు కమిషన్ హామీ ఇచ్చింది. అదేమైనా జరిగిందా అంటే జరగలేదని రెండవ ప్రణాళికవల్ల తెలుస్తున్నది. సరిగా సమయము లేకపోబట్టి పూర్తిగా లెక్కలు తయారుచేయలేదు. ఆంధ్రరాష్ట్రములోవున్న చిన్న చిన్న ఫ్యాక్టరీలు అంటే రైసుమిల్సు, ఆయిలుమిల్లులు కాటన్ గిర్నింగు, ఆజంజాహి లాంటి కొన్ని టెక్స్టైలు మిల్లులు మొదలగువాటిలో 1957-58 ఆఖరుకు 2 లక్షలమంది కార్మికులు మాత్రమే పనిచేస్తున్నారు. బొంబాయిరాష్ట్రంలో భాగముగావున్న మహారాష్ట్రమును తీసుకొన్నట్లయితే ఉజ్జాయింపుగా 7 లక్షల 50 వేలమంది కార్మికులు వున్నట్లు తెలుస్తోంది. వాళ్ల జనాభా చూస్తే మనతో సమానముగా వుంది. పారిశ్రామికముగా పనిచేసే మన కార్మికులకు 3½ రెట్లు లేక 4 రెట్లు కార్మికులు బొంబాయిరాష్ట్రములో వున్నారు. పశ్చిమ బెంగాలు జనాభాకి 3 కోట్లకన్న అదనంగా లేదు. అక్కడకూడ ఫ్యాక్టరీ కార్మికులు 7 లక్షలమంది వున్నారు. టైములేక నా దగ్గరవున్న లెక్కలనుబట్టి మాత్రమే చెపుతున్నాను. **All India Census of manufacturers** నా దగ్గర వున్నట్లయితే ఇంకా వివరాలు చెప్పేవాడిని. డిపార్టుమెంటు అన్నింటికి తెలుసు. భారీపరిశ్రమలు, కీలక పరిశ్రమలు. ఆర్థికముగా మనకాళ్ళమీద మనము నిలబడడానికి వీలుఅయిన పరిశ్రమలు మన ఆంధ్రదేశములో లేవనే చెప్పవలసియుంటుంది. ఇక మద్రాసు చూడండి. అక్కడ మనజనాభాకన్న తక్కువవుంది. 1958 ఆఖరుకు వచ్చిన లెక్కలనుబట్టి అక్కడ 3 లక్షల 25 వేలమంది ఫ్యాక్టరీ కార్మికులు వున్నట్లు తెలుస్తోంది. వారికి మనకు ఎంత తారతమ్యం వుందో దీనివల్ల బోధపడుతుంది. ఇక జీతాల విషయము చూద్దాము. రు. 200 లు జీతము వచ్చేవారినుంచి రు. 40 లు వరకు జీతము వచ్చే గుమాస్తాలను, కార్మికులను, **skilled workers** ను కలుపుకొంటే సగటున ఒక్కొక మనిషికి రు. 1.82 న.పై. మాత్రమే వస్తోంది. బొంబాయిలో చూస్తే రు. 4.54 న.పై. వస్తోంది. పశ్చిమ బెంగాలులో చూస్తే దాదాపు రు. 4 లు పైగానే వస్తోంది. మన రాష్ట్రములో వున్న కార్మికునికి రు. 1.82 న.పై. ఆదాయము వస్తూంటే, బొంబాయి, పశ్చిమ బెంగాలులోని కార్మికులకు రు. 4 లకు పైన జీతము వస్తూ వున్నది అంటే పరిశ్రమలు బాగా అభివృద్ధిచెందిన దగ్గర జీవిత స్థాయి పరీతిగా అదనముగా పెరుగుతుందనేది కనపడుతోంది. మన రాష్ట్రములో పనిచేసే కార్మికులకు 8 కోట్ల రూపాయలు జీతాలు క్రింద ఇస్తే, గుజరాతు, మహారాష్ట్రాలు కలిసిన బొంబాయి రాష్ట్రములో 117 కోట్లు ఈ ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులకు జీతాలు క్రింద ఇస్తున్నట్లు లెక్కలను బట్టి స్పష్టముగా తెలుస్తున్నది. పశ్చిమ బెంగాలులో కూడ రు. 67 కోట్లు జీతాల క్రింద—రు. 200 లు జీతాలు తీసు

కొనేవారినుంచి క్రిందివారివరకు ఇస్తున్నట్లుగావుంది. మద్రాసువారుకూడ పారిశ్రామికముగా చూసుకొన్నపుడు రు. 26 కోట్లు ఇస్తున్నారు. పారిశ్రామికముగా మన రాష్ట్రము వెనుకబడి వుండడముచేత మన జీవిత స్థాయి కూడా తక్కువగా వుంది అనేది దృష్టిలో వుంచుకోవాలి. కేంద్ర ప్రభుత్వము 3 వ ప్రణాళికలో ఎంతవరకు న్యాయముచేస్తుందనే దానిమీద అనుమానాలువున్నవి. అయిదవ స్టీలు ఫ్యాక్టరీ అయినా మన రాష్ట్రములో ఉండేటట్లు చూడాలని మంత్రిగారు ఎందుకు అన్నారో నా కర్థముకావడము లేదు. 3 స్టీలు ఫ్యాక్టరీలు ప్రభుత్వ యాజమాన్యముక్రింద ఇదివరకే పెట్టారు. భిలాయ్‌లోను, రూర్కేలాలోను, దుర్గాపూర్‌లోను పెట్టారు. ప్లానింగుకమీషనువారు రెండవపంచవర్ష ప్రణాళికను తయారుచేసినపుడు మూడవ స్టీలుఫ్యాక్టరీని ఎక్కడపెట్టాలనే విషయము వచ్చినది. అప్పుడు మధ్యప్రదేశ్‌కు, బీహారుకు కుస్తీవస్తే, దెబ్బలాటవస్తే ఇంజనీర్లు అంతా భిలాయ్‌లో పెడితేచాలు సౌకర్యాలు వుంటాయని చెప్పారు. అప్పుడు బీహారు ప్రభుత్వాన్ని సంతృప్తిపరచేదానికి 'సరేలే ఇక్కడ మూడవ స్టీలుఫ్యాక్టరీని ఇవ్వక తప్పదు. నాలుగవది మీకు తప్పకుండా ఇస్తామని' హామీ ఇచ్చారు. నాలుగవ ఫ్యాక్టరీని బీహారు రాష్ట్రములోని బొకారాలో పెట్టడానికి వాగ్దానము చేశారు. అది అయిపోయిన తరువాత అయిదవది అయినా మనరాష్ట్రములో పెట్టమని అడుగుతున్నారు. అయిదవదానికోసము మనము ఎదురుచూస్తూ కూర్చుంటే మూడవప్రణాళికలో మనకు రాదు. 4 వ ప్రణాళికలో మనకురాదు. 5 వ పంచవర్షప్రణాళికలోనే అయిదవ ఫ్యాక్టరీ వచ్చే అవకాశాలున్నాయి కాని లేకపోతే లేదని మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను, మనకు 5 వ ఉక్కు ఫ్యాక్టరీ అయినా ఇవ్వమంటే వారు రెండవరోజునే గంతువేసి ఒప్పుకొంటారు. ఎందుకంటే 5 వ ప్రణాళికవరకు చేయవలసిన అవసరముండదు. బొకారాలో పెట్టదలచుకొన్న 4 వ ఉక్కుఫ్యాక్టరి 50 లక్షల టన్నుల ఉక్కును తయారుచేస్తుదని పత్రికలలో చూశాము. బాగా expand చేసినతర్వాత ఇప్పుడు భిలాయ్, రూర్కేలా, దుర్గాపూర్‌లలోవున్న స్టీలుఫ్యాక్టరీలు 25 లక్షలటన్నుల ఉక్కును తయారు చేస్తాయట. అమెరికా సహాయముతో బొకారాలో 4 వ ఉక్కుఫ్యాక్టరని పెట్టాలని నిర్ణయము. దానినికూడ 3 వ ప్రణాళికలో పెట్టేదానికి డబ్బు లేకపోవచ్చు. వున్నవాటిని expand చేసుకోవాలి. 3 వ ప్రణాళిక పూర్తయ్యేకాలానికి డబ్బు అదనముగా వుంటే 4 వ ఫ్యాక్టరీని పెట్టాలని ప్లానింగుకమిషన్ ఆలోచనలో వుంది. అయిదవది అయినా ఇవ్వమని మంత్రిగారు అసెంబ్లీలో చెప్పారు. దీనిని ఇవ్వడానికి వారు వెనుకంజ వేయవలసిన అవసరము వుండదనుకొంటాను. దేశాన్ని తొందరగా అభివృద్ధి చేయాలనుకొంటే దీనినిగురించి వెంటనే చూచుకోవాలి, 5 వ ఫ్యాక్టరీ అనుకొంటే ఇంకొక 15 సంవత్సరముల

దాకా అడగకుండా కూర్చోవడం క్రిందకు వస్తుందితప్పితే ఇంకొకటి ఏమీలేదు. ఈ మధ్య మద్రాసు ఆర్థికమంత్రి సుబ్రహ్మణ్యంగారు శాసనసభలో మాట్లాడుతూ మద్రాసురాష్ట్రములో వున్న వసతుల నుపయోగించుకొని 20 లక్షల టన్నులు గాని లేక 30 లక్షల టన్నులుగాని ఉక్కును తయారుచేసే ఫ్యాక్టరీని మూడవ పంచవర్ష ప్రణాళికా కాలములో సాధిస్తాము అని చెప్పారు. ఆర్థరుపడి, **sanction** అయి, ప్లానులో **include** చేస్తేగాని నూటికి నూరుపాళ్ళు అన లేము. కాని దానికి కావలసినది అంతా అయిపోయింది. నూటికి నూరుఖాయము అని సుబ్రహ్మణ్యంగారు ఉపన్యాసము చేసినట్లు పత్రికలలో వచ్చింది అది మన ప్రభుత్వమువారు కూడ చూసేవుంటారు. మద్రాసు రాష్ట్రములో ఉక్కు ఫ్యాక్టరీ పెట్టేదానికి వున్న వసతులు ఏమిటో నాసిరకమైన నైవేలీ బొగ్గును. నూటికి 25 లేక 30 పాళ్ళు **iron content** వున్న, సేలములోవున్న **low grade iron** ను తీసుకొని ఉక్కుఫ్యాక్టరీని పెడతారట. బొగ్గులో అనేక గ్రేడులు వున్నాయనుకోండి. ఫస్టుక్లాసుగ్రేడు ఎంతవుందో వివరాలు నాదగ్గర లేవు అనుకోండి. గోదావరిప్రాంతము అంతాను, ఆదిలాబాద్ ప్రాంతములోను బల్హార్షా సమీపములోను కావలసినంత మంచిరకము బొగ్గు దొరుకుతోంది. అదేరకముగా మంచిరకము ముడిఇనుము కూడ దొరుకుతోంది. మన బొగ్గు లిగ్నైటు కన్న చాల మెరుగు. సేలములోవున్న **iron content** నూటికి 30 వుందో, 40 వుందో, లేక 30. 50 మధ్య వుందో నాకు సరిగా జ్ఞాపకములేదు. ఏమైనా సేలము ముడి ఇనుముకన్న మన **iron ore better ore** అని పత్రికలలో చదివినట్టు జ్ఞాపకముంది. ఇంకా బయలాజియా కొండలు మన సరిహద్దుకు 50 మైళ్ళ దూరములో వున్నవి. ఈరోజున అవి బస్తర్‌లో వున్నాయనుకోండి. బయలాజియాకు, మన సరిహద్దుకు మధ్యవున్న జనాభా ఎవరు? ఇవతల మనము కోయలు అంటాము. అవతలవారు గోండ్లు లేక కోయలు అంటారు. వారిభాష వారికి ఉంది. అక్కడి తెగలయొక్క ఐక్యత బయలాజియా వరకు మన ఆంధ్రదేశములో వున్నట్లయితే ఆర్థికముగా వారికి బాగుండి వుండేది. బయలాజియా మనకు రావాలా లేదా అనే **controversy** ఇప్పుడు మన శాసన సభలో పెట్టుకోవలసిన అవసరము లేదు. మన సరిహద్దుకు 50 మైళ్ళ దూరములోవున్న ఆ ప్రాంతములోని ఇనుములో నూటికి 60 లేక 70 పాళ్ళు **iron content** వుంది. మనకు బొగ్గు దొరికే ప్రాంతానికి 50 మైళ్ళ దూరములో వుంది ఈరోజున బిలాయ్‌లోవున్న ఉక్కు ఫ్యాక్టరీకికూడ బొగ్గును, **iron ore** ను 50 మైళ్ళ దూరమునుంచి తీసుకొని రావాలి. అలాగే రూర్కెలాకు కూడ 50 మైళ్ళ దూరములోవున్న ఒరిస్సానుంచి తీసుకొని వెడతారు. మనకు బ్రహ్మాండమైన గోదావరినది వుంది, మన రాష్ట్రములో బొగ్గు, నీటి, ముడి ఇనుములయొక్క సదుపాయాలుండగా ఎందుకు మన

రాష్ట్రములో ఉక్కు ఫ్యాక్టరీని పెట్టేదానికి తయారు కావడంలేదు. బయలాజియానుంచి రాబోయే 15 సంవత్సరాల వరకు సంవత్సరానికి 40 లక్షలు టన్నుల ముడి ఇనుమును జపానుకు తమ దేశములో ఉక్కు ఫ్యాక్టరీ పెట్టుకొనేదాని కోసము సరఫరా చేయడానికి భారత దేశము జపాను ఒక ఒడంబడిక చేసుకొందని పత్రికలలో చూసినాము. ఇక్కడినుంచి జపాను సుమారు 5 లేక 6 వేల మైళ్ళ దూరమువుంది. రైలుమీద, ఓడలమీద వేసుకొనిపోవాలి. అక్కడ వారి ఉక్కు ఫ్యాక్టరీకి కావలసిన ముడి ఇనుమును మన దేశమునుంచి తీసికొనిపోయేదాని కొరకు, ఆ తయారయిన ఉక్కు మనకు, ఇతరులకు అమ్మేదానికి వీలుగా భారత - జపాను దేశాలు ఒక ఒడంబడికను చేసుకొన్నట్లు చూశాము,

మనవద్ద కావలసినంత ముడిఇనుము ఉన్నది. దానిమీద లాభము సంపాదించటానికి మన కేంద్రప్రభుత్వమువారు దీనిని జపాను దేశమునకు పంపుతున్నారు. మనము ముడిఇనుమును ఉపయోగించుకొని మనకు కావలసిన వస్తువులను మనమే ఒక **factory** ని స్థాపించుకుని ఎందువల్ల తయారు చేసుకొనకూడదు. మన ముడియినుమును విదేశములకు అంటే జపానుకుపంపి, అక్కడవాళ్ళు తయారుచేసిన వస్తువులను తిరిగి మనము కొనుక్కునే పరిస్థితి మనము ఎందువల్ల తెచ్చుకోవాలి ? ఈ ముడియినుము మనదేశములో కాకపోతే సరే. ఇది మనదేశములోనే ఉన్నది. మనకు ఎంతో దగ్గరలో ఉన్నది. నైవేలీ వద్ద **lignite, low grade iron** ల తో వస్తువులను తయారు చేసుకోటానికి ఒక ఉక్కుఫ్యాక్టరీని పెట్టుకుంటామని, అంటే అందుకు కేంద్ర ప్రభుత్వమువారు అంగీకరించారని మద్రాసు ఆర్థికమంత్రి అక్కడ అసెంబ్లీలో చెప్పారని శ్రీ సుబ్బారెడ్డిగారుచెప్పారు. వారు చెప్పడములో 90 పంతులు తప్పక వస్తుందని చెప్పారట. ఒక వేళ అందరికీచెప్పిన విధంగానే వారికికూడ చెప్పిఉంటారని సుబ్బారెడ్డిగారు అంటున్నారు. అది ఏవిధముగచెప్పారో నాకు తెలియదు. మొదట్లో సరేనని అందరికీ సున్నచుట్టినట్లు వారికికూడ అట్లాగే సున్నాచుట్టుతారేమోనని సుబ్బారెడ్డిగారుఅంటున్నారు. కాని నాకుమాత్రం నమ్మకం లేదు. కాని ఏమిజరుగుతుందో చూడాలి. నా అభిప్రాయంలో మాత్రం వాళ్ళు తప్పక సాధిస్తారని నమ్మకంఉన్నది. అది అంత తేలికగా తీసివేయటానికి వీలులేదు. ఇంతవరకు తమిళ సోదరులు సాధించిన వాటినిబట్టి చూస్తే, ఇదికూడ సాధించి తీరుతారనే నమ్మకము నాకు ఉన్నది, కేరళ ప్రభుత్వానికి చెప్పారంటే నమ్ముతాను. ఒరిస్సా వారికి చెప్పారంటే నమ్ముతాను. మైసూరు వారికి చెప్పారంటే నమ్ముతాను. మనకు చెప్పారంటే, ఏమి జరుగుతుందో చూడాలి కాని **Tamil Nad** వారికి చెప్పారంటే, నేను ఒప్పుకోను. ఇదివరకు వారు కోరినవన్నీ కేంద్ర

ప్రభుత్వంవారి వద్ద నుంచి సాధించుకున్నారు. వారికి ఉక్కు ఫ్యాక్టరీ యిస్తామని అంటే, అది యివ్వకుండా కేంద్ర ప్రభుత్వము వెనుకకుపోలేదు. ఆవిధముగ మొదట్లో యిస్తామని చెప్పి, చిట్టచివరకు సున్నచుట్టే పరిస్థితి మనలాంటి దురదృష్ట రాష్ట్రములుంటే వాటికి రావచ్చు. భారతదేశములో మన రాష్ట్రమే ఎక్కువ నష్టపడుతున్న రాష్ట్రము. అందువల్ల ఈ విషయమును దృష్టిలో పెట్టుకుని, భాక్రానంగల్‌లో పెట్టినట్లుగా 50 లక్షల టన్నుల **capacity** గల ఫ్యాక్టరీ కాకపోయినా, కనీసము అయిదు గాని, పదిగాని లక్షల టన్నుల **capacity** గలది ఒక ఉక్కు ఫ్యాక్టరీని మనము పెట్టుకోటానికి ఈ తృతీయ పంచవర్ష ప్రణాళిక **period** లో పెట్టవలసి ఉంటుంది: కాబట్టి దానికోసము మంత్రివర్గము పోరాడాలని అంటున్నాను. ఒకవేళ కేంద్ర ప్రభుత్వము మనయందు కేవలము పక్షపాత వైఖరి చూపించి, మరొకవిధముగ తప్పించుకోటానికి, ఎవరికివారే ఏర్పాటు చేసుకునేవారు అయితే, **license** ఇస్తాము అంటే తప్ప మనకు యివ్వము అని చెప్పటానికి ఆధారము ఏ మాత్రము లేదని చెప్పక తప్పదు. **Iron and Steel factory** సంగతి అటు ఉంచండి.

తరువాత **carbonization factory** ని గురించి చెప్పారు. దానిని ఈ మధ్య పత్రికలలో చూచాము. మంత్రిగారు తీర్మానములో కొద్దిగానే పెట్టారు. మిగిలినవి చెప్పలేదు. **Air-craft Factory** హైదరాబాదులోనే పెట్టుతామని అన్నారు. ఈ సంగతి నాకు తెలియదు. అది ఏ కేంద్రమంత్రిగారు చెప్పారో తెలియదు. కాని పత్రికలలో పడిందిమాత్రము చూచాము. హైదరాబాదులో మొట్టమొదట పెట్టుతామని చెప్పి, తరువాత ఏ కారణము వల్లనో గాని, దానిని కాన్పూరులో పెట్టటానికి నిశ్చయించారు. బహుశ **Aero-Jet Planes** తయారు చేయాలని అంటే, అది బహుశ కాన్పూరులో గాలి, దుమ్ము ఎక్కువ ఉండేచోటు గనుక పెట్రోలు, కెరిసిన్ ఎక్కువగ ఖర్చు కాకుండా దుమ్ముతో కూడిన గాలిలో బాగా ఎగురగలవు అనేఉద్దేశ్యముతో అక్కడ పెట్టటానికి నిశ్చయము జరిగితే, జరిగి ఉండవచ్చు. అందులో ఆ ప్రదేశములో సంవత్సరంలో నాలుగు మాసములపాటు గాలి, దుమ్ము ఉంటుంది. ఒకవేళ ఆ ఉద్దేశ్యముతో పెట్టాలని అనుకుని ఉంటారు. అయితే హైదరాబాదు కంటే కాన్పూరు ఏ విధముగ మంచి ప్రదేశమో నాకు అర్థము కాలేదు. వారు వచ్చి మనకు ఇక్కడ **Air-craft Factory** పెట్టుతామని చెప్పినప్పుడు మనకు నిజముగ ఆశ కలిగింది. ఆ విధముగ చెప్పి ఆశ పెట్టకపోతే అల్లరి చేస్తారని, మొదట్లో ఆశ చూపించి తరువాత నిరాశ కలిగించారు. ఇదివరకు కూడ మనకు ఇక్కడ **Marine Diesel Engines Factory** కూడ పెట్టుతామని అన్నారు. తరువాత **Electric Factory** ఇస్తామన్నారు. అది ఇస్తాము,

ష్టది ఇస్తాము అని ఆశలు పెట్టారు. కాని ఏ ఆశలుకూడ ఫలించలేదు. ఒక్కటికూడ రాలేదు. కేంద్ర ప్రభుత్వం ఇస్తామని చెప్పిందంటే, నిజముగ వస్తుందనే ఆశపడుతాము. మంత్రులుకూడ ధైర్యముగ కూర్చున్నారు. అంతటి మహావిశ్వాసముతో కూర్చున్న మంత్రులు తీరా వారివగ్గరకు వెళ్లితే, "అయ్యో! అంతా అయిపోయినదే. ఇంత ఆలస్యముగ వచ్చారేమి? ముందుగావస్తే బాగుండేది. ఇప్పుడు మేము చేసేది ఏమీలేదు అని చెప్పగా, తిరిగివచ్చారు. కాబట్టి ఆ విధముగ జరగకుండా, ఈ తృతీయ పంచవర్ష ప్రణాళికలో **Air-craft factory** ఇస్తామంటే, నిజముగ సంతోషపడ్డాము. ఇదికూడ **fix up** అయిపోతే లాభము ఏమిటి? అందువల్ల ఇదివరకు ఇచ్చిన జవాబే తెచ్చుకోకుండా, కాస్తముందుగా ప్రయత్నించవలసి ఉంటుంది. మనకు ఇస్తామన్న ఫ్యాక్టరీలను గురించి ఎంతవరకు ఏ విధముగ సంపాదించగలము అనేది బాగుగ ఆలోచించి ఈ ప్రణాళికలోనే వచ్చేటట్లు చేయాలి. **Irrigation Projects** క్రింద 200 కోట్లు కావాలన్నారు. వాటిని మనము అందరము కోరాము. అన్ని ఇస్తే అడ్డుపెట్టేవారు ఎవ్వరు ఉండరు. తరువాత **Industries** ను గురించి కూడ కావాలన్నాం. అవి మనరాష్ట్రమునకే కావాలన్నారు. అంత డబ్బు ఎక్కడినుంచి వస్తుందని అనుకోవచ్చు. ముందు కేంద్ర ప్రభుత్వంవద్దనుంచి మనకు రావలసిన **quota** ఎంత రాలసి ఉంటుంది? అది ముందు **settle** చేయండి: ఈ విషయాన్నిగురించి నేను ఒక్కటే సలహా ఇవ్వదలచుకున్నాను. **Private sector** కాని, **State sector** గాని, **Central sector** గాని, ఈ మూడు తీసుకోండి అవి ఏ ఏ రాష్ట్రాలలో పెట్టటానికి అవకాశములున్నవో గుర్తించి, ఆ అవకాశములున్నచోట ముఖ్యంగా పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసుకోటానికి, ఆయా చోట్లలో పెట్టాలంటున్నాను. ఏ ఫ్యాక్టరీ పెట్టినను, అది వెనుకబడిన ప్రాంతం అయినను, ఖర్చు మరింత ఎక్కువగ చేయవలసిన అవసరము వచ్చినప్పటికినీ, అక్కడనే పెట్టాలని కోరుతున్నాము. ఇది కేంద్రప్రభుత్వంకూడ అంగీకరించింది. కేంద్రప్రభుత్వము అంగీకరించిందని సంతోషిస్తున్నాము. కాని సుబ్బారెడ్డిగారు చెప్పినట్లుగా, తీరా వాటినిగురించి సిద్ధపడేటప్పటికి సున్నచుట్టే మాటమాత్రం వాస్తవమే. కేంద్రప్రభుత్వము అంగీకరించింది అనే సిద్ధాంతముమీద మనము వారిని గట్టిగా నిలవేసి ఆంధ్రప్రదేశ్‌లో మేము ఏర్పాటు చేసుకుంటున్నాము అని చెప్పవచ్చు. అదేవిధముగ కేరళ ప్రభుత్వము, మైసూరు ప్రభుత్వము, ఒరిస్సావారు, చెప్పుకుంటారు. ఎవరివిషయము వారు చెప్పుకుని ప్రయత్నిస్తారు. మనము మాత్రము అశ్రద్ధచేయకూడదు. ప్రైవేటు సెక్టారు కానివ్వండి, **State sector** కానివ్వండి, **Central sector** కానివ్వండి, ఇవి మూడున్ను కేంద్రప్రభుత్వము చేతులలో ఉన్నవి గనుక ఆవేళకు ఏ బిర్లావార్తో ఏ టాటా

వారో వచ్చి, వారియొక్క factories అన్నీ nationalise చేయాలని అనుకుంటున్నప్పుడు, మాకు యిష్టంవచ్చిన చోట పెట్టుకుంటామని అంటే అనవచ్చు. Licensing Authority కేంద్రప్రభుత్వమే గనుక, ఏ ఏ రంగాలలో ఏ ఏ పరిశ్రమలు పెట్టారో, అది వారి యొక్క industrial policy ప్రకారము, వారు license రావాలనికోరితే యివ్వడము జరుగుతుంది. అది ఏ రాష్ట్రములో పెట్టినను రాష్ట్ర ప్రభుత్వము చేతులలో licence యిచ్చే అధికారములేదు గనుక, కేంద్రప్రభుత్వము బిర్లావారు, టాటావారు అడిగిన చోట్లకు license యిస్తూంటే మనము చూస్తూ ఊరుకోవడముతప్ప ఏమి చేయగలము? చేసేది ఏమీ లేదు. బిర్లావారు వచ్చి మేము భాక్రానంగల్‌లో పెట్టుకుంటామని అంటే, ఆ రాష్ట్రములో Iron and Steel Factories అదివరకే ఉన్నవి. అక్కడ కాదు, ఇక్కడ కొత్తగూడెంలో పెట్టటానికి తయారు అయితే మీకు యిస్తాము అని కేంద్రప్రభుత్వం ఎందువల్ల చెప్పకూడదు? వ్యక్తిగతంగా private industries వారు వచ్చి మేము ఆంధ్రరాష్ట్రమునకు పోము, ఏ బొంబాయికో ఏ కలకత్తాకో పోతాము" అని అంటే, "సరే వారికి ఇష్టము వచ్చిన చోటులో పెట్టుకుంటామని అన్నారు. దానిని ఒప్పుకుని license ఇచ్చామని" అంటున్నారు. ఆ విషయములో మన ప్రభుత్వమునకు చెప్పవలసిన అవసరము లేదు. అందువల్ల Licence ఇచ్చే టప్పుడు రాష్ట్రములో ఏ ఏ ప్రాంతాలు వెనుకబడి ఉన్నవో, ఆ ప్రాంతాలను అభివృద్ధి పరచుకోటానికి, అది ప్రైవేటు సెక్టారు గాని, Central sector గాని పూనుకోవాలి. అంతకుమించి ప్రోగ్రాము నిర్ణయించడము అనేది మంచిది కాదు. ఆ విధముగ Planning ఏర్పాటు చేయకపోతే, అది Plan క్రిందకు రాదు. Planning అనిపించుకోదు అని నా అభిప్రాయము. కాబట్టి ఈ plan ను గురించి జాగ్రత్తగా ఆలోచించాల్సి ఉన్నది. Plan ను గురించి లెక్కలు వేయటానికి యింకా టైము ఉన్నదని అనుకుంటాను, జూన్‌నెలలో గవర్నరుగారి ఉపన్యాసము ఉంటుంది. వారి ఉపన్యాసములో ప్లానుయొక్క స్వరూపము ఏమిటో బైటపడుతుంది. ప్లాను స్వరూపము కోసము ఆశలు పెట్టుకున్నాము, గనుక, ఈ మూడు నెలల లోపుగా ఆ ప్రణాళికను finalise చేయకుండా, మనకు ఏలాంటి అన్యాయము జరగకుండా చూడగలరని ఆశిస్తున్నాము. గవర్నరు ఉపన్యాసములో మనము కోరుకుంటున్నవి రాకపోతే, మనము వాటినికూడ పెట్టించమని కోరవచ్చును. ప్రభుత్వానికి డబ్బును గురించి లోపము లేకపోతే తప్ప, ఆ రోజున కేంద్రప్రభుత్వాన్ని మనము గట్టిగా కోరవచ్చు. అందుకోసము గట్టి ప్రయత్నము చేస్తారని ఆశిస్తున్నాను. కాని నాకు మాత్రము చూస్తే, కేంద్ర ప్రభుత్వము ఈ ప్లాను విషయమును గురించి అవలంబించే విధానము చూస్తే నాకు అట్టే ఎక్కువ నమ్మకము కలగ

డములేదు. ఆశపెట్టుకుని అయినా పోరాడుతే మనం గెలుస్తామని ఆశాభావము ఉన్నది. కాబట్టి ఈ మూడునెలలలోపల తగినప్రయత్నము చేస్తారని అనుకుంటున్నాను. ఈమధ్య మద్రాసు ఆర్థికమంత్రి సుబ్రహ్మణ్యంగారు ఉపన్యాసమువల్ల తెలుసుకున్నది చూస్తే మాకు కావలసినంత విద్యుచ్ఛక్తి ఉన్నది. నీరు అంతా ఉపయోగించుకొంటున్నాము, బొగ్గు అంతా ఉపయోగించు కొంటున్నాము. ఇంకా మాకుకావాలంటే Atom Power Plant పెట్టుకుంటేగాని మాకుకాదు. కాబట్టి మాకు Atom Power Plant ను కూడ పెట్టుకోబోతున్నాము అని చెప్పారు. అంతకుముందు Atom Power ను గురించి అనుభవము సంపాదించటానికి భారతదేశము అంతటిలో బొంబాయి రాష్ట్రము ఉన్నది. ఇప్పుడు గుజరాత్ రాష్ట్రము కూడ వచ్చింది. గనుక అదికూడ ఉన్నది. ఈ రెండు రాష్ట్రాలకు మధ్య పెట్టుతాము అని చెప్పి సుమారు మూడు లక్షల కిలోవాట్లు శక్తిగల ఒక factory ని పెట్టబోతామని అంటే మన ఇండియాలో ఉన్న Atomic Commission వారు మూడు లక్షల capacity కలది కాదు, 12 లక్షల కిలోవాట్ల శక్తిగల Atom power Plant ను పెట్టవలసి ఉంటుంది. అలాంటివి నాలుగో, అయిదో పెట్టవలసి ఉంటుందని అన్నారు. సరే. అది నాలుగో, అయిదో వారి ఇష్టము. మనకు మాత్రము అయిదవది Electric Plant ను తయారు చేసుకోవాలని అనుకున్నాము. మనకు కావలసినంత బొగ్గు ఉన్నది కనుక Thermal factory కావాలని అడగాలని అనుకున్నాము. సరే వారికి atom power plant ను ఇస్తే దానితోబాటు మనకు electricity ని తయారు చేసుకోటానికి గాని, మనయొక్క hydro electricity Project కోసము కాని ఇవ్వాలని కోరవలసి యుంటుంది. పోనీ, దానికంటే చౌకగా వస్తుందని అంటే ఈ తృతీయ ప్రణాళికలోనే atom power plant, electric power station కంటే తక్కువఖర్చు ఏమీకాదు. నాల్గవ పంచవర్ష ప్రణాళిక, అయిపోయి అయిదవ పంచవర్ష ప్రణాళిక వచ్చేటప్పటికి ఖర్చు తగ్గితే తగ్గవచ్చు. కాబట్టి మద్రాసు ఆర్థికమంత్రి సుబ్రహ్మణ్యంగారు ఎలాగైనా plan తీసుకుని అన్ని ఆ period లోగా సాధించటానికి పట్టుపట్టారు. ఆ విషయం కూడ మన ప్రభుత్వము జ్ఞాపకము ఉంచుకోవాలి. వారికి ఇస్తారు. ఇవ్వరు అనే సమస్య కాదు. ఎందుకంటే మద్రాసు రాష్ట్రము బొంబాయితో పోల్చుకుంటే, బెంగాల్‌తో పోల్చుకుంటే, అది పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతమా ? ఏ రాష్ట్రము అయినా వెనుకబడి ఉన్నప్పుడు దానిని అభివృద్ధి పరచటానికి, కావలసినంత ప్రాధాన్యము ఇవ్వవలసి ఉంటుంది. ఆ సిద్ధాంతమును దృష్టిలో పెట్టుకుని మన ఆంధ్రరాష్ట్రములో ఉన్న వెనుకబడిన ప్రాంతములు వెనువెంటనే అభివృద్ధి పరచుకోటానికి అవకాశములు కలుగజేసుకోవాలి. ఇప్పటికి పది సంవత్సరములుగా మన ఆంధ్రప్రాంతానికి అన్యాయములు జరుగు

తున్నప్పటికినీ, ఇక ముందు అయినా మన రాష్ట్రములో ఉన్న వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసుకోటానికి మంత్రివర్గము గట్టిగా ప్రయత్నము చేస్తారని నాకు నమ్మకము ఉన్నది. వీటిని సాధించటానికి ముఖ్యమంత్రిగారు ఏ ఏ చర్యలు అవసరమో, అవి అన్ని తీసుకోవాలని నా అభిప్రాయము. సరే. మంత్రిగారికి వెనుక కాంగ్రెసు పార్టీబలము ఉన్నదని ధైర్యముతోనైనా ప్రయత్నిస్తారని అనుకుంటాను. సరే. కేరళ ప్రభుత్వము అంటే అది కమ్యూనిస్టు ప్రభుత్వము గనుక, దానిని త్రోసివేస్తే త్రోసివేసి ఉండవచ్చు. కాని మనకు యిక్కడ కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నది. దీనిని ఎట్లా త్రోసివేస్తారో చూస్తాము. లేకపోతే ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు అభివృద్ధి చెందాలి అని ఆంధ్ర కాంగ్రెసు నాయకులు కోరుతున్నారని వారు గుర్తిస్తారనుకుంటాను, సుబ్బారెడ్డిగారు, అంత ఎత్తు, ఒడ్డుపొడుగు కలవారు కోరుతున్నారంటే, వారు కమ్యూనిస్టులలో చేరినారని కేంద్రప్రభుత్వమువారు ఈ కోరికలను త్రోసివేస్తే అప్పుడు మనము చేయగలిగినది ఏమీలేదు. అందువల్ల ఇప్పుడు కాంగ్రెసు పార్టీయే అధికారములో ఉన్నది గనుక, మన తృతీయ పంచవర్ష ప్రణాళిక ప్రారంభించేలోగా, అంటే 1960 సంవత్సరము ఆఖరు అయ్యేలోగా, ఈ ప్రణాళిక స్వరూపము ఎట్టిదో తేల్చాలి. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అని కాకుండా, ఇంత పెద్ద మెజారిటీ ఉన్న కాంగ్రెసుపార్టీ నిర్వహిస్తున్న రాష్ట్రప్రభుత్వముగా ఈ పరిశ్రమలు మాకు ఖచ్చితముగ అవసరము అని పట్టుపట్టి కోరుతున్నప్పుడు, బైట ఉన్న ఇతర పార్టీలుకూడ మనకు అన్యాయము జరుగుతున్నవని తెలుసుకున్నప్పుడు, భారతదేశములో అభివృద్ధి చెందిన ఇతర ప్రాంతాలతోబాటు మన ఆంధ్రప్రదేశ్‌నుకూడ ముందుకు తీసుకునిపోవటానికి, మనకు కావలసిన పరిశ్రమలన్నీ చేర్చిన ప్రణాళికను రూపొందింపజేయటానికి మంత్రివర్గము గట్టిగా పట్టుపట్టాలి. ఇతర విషయములను గురించి ఎక్కువగ మాట్లాడదలచుకోలేదు. మన రాష్ట్రప్రజలందరికీ ఉపయోగించటానికి, ధనవంతులు, పేదలు అనే భేదభావములను తగ్గించటానికి భేదాభిప్రాయములు ఉన్నప్పటికినీ, ఈ పరిశ్రమలను సాధించుకునే విషయములో, మన రాష్ట్రము ముందుకు పోవటానికి కమ్యూనిస్టు పార్టీతోసహా అన్ని పార్టీలవారు బలపరచటానికి సిద్ధముగ నున్నారు. కాబట్టి ఎటులనైనా మనకు కావలసిన పరిశ్రమలు తృతీయ ప్రణాళికలో చేర్పించటానికి గట్టి ప్రయత్నము చేయవలసిందిగా మంత్రివర్గమును కోరుతూ ముగిస్తున్నాను.

*శ్రీ ఎన్. వెంకయ్య : అధ్యక్షా, మంత్రిగారు యీ తీర్మానమును ప్రవేశపెట్టినందుకు వారిని అభినందిస్తున్నాను. వారు వొంటరిగనే పోరాడక అన్ని పార్టీలవారూ ఏకగ్రీవంగా సమైక్యంగా పోరాడటానికి అవకాశం కల్పించి

సందుకు వారిని అభినందించక తప్పదు. ఐతే కేంద్రప్రభుత్వ విధానంలో మనకు న్యాయం సమకూరుతుందా అనేది సందేహాస్పదమైన విషయం. భారత దేశంలో డీసెల్ ఇంజనుల ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడానికి విశాఖపట్టణం ఎంతో తగిన ప్రాంతం. సహజమైన ఒనరులు కలిగిన నౌకా నిర్మాణ కేంద్రం అక్కడవున్నది. సముద్ర తీరప్రాంతం. విద్యుచ్ఛక్తి విస్తారంగా లభ్యమౌతుందక్కడ. విదేశాలతో వర్తక వాణిజ్యాలు సాగించడానికి ఎంతో అనువైన చోటది. అక్కడ డీసెల్ ఇంజన్ ఫ్యాక్టరీని నెలకొల్పడానికి ఎన్నో సంవత్సరములనుంచి మన ప్రభుత్వం ప్రయత్నిస్తున్నప్పటికీకూడ కేంద్రప్రభుత్వంవారు ఇంకవరకూ అందుకు శాంక్షన్ యియ్యలేదంటే మన రాష్ట్రాన్ని ఎంతగా నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థమౌతుంది. చెరకు పిప్పితో కాగితం తయారుచేసే పరిశ్రమ విషయం ఆలోచించండి. భారతదేశంలోకల్లా పెద్దదైన షుగర్ ఫ్యాక్టరీ మన బోధన్‌లో వున్నది. బోధన్‌లో కాగితం ఫ్యాక్టరీ పెట్టి హెచ్చు ఖర్చులేకుండా సులభంగా కాగితాన్ని తయారుచేయించే అవకాశం వున్నప్పటికీ ఎంతో కాలంగా యిలా తాత్సారం చేయడం బాగుండలేదని మనవి చేస్తున్నాను.

మన రాష్ట్రంలో ఎన్నో ఖనిజా లున్నాయి. నదీనదా లెన్నో గలవు. వీటన్నిటిద్వారా ఎంతో విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయడానికి అవకాశ మున్నది. విద్యుచ్ఛక్తి పరికరాల నిర్మాణానికి ఫ్యాక్టరీని నెలకొల్పమని కేంద్రప్రభుత్వం వారని కోరినప్పటికి వారు మనకు ఆ పరిశ్రమను మంజూరు చేయకపోవడం విచారకరం. మన రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందవలెనంటే విద్యుచ్ఛక్తి హెచ్చుగా కావాలి. విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి కావలసిన సాధన సామగ్రిని పరికరాలను మనమే తయారు చేస్తున్నట్లయితే మనకు ఎంతో ద్రవ్యం మిగులుతుంది. విదేశీ మారకం ఇబ్బంది లుండవు. షెల్ కూల్ వంటిది సింగరేణిలో లభ్యమవుతున్నది. మామూలు బొగ్గు టన్ను 45 రూ. లు వుంటే ఇది 27 రూాలు మాత్రమే వుంటుంది. దీనిద్వారా విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయడానికి అవకాశ మున్నది. ఇట్టి నాశరకం సంపదను వుపయోగించి విద్యుచ్ఛక్తి, ఉక్కు మొదలైనవాటిని మనం సంపాదించుకోగలుగుతాం. ఆంధ్రదేశం కేవలం ధాన్యాగారమే కాదు. రత్నగర్భ కాకపోయినా, ఖనిజగర్భ అని చెప్పవచ్చు. రాపూరు నుంచి పార్వతీపూర్ వరకు బెల్ట్‌గా మంచి ఏరియా వున్నది. ఎన్నో ఖనిజములు లభ్యమవుతూ వుంటాయి. ఈ ఖనిజములను వెదికితీసి దేశ ఆర్థికస్థితిని మెరుగుపరుచుకొనే అవకాశాలెన్నో వున్నాయి. మనరాష్ట్రంలో యినుపరాయి మిక్కిలిగా లభ్యమౌతుంది. నూటికి 45 వంతుల నుంచి 60వంతుల వరకు ఇనుము లభ్యమయ్యే రాళ్లు వున్నాయి. ఈ ఖనిజాన్ని వుపయోగించి దుక్కయినుము, ఉక్కు మొదలైనవి తయారుచేసే ఫ్యాక్టరీని మన రాష్ట్రంలో

ఏర్పాటుచేయవలసిన అగత్యమున్నది. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్ర అవసరాన్ని గుర్తించినట్లు లేదు. కేంద్రప్రభుత్వం వారి స్కీములను బట్టి చూచినట్లయితే ఇంతలో మనకు ఇనుము ఉక్కు తయారుచేసే ఫ్యాక్టరీ మన రాష్ట్రంలో నెలకొల్పబడే అవకాశమున్నట్లులేదు. కనీసం ప్రయివేట్ రంగంలో నైనా వ్యక్తులు చిన్నచిన్న యినుప కర్మాగారాలు ఏర్పాటుచేసుకొనే వీలు కలిగించవలసివున్నది. ఆవిధంగా చేసినట్లయితే కొంతవరకైనా మనం పారిశ్రామికంగా ముందడుగు వేయకలుగుతాం. ఉక్కు ఇనుప దిమ్మలు తయారు చేయడానికి వ్యక్తులు చిన్న చిన్న కర్మాగారాలు ఏర్పాటుచేసే విషయంలో ప్రభుత్వం దోహద మీయవలెనని కోరుతున్నాను.

మన రాష్ట్రంలో ఇనుపరాయి, బొగ్గు విశేషంగా లభ్యమవుతున్నాయి. వాటిని ఉపయోగించి ఎన్నో పరిశ్రమలను ఏర్పాటుచేసే అవకాశమున్నది.

మైసూరులో భద్రావతీ వద్ద ఇనుము ఉక్కు తయారుచేసే ఫ్యాక్టరీ ఉన్నది. అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా ఫ్యాక్టరీలు ఏర్పాటుచేయవలసి వున్నది. ఆంధ్రదేశంలోని ఖనిజసంపదను సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రజాభ్యుదయం సాధించగలుగుతాం. ఇందుకు ప్రయివేటు రంగంలోకూడా వ్యక్తులకు ప్రోత్సాహ మీయవలసియున్నది.

మన రాష్ట్రంలో కలబందనార, జనపనార, గోగునార విస్తారంగా లభిస్తాయి. వాటిని ఉపయోగించి ఎన్నో రకాలు వస్త్రాలను కూడా తయారు చేయించే అవకాశమున్నది. ఈ పరిశ్రమలలో ప్రయివేటువ్యక్తులకు ప్రోత్సాహ మిప్పించవలెనని కోరుతున్నాను. వెన్న, ఆవుపాలు వంటి బలవత్తరమైన పోషక పదార్థాలు వేరుశనగలో వున్నట్లు పరిశోధనలవల్ల ఋజువైంది. మనరాష్ట్రంలో వేరుశనగ విస్తారంగా లభిస్తోంది. మానవుల ఆహార పదార్థముల సంబంధించేకాక పశువులకు పుష్టి కలిగించే ఆహార పదార్థం వేరుశనగ పిండి. వేరుశనగ నూనెతో సబ్బులు మొదలగు పరిశ్రమలను ఏర్పాటుచేయవచ్చు. వేరుశనగపిండి భూములకు మంచి ఎరువు. ఇక ఎన్నో విధముల ఉపయోగపడే వేరుశనగను మనం సద్వినియోగంచేసుకోవాలి. రాయలసీమలో గాని, తెలంగాణాలో గాని, విశాఖపట్నం శ్రీకాకుళం జిల్లాలో గాని ఎంతో వేరుశనగ ఉత్పత్తి అవుతున్నది. దానిని మనము సరిగా ఉపయోగించుకుంటే, మన దేశ సంపద అధికమౌతుందని, గ్రామాలు అభివృద్ధి చెందుతాయని నా విశ్వాసం.

వేరుశెనగపిండి ఉత్పత్తి ఎక్కువగా ఉన్నది. వెనుకబడిన ప్రాంతాలలో వేరుశెనగ ఉత్పత్తి ఎక్కువగా జరుగుతున్నది. అలాంటప్పుడు ఆ పరిశ్రమ మీద దృష్టి ఉంచుకోవడము చాలా అవసరము. విశాలమైన సముద్రతీరము,

600 మైళ్ళకు పైగా మనకు ఉన్నది. ఆ తీరాన్ని నౌకాయానానికి ఉపయోగించుకోవడం చేతకాక పోవడమేకాక, చేపలుబట్టి ఆహారమునకు ఆహార ఉత్పత్తికి ఎరువుగా ఉపయోగించే చేపలపిండి తయారు చేయుటకు రకరకాల పరిశ్రమలను స్థాపించడానికి అవకాశమున్నా అటువంటి చేపల పరిశ్రమలను పెట్టడానికి ఆలోచిస్తున్నారా? లేదు అనేది స్పష్టము. కేరళలో అలాంటి పరిశ్రమలు వున్నాయి. వాటిని తెలుసుకొని మనంకూడా ఇక్కడ వాటి నిర్మాణానికి ప్రయత్నము చేస్తే చాలా మంచిది. అలాగే చేపల నూనెవలనకూడా ఎన్నో అమూల్యమైన మందులు తయారు చేయవచ్చును. లోటుపడిన ఆహార పదార్థాలను దానితో పూర్తిచేయడానికి అవకాశం వున్నదని, అది ఎంతో శక్తిని ఇస్తుందని శాస్త్రజ్ఞులందరు వెల్లడించిన విషయమే. నూనె తీయుటకు కూడా తగిన పరిశ్రమలు లేవు. అలాగే చెప్పుకొంటూపోతూవుంటే ఏమిటి ఆంధ్ర ప్రదేశ్‌లో అభివృద్ధి చేసుకోడానికి అన్ని అవకాశాలు వున్నా ఏమిచేయలేకుండా పోతున్నామే అనే విచారము కలుగుతుంది. కేవలం ఆహార పదార్థాలను కొన్నిటిని పండించుకొనే స్థితిలోనే ఉన్నామే! ఈ స్థితికి కారణం ఏమిటి? ఏ private వ్యక్తులయినా ముందుకు రారా, రాలేరా అంటే, అనేకమంది వచ్చినవాళ్ళు వున్నారు. వాళ్ళకు లైసెన్సులు అడ్డము వస్తున్నాయి, ప్రభుత్వ ప్రోత్సహాము లేకపోతున్నది. వారు కొంత పెట్టుబడి పెట్టుకోగల శక్తి ఉన్నప్పుడు ప్రభుత్వము కూడా కొంత సహాయము చేస్తే పూర్తిగా ముందుకు వచ్చి పని చేయడానికి తయారుగా ఉంటారు. అయితే పబ్లిక్ రంగమా, ప్రయివేటు రంగమా, ఏమిటి అనే మీమాంస రావచ్చు. పబ్లిక్ రంగములో మనకు శక్తి సామర్థ్యాలు ముఖ్యముగా పెట్టుబడిశక్తి ఉంటే, ముందుకు వచ్చి నిర్మాణం చేయడానికి మాకేమీ అభ్యంతరంలేదు. వారి కా శక్తి లేదు. కాని ప్రయివేటు శక్తిని నిరుపయోగం చేయడం మాత్రం మేము సహించలేకుండా ఉన్నాము. ప్రయివేటు శక్తి ఎంతో ఉంటేకూడా దానిని ఉపయోగించుకోలేకుండాఉన్నారు. కావాలని license లకు వచ్చినవాళ్లకుకూడా licenses ఇవ్వకుండాఉంటున్నారు. పైగా కేంద్రప్రభుత్వము ప్రజాస్వామికము అనే పేరు చెప్పుతూ నియంతృత్వాన్ని చెలాయిస్తున్నది. ఒకే ఒక నిదర్శనం చెప్పుతాను. ఈరోజున plan తయారు చేస్తున్నాము. అది శాసనసభలు తయారుచేస్తున్నాయా, రాష్ట్ర ప్రభుత్వాలు తయారుచేస్తున్నాయా, ఎవరు తయారుచేస్తున్నారు? కేంద్ర ప్రధానమంత్రి గారికి గొప్ప విశ్వాసం గలవారు, ప్రవీణులు కొంతమంది తయారుచేస్తున్నారు. అది శాసనసభలలో చర్చింపకుండా, శాసనసభల అభిప్రాయాలు తెలుసుకోకుండా ప్రజల శక్తి సామర్థ్యాలు, వారి అభిప్రాయాలు తెలుసుకోకుండా నిర్బంధంగా అందరి నెత్తి మీద రుద్దడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అన్ని రాష్ట్రాలను, రాష్ట్ర ప్రభుత్వాలను, తరువాత రాష్ట్ర ప్రభుత్వాలనే గాక అందరి ప్రజలను

కూడా తమ స్కీమును నిర్బంధంగా అంగీకరించేలాగు ప్రయత్నాలు చేస్తున్నారు. పోనీ, ప్రతి రాష్ట్రానికి ఆశపోతుతనం అంటూ ఉంటుంది నాకు ఇంత కావాలి, నాకు అంత కావాలి అని. కనుక వారి శక్తికి మించిన ఆశలను పెట్టుకొని ఎక్కువ మొత్తాలను కోరుతున్నాము అంటారా, ఇదిగో ఇంత మొత్తాన్ని యీ రాష్ట్రానికి కేటాయిస్తున్నాము. లేకపోతే ఈ పరిశ్రమలను మీ ప్రాంతములలో ఏర్పాటు చేయడానికి అవకాశం ఉన్నది. అని ఒకటి తరువాత ఒకటి పెట్టుకోడానికి ప్రయత్నం చేస్తాము. వీటి విషయములో ఇంత మొత్తం మీకు కేటాయిస్తాము, వాటి విషయం మీరు చూచుకుంటూ మీకు ఇంత **grant** మాత్రం మేము ఇస్తాము అని కేంద్ర ప్రభుత్వము ఎందుకు అన కూడదు? పోనీ, మన శక్తిని ఇంతే అని పరిమితం చేయడం వారి చేతుల్లో పెట్టుకొన్నా, మిగతా విషయాలలో మన కెందుకు స్వాతంత్ర్యం ఇవ్వకూడదు? ఆ విధముగా ఇవ్వడం లేదు. ఇది నియంతృత్వము యొక్క లక్షణము. ఈరోజున కేంద్రప్రభుత్వము నియంతృత్వ ధోరణిలో నడుస్తున్నదే గాని, ప్రజాస్వామికము కాదు. ప్రజాస్వామికమును ఒక విధముగా ఖూనీచేయడమే ఇది అని మీ అంద రికి మనవి చేస్తున్నాను. మన విధానాలను చక్కగా ఆలోచించి నిర్మాణ యుతంగా ఏర్పాటు చేసుకొంటే తప్ప, లేకపోతే కేంద్రప్రభుత్వము, మనము ఎంత ఆవేదనపడినా, మనం ఎన్ని తీర్మానాలు ఏకగ్రీవంగా పంపించుకొన్నా, మన మంత్రిగారు ఆవేదనాభరితమైన హృదయంతో ఆఖరుకు సత్యాగ్రహంగాని ఇంకేదైనాగాని చేసి మన అభిప్రాయాలు వ్యక్తీకరించినా, ఫలితం ఉండదేమో అని నేను సంశయపడుతున్నాను. అలాంటి సంశయం పోవాలంటే, తీవ్రంగా కృషిచేయక తప్పదు. మంత్రిగారు తమకు ఉన్న అవకాశాలను బట్టి తీవ్రంగా కృషిచేయడమేగాక, ప్రయివేటు వ్యక్తులు చిన్నచిన్న పరిశ్రమలు స్థాపించ డానికి ముందుకు వచ్చినప్పుడు వారికి లైసెన్సులు ఇచ్చి చిన్నచిన్న పరిశ్రమలకు దోహదం ఇస్తూ తమకు ఉన్న ఆర్థికశక్తినిబట్టి ప్రైవేటుశక్తినికూడ వినియోగించి పరిశ్రమలను పెంచడానికి ప్రయత్నం చేస్తారని నమ్ముతున్నాను. స్వయంపోషకం అంటే, రాష్ట్రానికి సరిపడిన వుత్పత్తులు జరుగుతున్నా, బియ్యము పరిశ్రమ, బియ్యము మిల్లులు, సిమెంటుపరిశ్రమ, మోటారురవాణా పరిశ్రమలమీద దృష్టి పెట్టుకోకుండా నిర్వహణకై తమకువున్న స్వల్పశక్తిని వినియోగింపచేయడానికి ప్రయత్నం చేయకుండా అందుకు వుపయోగింపబడే డబ్బు మిగతా పరిశ్ర మలు ఉపయోగించడానికి, ప్రయత్నము చేస్తే, ఇంకా ఎక్కువ పరిశ్రమలు స్థాపించడాని అవకాశం ఉంటుంది. గవర్నమెంటు శక్తివంతమైనటువంటి పబ్లిక్

శక్తి లేనప్పుడు ప్రయివేటు శక్తిని నిరుపయోగం చేయవద్దు అని ప్రభుత్వానికి మనవిచేస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య. అధ్యక్షా, ప్రభుత్వ తీర్మానమును నేను హృదయ పూర్వకముగా బలపరుస్తున్నాను. మన పరిస్థితి ఆలోచించుకొంటె, చాలా విషాదస్థితిలో ఉన్నామనే చెప్పాలి. పంటలలో చాలా అభివృద్ధిగా ఉన్నాము. ఎవరు వచ్చినప్పటికినీ, మీ ధాన్యం మాకు పంపించండి అని అంటూ వుంటారు. ఇక్కడ తిన్నారాలేదా అనేది వారికి అవసరంలేదు. ఒక విధంగా చూస్తే మనకు surplus అనే చెప్పాలి. ఎందువల్లనంటే, మనకు industries ఏవీ లేనందువల్ల ప్రజలకు పనులు లేవు, కూలిలేదు గనుక వారికి కొనుక్కొనే శక్తి లేక ధాన్యం మిగిలిపోతే అది surplus అయిపోయి ఎత్తుకొనిపోతున్నారు. ఆ విధంగా surplus అంటున్నాను. నిజముగా మనకుకూడా ఇవతల వ్యవసాయముతో పాటు పరిశ్రమలుకూడా ఉంటే, పారిశ్రామిక జనము ధాన్యం కొనుక్కొని తినడం మొదలుపెడితే, ఇతరులకు ఇచ్చేటటువంటి సన్న బియ్యం బొంబాయికో మరో చోటికో పంపించవలసినటువంటి గతి మనకేమీ పట్టదు. అంతకన్నా మనం బాగానే తినగలము. కాని మన ప్రజలు కొనుక్కొనే తాహతు లేనటువంటి స్థితిలో ఉన్నారు. పైగా మనదేశములో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో ఖనిజ సంపద అపారంగా ఉన్నది. తీసేకొద్దీ బయటికి వస్తున్నది. దీన్నిగురించి ఒకప్పుడు సంతోషించాము. ఎందుకంటే, ఇంగ్లీషువాళ్ళు మన నీళ్ళు ఎత్తుకొని పోలేదు. ఖనిజ సంపదను ఎత్తుకొనిపోలేదు. ఈ రెండు మిగిలినవి. వీటిని ఈనాడు కాకపోయినా రెండోతరమైనా వాడుకొనవచ్చుననే విశ్వాసంతో కాస్తయినా సంతృప్తిగా ఉన్నాము. నీళ్ళు వాడుకొంటున్నాము. ఈ నీళ్ళనుంచి వచ్చేటటువంటి లాభము మేము పొందాలి అని ప్రతివాడు మాకు ధాన్యం కావాలి మాకు ధాన్యం కావాలి అని మన నెత్తిమీద పడుతున్నాడు. నేను ఈ విషయములో ఒక సూచన చేస్తున్నాను. ఎవరు ధాన్యం కావాలన్నా "మీకు ధాన్యం కావాలంటే, మాకు పరిశ్రమలు ఇవ్వండి, అప్పుడే ధాన్యం ఇవ్వగలుగుతాము" అని అడగవలసింది మొట్టమొదటి point. మనకు ఖనిజ సంపద చాలా ఉన్నది. గ్రేడీ అనే ఆయన యుద్ధ సమయములో ఒక రిపోర్టు తయారుచేశాడు. దాంట్లో బస్తరును గురించి, అక్కడ 175 కోట్లు మిలియన్ల ఇనుము అక్కడ ఉన్నది. అది ఆంధ్రప్రదేశ్ ది అని వారు వ్రాసి ఉన్నారు. కాని Boundary Commission వారు re-organisation లో దానిని గురించి ఎవరు అడగనందువల్ల అది కాస్తా మధ్యప్రదేశ్ కు పోయింది. ఆ map చూస్తే అది అసమగ్రంగా కనిపిస్తుంది. న్యాయంగా అది మనకు రావాలి. అది గనుక మనకు పూర్తిగా వచ్చేటట్లయితే, ఇప్పుడు మనం అనుకొన్నటువంటి ప్రాధానమైన తీర్మానం ప్రకారం

Iron factory పెట్టితీరాలి. ఎందువల్లనంటే మనం చివరకు వలస దేశం అయి పోతామేమో అనే భయం వస్తున్నది. మనము తయారుచేస్తూవుండే ఇనుము అటు గోవాకు పంపిద్దామా, బందరుకు పంపిద్దామా, విశాఖపట్టణమునకు పంపిద్దామా అనుకొంటే, ఆ ఊర్లకు కాదు; పంపించేది. ఆ ఊరుమీద ఏదేశాలకు పంపిస్తామని మనము ఆలోచించుకోవడంలో మనపని ఏమవుతుంది అంటే కోత కోయడమే అవుతుంది. అందువల్ల మన దేశములో మనరాష్ట్రములో ఉన్నటు వంటి ఇనుము మనమే ఎందుకు తీసుకోకూడదని నేను ఇదివరకు అడిగాను ఇందాక సుందరయ్యగారు మాట్లాడుతూ ఒకమాట చెప్పారు. సుబ్రహ్మణ్యం గారు ఎంత confident గా తనయొక్క Budget speeches లో చెప్పారు అనే దాన్ని గురించి చెప్పారు.

"Preliminary arrangements are under way for establishing a steel plant for utilising the legnite. The Government of India have already constituted a technical Committee to go into this question."

అయితే ఒకటి ఉన్నది. సవతితల్లి పోరుమాదిరిగా మనకు రాలేదని దిగులు పడి, వారికి వచ్చిందని దిగులుపడ దలచుకోనలేదు. కాని వారు అడుగుతున్నప్పుడు మన ప్రభుత్వమునకు జ్ఞాపకములేదా అని అడుగుతున్నాను. వారు అడిగినా, వీరు అడిగినా, ఎవరు అడిగినా ధాన్యం వచ్చేటప్పుడు మొదట ఆంధ్ర దేశం కేపిటల్ లో కనపడుతుంది. కాని కరువులో ఆంధ్రను ప్రథమంగా చూపిస్తున్నారు. అందువల్ల ఈ imbalance పోవాలంటే ఇది వలసదేశం కాకుండ చూడాలి. ఎప్పుడూ వస్తువులు తయారుచేసి ఇతర రాష్ట్రాలకు అమ్ముకోనడమే మన పని అయినట్లయితే చివరకు ఏమీలేని స్థితికి తయారు అవుతాము. మనము డెవలప్ కావలసిన స్థితిలోకి రావడం లేదు. మన రాష్ట్రంలో ఇదివరకు ఉన్న వ్యవసాయజీవితమే ఉంటున్నది. అందువల్ల మనకు steel plant కావాలనే డిమాండ్ ను పూర్తిగా అంగీకరిస్తూ ప్రభుత్వాన్ని బలపరుస్తున్నాను. మన రాష్ట్రమునకు నాలుగయిదు plants కావాలన్నాము. పత్రికలలో చూస్తే మనకు ఒక ప్లాంట్ వచ్చినట్లే కనపడుతుంది. కాని practical గా చూస్తే ఎక్కడా కనపడదు. ఇది ఎట్లా ఉన్నదంటే ఒకప్పుడు ఎండాకాలములో వర్షము వచ్చినట్లే ఉంటుంది ; మేఘాలు వస్తూ ఉంటాయి; పోతూ ఉంటాయి ; వర్షం కురవదు ; ఎండమాత్రం మిగులుతూ ఉంటుంది; అదే పద్ధతిలో మనరాష్ట్రం సంగతి ఉన్నది. పొగాకు గురించి ఆలోచిస్తే మన పొగాకు ఇతరదేశాలలో అమ్ముతున్నారు. దానివలన డబ్బు వస్తున్నది. అందుచేత ఆంధ్రదేశం జ్ఞాపకం ఉంటుంది కనుక టి. టి. కృష్ణమాచారిగారిని వెళ్ళి పొగాకు సంగతి ఆలోచించమని అడిగారు. నేను చెప్పినది - అసలు ఆలోచించవలసిన అవసరం ఏమి ఉన్నది?

పొగాకు మన రాష్ట్రములో తయారవుతున్నప్పుడు దానివలన 18 వేలమంది కార్మికులు బ్రతుకుటకు అవకాశం కలిగింది. అందువల్ల పొగాకు ఫ్యాక్టరీ మనకు ఎందుకు రాదు అని అడుగుతున్నాను. సెంట్రల్ గవర్నమెంటువారు ఇక్కడ ఎందుకు పెట్టరు? ప్రైవేటు సెక్టర్‌లో అక్కరలేదంటే సెంట్రల్ గవర్నమెంటువారినే పెట్టమనండి. అసలు ప్రైవేటు సెక్టరా? పబ్లిక్ సెక్టరా? అనేది సమస్య కాదు. ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు అధికంగా పెట్టాలనేది సమస్య. అందువల్ల పొగాకు ఫ్యాక్టరీ పెట్టవలసిన అవసరం ఉన్నది. Milk Powder Factory పెడుతున్నాము అంటున్నారు. అది పూర్తి కావడం లేదు. మనకు బంగారం ఉన్న ప్రాంతం కోలారుసంగతి తేల్చకుండ అవతల ఉంచారు. అనంతపురం జిల్లాలో బంగారం వస్తోందని అన్నారు. దానిని గురించి కేంద్ర ప్రభుత్వం ఎందువల్ల పరిశోధన చేయించరు? అది అడిగితే కోర్ ప్రాజెక్టు మనకు లేదు అన్నారు. కోర్ ప్రాజెక్టు లేకపోవడానికి మనకర్మం ఏమిటి? అంతకన్న అతి కోరుగా ఉన్నామే మనము! మెరపకాయను తలచుకుంటే గుండె పగిలిపోయే కోరు వస్తున్నదే! కాని అది వారికి జ్ఞాపకం రావడంలేదు. ఇతరదేశాల నుంచి వచ్చే సరుకు ఏదీకూడ మన రాష్ట్రానికి రావలసిన అవసరంలేకుండా చేసుకోవాలి. చిన్న చిన్న పరిశ్రమలు అడిగినప్పటికి కూడ ఇది కోర్ ప్రాజెక్టులో ఉన్నది, మీకు లేదు అంటున్నారు. మన గతి ఎంతవరకు వచ్చినదో చూడండి. ఆల్ ఇండియా కాంగ్రెస్‌కు ప్రెసిడెంటు గానో, కేంద్రప్రభుత్వములో మంత్రులుగానో వేస్తున్నారు- అని అంటున్నారు గాని, పదవులు మనకు యిచ్చి, పనులు మాత్రం యితరులకు చేసే కొత్తపద్ధతి వచ్చిందేమోననే భయం ఉన్నది. అందువల్ల మనం గట్టిగా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉన్నది. ఇది parochial తత్వంకాదు, స్థానిక తత్వంకాదు, భాషాభిమానం కాదు. దురభిమానంకాదు. తన కాళ్ల మీద నిలబడి ఖచ్చితంగా బ్రతకదలచుకొన్న జాతి తనకున్న potentialities అన్నీ ఉపయోగపరచుకోవాలి, మానవ సంపదను ఉపయోగపరచుకోవాలి. ఇందాక ముఖ్యమంత్రిగారు చెబుతూ జోనల్ కౌన్సిల్‌లో ఆలోచించామని చెప్పారు. Manpower గురించి ఆలోచించామన్నారు. అయితే manpower కు కావలసిన capacities ఏమి పెంచారు? అని అడుగుతున్నాను

*(Mr. Speaker in the Chair)*

మన రాష్ట్రములో వ్యవసాయమే కాకుండ industrial development వచ్చినప్పుడు technical people పెరుగుతారు. లేకపోతే ఇంజనీర్లు పెరగడంలేదు అని అంటే ఉద్యోగాలు ఎవరు యిస్తున్నారు? బొంబాయి నగరంలో చూస్తే ఒకడు మొట్టమొదట గుమాస్తాగా జేర్తాడు, ఆ తరువాత మరురోజునే రిజిగ్నేషన్ యిచ్చి వ్యాపారములో చేరుతున్నాడు. అది మంచిదే,

కాదని చెప్పుటలేదు. నేను మనవిచేసేది అసలు మన ప్రభుత్వానికి ధైర్యంలేదని చెబుతున్నాను. మొత్తంమీద ఇప్పుడు కొంత ధైర్యం వహించారు. ఇవాళ ఉన్న పరిస్థితులలో ప్రభుత్వం ఈవిధంగా కృషిచేయుట చాల సంతోషం. అందుకు ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. మన వెంట ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం అంతా ఉన్నది. దానికి కావలసిన ఉద్యమం కూడ నడుపుదాము. కేంద్రప్రభుత్వం మీద వత్తిడిచేసి మనకు కూడ పరిశ్రమలు తీసుకురావడం అవసరం. మనరాష్ట్రం వ్యవసాయికంగానే కాకుండా పారిశ్రామికంగా కూడ సమతుల్యంగా ఉందనే ఖ్యాతిని సంపాదించడానికి మనమంతా పూర్తిగా కృషి చేయాలని కోరుతూ, ముగిస్తున్నాను

*శ్రీ ఎమ్. హరిశ్చంద్రప్రసాద్ : అధ్యక్షా, ఈ సదవకాశము కలుగజేసి నందుకు ముందు తమకు నమస్కారములు అర్పిస్తున్నాను. ఈ పరిశ్రమల విషయములో కేంద్రప్రభుత్వం మొత్తం హిందూదేశములోని అన్ని రాష్ట్రములను ఒకే దృష్టితో చూడటము లేదనే విషయము ఎవరూ కాదనుటకు వీలులేదు. ఇండియాలో ఉన్న 14 రాష్ట్రములలో మన ఆంధ్రప్రదేశ్ జనాభాలో నాల్గవ స్థానాన్ని అలంకరిస్తున్నది. అయినప్పటికీ ఇండియా ప్రభుత్వమువారు ఏర్పాటు చేసే పెద్దపెద్ద పరిశ్రమలు ఏవీ ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పుటలేదు. ఇక్కడ ప్రాథమికంగా ఉన్న **raw-material** ను దృష్టిలో పెట్టుకొని ఏర్పాటుచేయుటకు అవకాశం ఉన్నప్పటికీ ఏమీ చేయుటలేదని చెప్పుటకు సందేహంలేదు. ముఖ్యంగా Engineering Industry విషయంలో ఈ రాష్ట్రంలో చాలా అవకాశములు ఉన్నవి ఏ Engineering Factory అయినా పెట్టాలంటే ప్రాథమికంగా అవసరమయినది స్టీల్. స్టీల్ లేకుండ industrial development ఉండదు. మన రాష్ట్రంలో steel industry కి అవకాశం ఉన్నది. పెద్ద స్కేలులో 50 కోట్లు, 60 కోట్లు కేపిటల్‌తో కాకుండా స్మాల్ స్కేలులో 10 కోట్ల రూపాయలతో ఏర్పాటుచేయడానికి అవకాశం ఉన్నదని శ్రీ మనూభాయ్‌షా గారు చెప్పడం పత్రికలలో చూస్తున్నాము. కనుక ప్రాథమికంగా అవసరమైన స్టీల్‌కు మన కేంద్ర ప్రభుత్వమువారు తప్పనిసరిగా మూడవ ప్రణాళికలో ఇక్కడ ఒక plant నెలకొల్పాలని, అందుకు మన ప్రభుత్వమువారు గట్టి కృషిచేయవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను.

Chemical Industries కు కూడ మనరాష్ట్రములో చాల అవకాశములు ఉన్నట్లు కొన్ని statistics ను బట్టి ఇక్కడ ఉండే ముడిపదార్థములను బట్టి కనిపిస్తున్నది. ఈ Chemical Industries విషయంలో కూడ ఆ మధ్యన ఇక్కడకు German Experts రావడం, మందులు చేసే పరిశ్రమల గురించి వారు పరిశీలనచేయడం జరిగింది. అయితే ఇక్కడ ఏవో ఇబ్బందులు ఉన్నవి.

అంటే వాటిలో నుంచి పోయే మలిన పదార్థములు అన్నింటిని విడిచిపెట్టుటకు తగిన అవకాశము లేదని అభిప్రాయం ఇచ్చినట్లు చెబుతున్నారు. అలాంటిదానికి అవసరమైన సాధనాలు తయారుచేసి సరైన వాతావరణం కల్పిస్తే అటువంటి Chemical Industries కు అవకాశం ఉన్నదని మనవిచేస్తున్నాను.

ఇక Agricultural Industries గురించి ఉన్నది. ఎప్పుడైతే Engineering Industry వచ్చిందో, దానితో బాటు మన వ్యవసాయ పనిముట్లు అభివృద్ధిచేయుటకు అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను.

మనకు రాజమండ్రిలో paper industry ఉన్నది. రెండవ ప్రణాళిక ప్రారంభంనుంచి దాని capacity 10 టన్నునుంచి 50 టన్నుకు పెంచుటకు ప్రయత్నం జరిగింది. దానికొరకు మన ప్రభుత్వం చాల ప్రయత్నం చేయడం, గత సంవత్సరం foreign exchange సంపాదించడం జరిగింది. మెషినరీకి ఈ మధ్య ఆర్డర్సు ఇచ్చారని విన్నాము. చాలసంతోషము. ఈ పరిశ్రమను సాధించే విషయంలో అసలు యింకొక లోపము విన్నాము. మన రాష్ట్రప్రభుత్వము వారు, దేనికైనా అవసరమైనప్పుడు, అనగా సకాలములో కేంద్రప్రభుత్వము వారి దృష్టిని మన రాష్ట్ర అవసరములకు ఆకర్షించలేకపోతున్నారని విన్న information బట్టి చెప్పగలుగుతున్నాను. మద్రాసు గవర్నమెంటువారు ఎప్పుడో మూడునాలుగు సంవత్సరముల క్రితమే బొంబాయిలో Atomic Research Station ప్రారంభమైనప్పటినుంచి, తమ రాష్ట్రములో కూడ Atomic Research Station కొరకు ప్రయత్నించడం, ఒక స్టేషన్ స్థాపించుటకు తగిన ఏర్పాట్లు చేసుకొనడం జరిగింది. అందుచేత ఏ పని చేయాలన్నా అప్పటికప్పుడు ప్రయత్నము చేయుటలో ప్రయోజనం లేదు. ఒక పని కావాలంటే మొట్టమొదటినుంచి గట్టి కృషి చేయగలిగినప్పుడు దానిని తప్పకుండ సాధించడానికి అవకాశం కలుగుతుంది. ఇవన్నీ ఈ హౌసులో చెప్పుట అవసరమని తోచే చెబుతున్నాను. ఏదైనా పొరపాటు ఉంటే క్షమించమని తమను కోరుతున్నాను.

ఇండియా గవర్నమెంటునుంచిగాని, ఇతర దేశాలనుంచి గాని Experts మన రాష్ట్రానికి investigation కొరకు వచ్చినప్పుడు మన రాష్ట్రప్రభుత్వము తగినమర్యాద యివ్వడము అవసరము. వచ్చినవారిని మన స్టేట్ గెస్టుహౌస్‌లో ఉంచుతున్నాము. వారికి తగిన ఛార్జి చేస్తున్నాము. మానవస్వభావం ఏమంటే, వచ్చినవారికి తగినంత మర్యాద చేయుటలో మనకు తగిన సహాయం ఉంటుందని నా అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నాను. కాబట్టి మన ప్రభుత్వంవారు ప్రత్యేకంగా డిపార్టుమెంటు ఏర్పాటుచేసి వచ్చినవారికి తగిన మర్యాదలు చేస్తే మనకు వారి సహాయం లభ్యమవుతుంది. లెక్కల రీత్యా గాని, కాగితాల రీత్యా గాని,

మనకు ఎన్ని అవకాశాలు ఉన్నప్పటికీ, వచ్చిన మనుష్యుల యొక్క మంచి అభిప్రాయాలు పొందకపోవడంవల్ల కూడ కొన్ని అవరోధాలు కలుగుతూ ఉంటాయని మనవిచేస్తున్నాను. దక్షిణ హిందూదేశంలో పరిశ్రమలను చూచి నప్పుడు, మద్రాసు, మైసూరు స్టేట్సుకు అవకాశంవస్తోంది. సంతోషించవలసినదే. కాని జనాభా ప్రాతిపదికపైన ఇండియా ప్రభుత్వమువారు ఖర్చుపెట్టి స్థాపించే పరిశ్రమల విషయంలో, తప్పనిసరిగా మన ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యత యివ్వ వలసినదని ఈ హౌసు ఏకాభిప్రాయంగా తెలియపరచుటకు ప్రత్యేకంగా మన పరిశ్రమల మంత్రిగారు ఈనాడు ఈ తీర్మానం ప్రవేశపెట్టడం చాల సంతోషం. వారికి నేను చాల ధన్యవాదములు అర్పిస్తున్నాను. మన ప్రభుత్వంవారు గత ములో ప్రయత్నం చేయలేదని కాదు. దానికి ఏవో ఇలాంటి కొన్నికొన్ని లోపాలు ఉన్నవి. ఇప్పటినుంచిఅయినా ఆ లోపాలను సవరించి, ఉత్సాహంగా, ధైర్యంగా ప్రయత్నం చేస్తే మూడవ ప్రణాళికలోనైనా కొన్ని సాధించ గలమని ఆశిస్తున్నాను. నాకు ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదములు అర్పిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ పి. సత్యనారాయణ (సామర్లకోట): అధ్యక్షా, చాలా విషయాలు చాలామంది చెప్పారుగనుక, నేను ఒక విషయం గురించి మాత్రమే మాట్లాడ తాను. భారతదేశములో ఇండస్ట్రియలైజేషన్‌కు ఒక బేసిక్ పాలిసీ ఉన్నది. పార్లమెంటులో 1949 వ సంవత్సరంలో బేసిక్ ఇండస్ట్రియల్ పాలిసీ డిక్లేర్ చేశారు. తరువాత దానిని రివైజ్ చేసి 1956 వ సంవత్సరంలో మరొక పాలిసీ డిక్లేర్ చేశారు. 1956 లో డిక్లేర్ చేసిన పాలిసీ అమలుజరుపుతుండగానే "ఈ అన్యాయాలు, గొడవలు జరుగుతున్నవి" అని మనము కొంత ఆందోళన చేయ వలసి వస్తున్నది. అందుకుకారణం ఆ పాలిసీ స్టేటుమెంట్‌లో కొన్ని లోపములు ఉన్నవి అని నేను అననుగాని, ఆ స్టేటుమెంట్‌లో అస్పష్టముగా విడిచిపెట్టిన భాగములకు గురిఅయి మనము నష్టపోతున్నామనే పాయింట్‌ను గుర్తుచేయ టానికి మాత్రమే నేను మాట్లాడుతున్నాను. 1946 వ సంవత్సరం పాలిసీ స్టేటు మెంటు దేనిని ఎంఫసైజ్ చేసిందంటే— ఇండస్ట్రీస్ సవ్యంగా నడవకుండా, రిహాబిలిటేషన్ అవసరమైనటువంటి విషయములో ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్నది. అర్‌యూజ్డ్‌గా కొంతభాగం ప్లాంట్ ఉన్నట్లయితే దానిని పునరుద్ధరించటానికి శ్రద్ధ తీసుకొన్నది. 48 వ పాలిసీ అంతటితో ఆగిపోయింది. 1956 వ సంవత్సర ములో ఆ పాలిసీ రివైజ్ చేశారు. ఎంఫసైజ్ మార్చారు. 56 వ సంవత్సరంలో చేసిన పాలిసీలో ఎక్స్‌పేన్షన్ ఆఫ్ ఇండస్ట్రీస్‌కు ప్రాధాన్యత ఇచ్చారు. మొత్తం నేషనల్ ఎకానమీకు బేసిక్‌గా ఉండే ఐరన్ అండ్ స్టీల్‌కు ప్రాధాన్యత ఇచ్చి, అది స్టేట్ సెక్టార్‌లో ఉండాలనే విషయాన్ని ఎంఫసైజ్ చేశారు. ఆ విధంగా

48 వ సంవత్సరంలో చేసిన పాలసీని మార్చారు. చాలా ఎక్కువ డబ్బు దీనికి కేటాయించారు. కాని, 56 వ సంవత్సరం పాలిసీ స్టేటుమెంట్ లో రీజియనల్ జస్టిఫికేషన్ అనే. ఒక పాయింటుమీద ఒకేఒక వాక్యం చెప్పి, అంతటితో సంతృప్తిచెందారు. ఏ ఏ ఇండస్ట్రీస్ స్థాపించాలి? ఏ ఏ రంగాలకు ఎట్లా కేటాయించాలి? అందుకు డబ్బు ఎక్కడెక్కడనుండి తేవాలి? దేనికి ప్రయారిటీ ఇవ్వాలి?—ఈవిషయాలన్నీ సమగ్రంగా చేచర్చించి, రీజియనల్ జస్టిస్ విషయంలో అస్పష్టమైన ఒకేఒక వాక్యం రాసి, అంతటితో సంతృప్తిచెందారు. "రీజియనల్ జస్టిస్ కూడ మేము మనస్సులో పెట్టుకొంటాము" అని చెప్పారు. అంతకంటే ఏమీ చెప్పలేదు. సాధారణంగా ఎక్కడైనా అసమానతలు ఉన్నప్పుడు, బలమైన వాడికి బలంలేనివాడికి పోట్లాటజరిగేటప్పుడు ఈ ఇద్దరిసంబంధాలను రెగ్యులేట్ చేయటానికి ఒక అస్పష్టమైన పాలసీ స్టేట్ మెంట్ ఉన్నప్పుడు అది ఎప్పుడూ బలమైనవాడికి ఉపయోగపడుతుంది. ఒకవైపున గోవిందవల్లభ్ పంత్, సంపూర్ణానంద్ ఉండి, మరొకవైపున గోపాలరెడ్డి, సంజీవయ్యగారు ఉండి సెంట్రల్ గవర్నమెంటుతో పోట్లాడినట్లయితే ఎవరు నెగ్గుతారు? మనమే నెగ్గుతామా? మనము నెగ్గలేము. ఆ తగాఫర్ లో మనం ఓడిపోతాము. మన దేశములో అసమానతలు చాలారకాలుగా ఉన్నాయి. సెంటర్ మీద బలమైనవాడి ఒత్తిడి చాలా ఎక్కువగా ఉన్నది. ఒక షిప్ యార్డ్ ఫలానాచోట పెట్టమని ఎక్స్పర్ట్ కమిటీ రికమెండ్ చేసిన తర్వాత కూడ, అందులో పాలిటిక్స్ ప్రవేశించి, అక్కడ పెట్టాలని, ఇక్కడ పెట్టాలని అంటూ, చిట్టచివరకు నిన్నగాక మొన్న కొచ్చిన్ లో పెడతామన్నారు. ఫర్టిలైజర్ ఫ్యాక్టరీ మా ప్రాంతంలో పెడితే రెండేళ్లలో ప్రొడక్షన్ మార్కెట్ లోకి తీసుకువచ్చి, 8 పర్సెంట్ మీకు లాభం చూపిస్తామని మనం చాలెంజ్ చేస్తూ ఒక రిపోర్టు తయారు చేసి సెంటర్ కు పంపిస్తే, దానిని నిరాకరించి, 14 ఏళ్లతర్వాత 2 పర్సెంట్ మాత్రమే రిటరన్ వచ్చే నైవేలి ఫర్టిలైజర్ ఫ్యాక్టరీకి ప్రయారిటీ ఇచ్చారు. దీనిని బట్టి తెలుస్తున్న విషయము ఏమిటంటే— సెంటర్ లో బలమైనవాడు నెగ్గుతున్నారు. బలహీనుడు ఓడిపోతున్నాడు. 1956 పాలిసీ స్టేట్ మెంట్ ఉండగా ఈ విధంగా బలమైనవాడు నెగ్గటం, బలహీనుడు ఓడిపోవటం ఎందుకు జరుగుతున్నది? ఈ పాలిసీ స్టేట్ మెంట్ ఏవిధంగా బలహీనులకు బలాన్ని ఇస్తున్నది? అనేది ఆలోచిస్తే ఆ పాలిసీ స్టేట్ మెంట్ ఆ విషయంలో ఫెయిల్ అవుతున్నదని యీ ఎనిమిది సంవత్సరాల చరిత్ర చూస్తే బోధపడుతున్నది. ఈ పాయింట్ నేషనల్ డెవలప్ మెంట్ కౌన్సిల్ లో ఎత్తుతారు. పార్లమెంట్ లో ఎత్తుతారు. అప్పుడు మన ప్రభుత్వ మంత్రులు ఖచ్చితంగా స్పష్టంగా ఒకే విషయాన్ని కేంద్రానికి గట్టిగా చెప్పవలసిఉన్నది. 1956 వ సంవత్సరంలోని ఇండస్ట్రియల్ పాలసీ స్టేట్ మెంట్ అసంపూర్ణంగా, అసమగ్రంగా, బలహీనులకు

ఎలం ఇచ్చే పద్ధతిలో లేకుండా ఉన్నది- అనేటటువంటి పాయింట్ ను మనమంత్రులు సెంట్రల్ గవర్నమెంట్ మీద ఇంప్రెస్ చేయాలి. "రీజియనల్ జస్టిస్ మా ఆశయ మని" చెప్పి, అంతటితో ఆగకుండా దానిని సాధించటానికి మార్గం ఏమిటో సూచించాలి. "ఫలానా, ఫలానా చర్యలు మేము తీసుకోవటము ద్వారా దేశానికి యీ రీజియనల్ జస్టిస్‌ను ప్రసాదింపబోతున్నాము " అని కాంక్రీట్‌గా, స్పష్టంగా కొన్ని సూచనలు ఆ స్టేట్‌మెంట్‌కు చేర్చాలి. అది ఈ 1960 వ సంవత్సరములోనే చేర్చటము చాలా అవసరము. లేకపోతే మూడవ పంచవర్ష ప్రణాళికలో మనము చాలా దెబ్బతింటాము. 1956 వ సంవత్సరం ఇండస్ట్రియల్ పాలసీ స్టేట్‌మెంట్‌లో పబ్లిక్ సెక్టార్ అని, స్టేట్ సెక్టార్ అని, ప్రయివేట్ సెక్టార్ అని మొత్తము మూడు షెడ్యూల్స్ ఇచ్చారు. పబ్లిక్ సెక్టార్- ఏ షెడ్యూల్, బి షెడ్యూల్ వేరే ఉన్నది. ఇందులో ప్రిడామినెంట్‌గా గవర్నమెంట్ ఇన్‌షియేటివ్ తీసుకొని ఇండస్ట్రియలైజేషన్‌కు ఉపక్రమిస్తుంది ; కాని ప్రయివేట్ కేపిటలిస్ట్‌లను కూడ ఎకామొడేట్ చేస్తుంది అని అన్నారు. ఇక సి షెడ్యూల్‌లో ప్రయివేట్ వ్యక్తులు పరిశ్రమలు స్థాపించవచ్చును ; వారు ప్రభుత్వమువారి సహాయము పొందవచ్చును అని అన్నారు. స్టేట్ సెక్టార్ అన్న వర్డ్- అది ఒక కాంప్రెహెన్సివ్ వర్డ్. స్టేట్ సెక్టార్ అనగా సెంట్రల్ గవర్నమెంట్ పెట్టే ఇండస్ట్రీస్ అని అర్థమా ? లేక స్టేట్ గవర్నమెంట్ పెట్టే ఇండస్ట్రీస్ అని అర్థమా ? ఈ విషయం గురించి స్పష్టంగా అందులో లేదు. ఇది స్పష్టంగా లేకపోవటం వల్ల మనం ఒకరకమైన మానసిక ఆలోచనా ధోరణిలో పడిపోయి "దేశంలో పెద్ద ఇండస్ట్రీస్ పెట్టవలసివచ్చినపుడు- వాటిని కేంద్ర ప్రభుత్వమే పెట్టాలిగాని, మన స్టేట్ గవర్నమెంట్ ఏమీ చేయవలసింది లేదు" అని భావించి ఊరుకొంటున్నాము. "ఈ ధోరణి సరికాదు ; పబ్లిక్ సెక్టార్ అని అన్నప్పుడు- ముఖ్యంగా ఇండస్ట్రియల్‌గా వెనకబడిన రాష్ట్రాలు, మైన్స్ మొదలైన కొన్ని నేచురల్ రిసోర్సెస్ కలిగినటువంటి రాష్ట్రములలో స్టేట్ గవర్నమెంట్ ఇన్‌షియేటివ్ తీసుకొని పెద్ద పరిశ్రమలు పెట్టవలెను"- అన్నది స్పష్టంగా పాలిసీ స్టేటుమెంట్‌లో ఉండాలి. ఆ విధంగా ఉండడమే కాదు. ఇది వరకు అస్పష్టంగా ఉన్నది ఇప్పుడు స్పష్టము చేయాలి. ఆవిధంగా స్పష్టం చేసినపుడు కొన్ని ఇంప్లికేషన్స్ ఏర్పడతాయి. స్టేట్ గవర్నమెంట్ పెద్ద ఇండస్ట్రీస్ పెట్టాలి అని అన్నట్లయితే - దానికి ఫైనాన్షియల్ రిసోర్సెస్ ఎట్లా ? ఫారెన్ ఎక్స్‌చేంజ్ క్వశ్చన్ వస్తే ఏమి చేయాలి ? స్టేట్ గవర్నమెంట్ పెద్ద ఇండస్ట్రీస్ స్థాపించే శక్తి కలిగించుటకు సెంట్రల్ గవర్నమెంట్ వహించవలసిన బాధ్యత ఏమిటి ? — ఇటువంటి ఇంప్లికేషన్స్ ఉత్పన్నము కాగలవు. ఈ ఇంప్లికేషన్ కూడ కొంతవరకు చర్చించవలసి ఉన్నది. అందుచేత ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని "మొత్తము 1956 ఇండస్ట్రియల్ పాలసీ స్టేట్‌మెంట్ చాలా అసమగ్రంగా

ఉండి మాకు చాలా అన్యాయం జరగటానికి ఉపయోగపడుతున్నది. కాబట్టి దానిని ఈ విధముగా సవరించవలెను" అని సెంట్రల్ గవర్నమెంట్‌ను గట్టిగా మన ప్రభుత్వము కోరవలెను. ఆవిధంగా మనయొక్క పాయింట్స్ చెప్పి, సెంట్రల్ గవర్నమెంట్‌ను ఇంప్రెస్ చేయాలని కోరుతున్నాను.

*శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి: అధ్యక్షా, ఈ రెండు తీర్మానములను గౌరవ సభ్యులందరూ ఏకాభిప్రాయంతో సపోర్టు చేస్తున్నారు. అపోజిషన్ లీడర్ గారు కూడ యీ తీర్మానాలను బలపర్చారు. మనము పరిశ్రమల విషయంలో చాలా వెనకబడి ఉన్నామనేది మనకందరకు తెలుసు. ఈ విషయాన్ని మనము తప్పకుండా కేంద్రప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చి, పరిశ్రమల విషయంలో మనము ముందుకు పోవాలనే ఉద్దేశ్యము మనకందరికీ ఉన్నది. మిత్రులందరూ, ఏకాభిప్రాయంతో యీ విషయాన్ని నొక్కి చెప్పారు. కొంతమంది సభ్యులు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సరైన కాలములో పరిశ్రమలకొరకు ప్రయత్నము చేయనందువల్లనే మనకు పరిశ్రమలు రాలేదేమోననే సందేహాన్ని వెలిబుచ్చారు. "సరైనకాలము" లో అంటే ఏకాలములోనో, ఎప్పుడో నాకు అర్థము కాలేదు.

1956 నుంచి అందరికంటె ముందుగానే ప్రయత్నం చేస్తూవుంటే సమయము వచ్చినప్పుడు ఆలోచిస్తాం తప్పకుండా చేస్తామని చెపుతూ యింకొక province కు యివ్వడం జరుగుతున్నది. సుబ్రహ్మణ్యంగారు తప్పకుండా steel factory వస్తుందని అన్నారని చెపుతున్నారు. వస్తే రావచ్చు. వాళ్ళకు వచ్చినదని నాకేమి చింతలేదు. ఆంధ్రప్రదేశ్‌లో మనకుకూడ ఒకటి కావాలని చెప్పేవాడినే గాని వాళ్ళకు యివ్వకుండా మాకు యివ్వవలసింది అని చెప్పేవాడిని కాను. వాళ్ళకు రావలసిందే మనకు రావలసిందే. Madras Province లోనివారు ముందునుంచీ Central Government లో ఉద్యోగస్థులు మొదలుకొని Ministers వరకు ఉంటున్నారు. ఏది మంచి తరుణమో వాళ్ళకు తెలుస్తూ ఉంటుంది. మనకు తెలియడంలేదు. అది ఒక్కటే లోపం. అందువలన ఆంధ్రప్రదేశ్ కంటె మద్రాసు రాష్ట్రానికి కొంత advantage ఉన్నది. ఆ advantage ని మనంకూడ తీసుకోవాలి. ఇప్పుడిప్పుడే మనవాళ్ళు కొంతమంది కేంద్రప్రభుత్వ cabinet లో చేరుతున్నారు. మన గవర్నమెంటు తరఫున కొంతమంది industries department లో ఉన్నారు. వారందరిని కలుసుకొని ఆఖరికి వీలు ఈ మాదిరి మేము వెనుకబడి ఉన్నాము. మమ్మల్ని Central Government సరియైన చూపు చూడడములేదు అనే విషయాన్ని జవహర్ లాల్ నెహ్రూగారి దృష్టికి తీసుకురావాలని మన ముఖ్యమంత్రిగారిని మీ ద్వారా నేను కోరుతున్నాను. Industrial race జరుగుతున్నది యిప్పుడు.

ప్రతిదేశములో ప్రతి province లో కూడ industries మాకు కావాలనే race ఒకటి జరుగుతున్నది. ఆ race లో కొంతమంది గెలుస్తున్నారు మనవోటి వాళ్ళము ఓడిపోలేదు. మేము సరిగానే గమ్యస్థానం చేరుకున్నాం. Details అన్నీ యిచ్చాము. ఆంధ్రప్రదేశ్ లో యితర రాష్ట్రాలలోకంటె జాస్తిగానే raw materials ఉన్నాయి. ఫలాన particular industry మాకు రావలసి ఉన్నదని చెప్పుకున్నప్పటికీ మనకు రావడంలేదు. ఇటువంటి విషయాలలో పెద్ద లయిన జవహర్ లాల్ నెహ్రూగారి notice కు తీసుకుపోతే వారు మందలించి ఆంధ్రప్రదేశ్ కు కొన్ని industries నయిన యిప్పిస్తారని ఆశిస్తున్నాను. మనము యెన్ని resolutions pass చేసుకున్నప్పటికీ, ఏమి చేసుకున్నప్పటికీ ముఖ్యమంత్రిగారు దీనిని గురించి శ్రద్ధ వహించవలె. National Council లో గట్టిగా పని చేయవలె. Second Five Year Plan అయ్యేలోపల ప్రయత్నము చేసి కొన్ని industries నయిన తెచ్చుకుంటేనే గాని ముందుకు పోలేము అనే ఉద్దేశ్యముతో మనము ప్రయత్నము చేయవలె Central Sector లో industries లో మనకు రావలసిన కోటా ఉన్నది. "Planning అంతకు కలిపి ఏదో కొంత యిస్తాం. దానితో మీరు వ్యవసాయం అభివృద్ధిచేసు కుంటారో industries పెట్టుకుంటారో ఆలోచించుకోండి" అని చెప్పడం ధర్మం కాదు. ఇతర రాష్ట్రాలలో వ్యవసాయం కొరకు Central sector లో నుంచి 50 కోట్లు, 60 కోట్లు ఖర్చుపెట్టినారు. అదేమాదిరిగా నాగార్జునసాగర్ ప్రాజెక్టును Central sector క్రింద తీసుకుని వాళ్ళు చేసినట్లయితే మనకు industries కొరకు కేంద్రం ఏమి సహాయం చేయనక్కరలేదు. మనకు వచ్చే Planning డబ్బుతోనే హాయిగా వాళ్ళను అడగకుండా steel plant ను తెచ్చుకోడానికి వీలుఉండేది. ఇతర దేశాలతో Collaboration లో ఏమైన industries తెచ్చుకోడానికి వీలు ఉంటుందేమో Central Government తో మాట్లాడ వలసి ఉన్నది. అలా అవకాశం ఉన్నట్లయితే కొన్ని industries విషయంలో యితర దేశాలతో collaboration తెచ్చుకొని ఆ డబ్బుతో మనకు కావలసిన machinary అక్కడనుంచి తెచ్చుకోడానికి వీలుగాఉంటుంది కాబట్టి ఈ విషయా లన్నీ ముఖ్యమంత్రిగారు Central Government దృష్టికి తీసుకువచ్చి పంత్ మొదలైన పెద్దలతో గాని, Finance Minister తో గాని, Planning Commission దృష్టికి గాని తీసుకువచ్చి ఈ industries అన్నీ మనకు వచ్చే టట్లు చేయాలి. ఇతరులకంటె జాస్తి మనకు అక్కరలేదు. అందరికి మానివేసి మాకు యివ్వాలి అనడంలేదు. మాకు ధర్మంగా రావలసినవి యిమ్మని అడుగు తున్నాం. ఈ విషయంలో ప్రజలు ఎంతో కష్టపడుతున్నారని యివన్నీ Central Government దృష్టికి తీసుకుపోవాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నారు. వారం పదిరోజులు అక్కడ కూర్చుని మంత్రులను, officer లను, Deputy

Secretary వరకు కూడ చూచి ఏమి జరుగుతున్నదో, ఏమి చేస్తున్నారో ఢిల్లీకి పోయి తెలుసుకునిరమ్మని ముఖ్యమంత్రిగారు నన్ను ఆదేశించిఉన్నారు. నేను కూడ తప్పకుండా వెడతాను. ఏకగ్రీవంగా ఈ రెండు రెజల్యూషన్స్‌ను సభ్యులందరు support చేసినందుకు మీ ద్వారా అభినందనలు అర్పిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

*Mr. Speaker :* The question is:

"That this House, after taking into account:

1. the basic importance of iron and steel for the rapid industrialisation of the State;
2. the present shortage of iron and steel in the State;
3. the plans of the Government of India for increasing the capacity for manufacture of iron and steel in the Third Five year Plan;
4. the availability in the State of all necessary raw materials for manufacture of iron and steel, like iron ore, coal and limestone;

hereby reccommends that the Government of India be requested to set up in the Third Five Year Plan period at least one unit in this State for the manufacture of iron and steel."

The motion was adopted unanimously.

*Mr. Speaker :* The question is:

"That this House, after taking into account:

1. the present industrial backwardness of the State;
2. the importance of setting up in the State some large industrial units which apart from giving a fillip to industrialisation will also promote the growth of small scale industries of an ancillary nature;
3. the plans of the Government of India to set up several large industrial units in the Third Five Year Plan period,

hereby recommends that the Government of India be moved to set up as many large industrial units as possible in this State during the Third

Five Year Plan period, and, in particular, the following units:

(a) A Low Temperature Carbonisation Plant;
(b) A Newsprint plant;
(c) Marine Diesel Engines Plant;
(d) A Machine Tools Factory;
(e) A Heavy Electricals Plant."

The motion was adopted unanimously.

## BUSINESS OF THE HOUSE

ముఖ్యమంత్రి (శ్రీ డి. సంజీవయ్య): అధ్యక్షా, ఇన్ని రోజులనుంచి సమావేశాలు చాల ప్రశాంతంగా అనన్యసామాన్యమైన విధంగా జరిపించుకున్నాము. ఎంతో జాగరూకతతో, నైపుణ్యంతో నడిపించినందుకు సభ తరఫున మీకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఈ విధంగా జరగడానికి తోడ్పడినటువంటి ప్రతిపక్ష నాయకులు సుందరయ్యగారికి, గౌరవ సభ్యులకు నా కృతజ్ఞత తెలియ జేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: చక్కగా జరిగినందుకు నా కృతజ్ఞత కూడ తెలియ జేస్తున్నాను. ఆంధ్రదేశం యొక్క గౌరవాన్ని కాపాడే విధంగా ప్రతిష్ఠ వచ్చే విధంగా Sovereign, Democratic body of Andhra Pradesh ను చక్కగా నడపుకున్నాం. మళ్ళీ June లోనో ఎప్పుడో కలుసుకుంటామని అనుకుంటున్నాను. Chief Minister గారితో సంప్రదించి తరువాత మీకు notice పంపిస్తారు. తారీఖు లేకుండా సభను వాయిదా వేస్తున్నాను.

*(The House then adjourned sine die)*